ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, డిసెంబరు 12, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- VIII నంబరు --2

శక సంవత్సరము - 1928, అగ్రహాయణం - 21

**TUESDAY, THE 12th DECEMBER, 2006**

**12 L.A. VIII S. VOL-- VIII No. - 2**

**21 - Agrahayan, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఎనిమిదవ సమావేశము : రెండవ రోజు )
మంగళవారము, డిసెంబరు **12, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** సభాసమక్షంలో ఉంచిన పత్రములు

**3.** ప్రభుత్వ తీర్మానములు

**1.** రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలలో సభ్యుల నియామకాల గురించి

**2.** **1995,** వికలాంగులచట్టం క్రింద రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుల ఎన్నిక గురించి

**4.** సభా కార్యక్రమము

**5.** సంతాప తీర్మానములు

**1.** ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ బాజీ హనుమంతు గారి మృతి పట్ల

**2.** ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎస్.వి. కృష్ణయ్య గారి మృతి పట్ల

**6.** సభాకార్యక్రమము

**7.** ప్రకటనలు

**1.** జోనల్ మరియు డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలకు సభ్యుల ఎన్నికకు నామినేషన్ల గురించి

**2.** **1995,** వికలాంగుల చట్టం క్రింద రాష్ట్ర సమన్వయ కమిటీలో సభ్యుల ఎన్నికకు నామినేషన్ల గురించి

**8.** లఘుచర్చ

రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా సంభవించిన నష్టం గురించి


-------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్):: సార్ ! అయిదుగురు మంత్రులే వచ్చారు, అది కూడా రోశయ్య గారితో కలిపి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, .......

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్ ముందు మీరు అవి చదవండి. రోశయ్య గారికి ఎప్పుడైనా మైక్ వస్తుంది.

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri T.Devender Goud garu and others regarding implementation of G.O.610, Girglani Commission Report and the Report of the House Committee, is disallowed.

Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding violation of Presidential Order and implementation of G.O.610 and Girglani Commission Report, is disallowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding failure in implementation of G.O.610 leading to growing regional disparities, is disallowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding growing regional disparities due to failure in implementation of six point formula, is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding implementation of G.O.610 and Girglani Commission Report, is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding enhancement and timely release of scholarships to S.C., S.T., and B.C., students and implementation of welfare measures, is disallowed.

Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding provision of basic amenities to the students in weaker section Hostels, is disallowed

And, the final Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding regularization of S.C., S.T. and B.C., employees working in Government Offices and Hostels, is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య: సార్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు ఏమి చెప్పారు?

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్, సి.పి.ఐ, సి.పి.ఐ(యం)కి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్: ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. We are not disputing it.

( " జి.ఒ. 610ను వెంటనే అమలు చెయ్యాలి'' అంటూ టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చదివి ఒక్క నిముషం కూడా అవ్వ లేదు మీరు పోడియం వద్ద కూర్చుంటే ఎట్లా? మీకు అనేక ప్రొవిజన్స్ ఉన్నాయి. పదిహేను సెకెండ్లలో పోడియం వద్దకు వచ్చారు. How will the House function? B.A.C.లో we have decided. ఆ ప్రకారం ఈ రెండు ఇష్యూస్ ....

(INTERRUPTIONS)

మీరు ఈరోజు వరద పై మాట్లాడతామన్నారు. రేపు కరవు పైన చర్చ ఉంది. ఆ తరువాత we will take it up. 610 G.O పై చర్చించడానికి ఏమి ఇబ్బందులు లేవు. మీతో మాట్లాడి చర్చిస్తాను.

(INTERRUPTIONS)

మొదటి రెండు రోజులది ఎజెండాలో పెట్టాము. ఆ తరువాత టేకప్ చేద్దామని చెప్పాను కదా! మీకు అనేక ప్రొవిజన్స్ ఉన్నాయి. మీరు ఆ రకంగా నోటీసు ఇస్తే we will take it up.

("పెద్ద మనుషుల ఒప్పందం అమలుపరచాలి'' అంటూ సి.పి.ఐ పార్టీకి చెందిన శాసనసభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్: మీరు ఈ విధంగా ప్లకార్డులు ప్రదర్శించడం బాగుండదు. ఈ సభలో అల్లరి వల్ల ఏమి సాధించలేము. చర్చ ఏ రూల్ క్రింద టేకప్ చెయ్యాలో మీతో సంప్రదించి టేకప్ చేస్తాను. This is a very bad practice. మీరు ఎన్నిసార్లు చర్చించాలన్నా నేను అలవ్ చేస్తాను provided you come in the right form under the right Rule. ఆ ఆలోచనతో వస్తే బాగుంటుంది. Not like this.

(INTERRUPTIONS)

నిన్న కాక మొన్న బి.ఎ.సిలో నిర్ణయాలు తీసుకున్నాము. ఆ విధంగా హౌస్ నడవాలి. ఈరోజు ఈ విధంగా చేయడం బాగుండదు. You ask your leaders. బి.ఎ.సిలో ఏ నిర్ణయాలు తీసుకున్నామో మీ నాయకులను అడగండి లేదా ఎజెండాను చూడండి. I am sorry. ఈ విధంగా పకార్డులు ప్రదర్శించడం బాగుండదు. హౌస్ స్టార్ట్ అయి అయిదు నిమిషాలు కాగానే పోడియం వద్దకు రావడం it is very bad. It cannot be allowed like this.

(INTERRUPTIONS FROM SRI N. NOMULA NARASIMHAIAH)

అవునండీ మీరు నోటీసు ఇచ్చారు. I will examine and take it up. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ అలవ్ చేస్తూ మీకు సలహా ఇచ్చాను. What did I say? మీరు వినాలి. హౌస్ స్టార్ట్ అయి మీరు ఈ విధంగా నిలబడితే ఎట్లా ఉంటుంది? No, it cannot be done. I am sorry. నర్సింహా రెడ్డి గారు! ఈ సబ్జెక్ట్‌ను ఏ విధంగా చర్చించాలో మీ నాయకులతో, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడుతాను. ఈ విధంగా it is not possible. I cannot allow. మీరు చర్చించండి. ఎప్పుడు, ఎలా చర్చించాలో నేను ప్రొవైడ్ చేస్తాను. ఎన్నిసార్లైనా మీరు మాట్లాడండి. ఈ విధంగా అంటే I am sorry.

I request all the Members to kindly go back to their seats. I will definitely find time for you. We will sort it out.

విజయరామారావు గారు!  ఈ శాసనసభలో చర్చ జరుగుతుంది.  చర్చ ద్వారానే సాధిస్తారు.  The House is here to discuss matters.

శ్రీ నోముల నర్సింహయ్య:  ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు ఏమి చెప్పారు?

MR. SPEAKER: On the placards issue  మీరు ఈ విధంగా బ్యానర్ తీసుకురావడం  it is not good. This cannot be allowed.  ఎవరి దారిలో వాళ్లు వెళ్తామంటే we cannot run the House. Not a single issue can be added like this.

(Continued interruptions)

The House is adjourned for half-an-hour.

The House then adjourned at 8.39 AM.

(The House re-assembled at 10.44 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Yes. One thing please. I have something important to announce. ఇప్పుడు ఫ్లోర్ లీడర్స్ అందరితో మాట్లాడడం జరిగింది. వారితో మాట్లాడిన తరువాత 610 జీవోపై సోమవారంనాడు ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తుంది. I will allow short discussion on the matter. I request all the Members to go back to their seats.

(Interruptions)

You wanted the Hon'ble Chief Minister to make a reference of the monitoring committee. సీయంగారు మాట్లాడతారు. You please go back to your seats. The subject would be taken up on Monday. You wanted the Hon'ble Chief Minister to make a mention about the monitoring committee.

(At this juncture, the Hon'ble Members standing near the Podium went back to their seats.)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, 610 జీవో ఇంప్లిమెంటేషన్ విషయంలో ప్రభుత్వం చేయవలసిన ప్రతి పని కూడా చట్టరీత్యా ఎంత క్లియర్‌గా వీలుంటే అంత క్లియర్‌గా చేస్తుందని చెప్పడానికి నాకు ఏమాత్రం అనుమానం లేదు. మాలో ఏ ఒక్కరికి కూడా ఈ జీవో ఇంప్లిమెంటేషన్ విషయంలో రెండవ అభిప్రాయం ఉండడానికి అవకాశం లేదు, ఉండాల్సిన పనీ లేదు. ఇక సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఎవరికి ఏవిధమైన న్యాయం జరగాలో ఆ విధంగా న్యాయం జరిపించడానికి ప్రభుత్వం ఉందని అనుకొంటున్నాను. న్యాయం జరగవలసిన చోట లేకపోతే ఒక పర్టిక్యులర్ వేకెన్సీలో ఒక ప్రాంతానికి సంబంధించిన వారు ఉండవలసిన చోట ఇంకొకరు ఎవరైనా ఉంటే ప్రభుత్వం ఏ మాత్రం ఇబ్బంది లేకుండా వారిని ఎక్కడికి పంపాలనో ఆ విధంగా పంపించడానికి ఏమాత్రం ఇబ్బంది ఉండడానికి అవకాశం లేదు. ఇక 610 జీవోకు సంబంధించి ప్రధానంగా పోలీసు డిపార్టుమెంట్‌లో దాదాపు మూడువేల ఉద్యోగాలకు పైగా హైదరాబాదు జోన్‌లో మిగిలిన ప్రాంతాలకు సంబంధించిన వారున్నారు. వారిని బయటకు పంపించాల్సిన అవసరముందని గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్ట్ ఇచ్చిన తరువాత తేలిన విషయం . ఈ మూడు వేల మంది పోలీసులకు హైదరాబాదు నుంచి పంపించవలసిన అవసరమున్నప్పుడు మూడు వేల మందిలో యాభై శాతం తెలంగాణా ప్రాంతానికి సంబంధించినవారు ఉన్నారు. మరో యాభై శాతం ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారున్నారు. ఈ యాభై శాతం తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వారిని వెనక్కు పంపించాలన్నా, మిగిలిన యాభై శాతం మందిని ఆంధ్రా ప్రాంతానికి సంబంధించిన వారిని వెనక్కు పంపించాలన్నా, వారిని వెనక్కి పంపించినపుడు ఇక్కడ లోకల్‌వారితో ఫిలప్ చేయవలసిన అవసరముంటుంది. పోలీస్ రిక్రూట్‌మెంట్ అంటే ఓవర్‌నైట్‌లో జరిగేది కాదు. మామూలుగా రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్ అంతా జరగాలి. రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్ జరిగిన తరువాత మరలా వారికి ఆరు నెలలో, ఎనిమిది నెలలో ట్రైనింగ్ పీరియడ్ కూడా ఉంటుంది. ఈ మూడువేల మందికి సంబంధించిన రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్ జరుగుతోంది. వీరందరూ ప్లేస్‌లోకి వచ్చిన తరువాత వీరి స్థానంలో అదనంగా ఉన్న తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వారిని కానీ, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారిని గానీ వెనక్కు

పంపించే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం వెనకాడకుండా తప్పనిసరిగా పంపిస్తుందని మనవి చేస్తున్నాను. అంతే గాదు, ఇక మిగిలిన డిపారుమెంట్లకు సంబంధించి టోటల్‌గా మానిటరింగ్ చేయడానికి ఈ సమస్య విషయంలో పోయిన సంవత్సరం డిస్కషన్ వచ్చినప్పుడు ఆ రోజున కూడా చెప్పడం జరిగింది. అధికారులతో ఒక మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి మాసం కూడా మానిటరింగ్ చేస్తామనే విషయాన్ని కూడా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వెంటనే చేయడానికి ఆ మధ్య కాలంలో దాదాపు 7,8 మాసాల క్రితం అనుకుంటాను ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన కొంత మంది శాసనసభ్యులు సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారమో, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారమో హైదరాబాదు ఫ్రీ జోన్ అని రెప్రజెంటేషన్ ఇస్తే దానిని న్యాయపరంగా ఎగ్జామిన్ చేయించమని చెప్పడం జరిగింది. న్యాయపరంగా ఎగ్జామిన్ చేయించే విషయంలో అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ కానివ్వండి లేకపోతే మిగిలిన న్యాయపరమైన ఎగ్జామినేషన్‌లో కానివ్వండి మూడు, నాలుగు మాసాలు ఆలస్యమైన విషయం వాస్తవం . అలా న్యాయపంగా ఎగ్జామిన్ చేయించి కూడా Hyderabad is not a free zone అని, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ఎమ్మెల్యేల కంటెన్షన్ విషయంలో పస లేదనే విషయాన్ని కూడా ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆరోజు అంటే దాదాపు రెండు మాసాల క్రితం అనుకుంటాను క్యాబినెట్‌లో ఈ విషయాన్ని చర్చకు తీసుకొచ్చి ఛీఫ్ సెక్రటరీగారి ఆధ్వర్యంలో సెక్రటరీ, జీఏడీ, సెక్రటరీ, పొలిటికల్‌లతో ఒక కమిటీని ఏర్పాటుచేసి ప్రతి నెలా ఆయా డిపార్టుమెంట్లకు సంబంధించి పర్టిక్యులర్ సెక్రటరీని కోఆప్ట్ చేసుకొని ప్రతి నెలా రెవ్యూ చేసి ఏవిధమైన కార్యాక్రమాలు చేయాలి, 610 జీవో ఇంప్లిమెంటేషన్‌కు ఏవిధమైన కార్యక్రమాలు చేయాలో వెను వెంటనే ఏర్పాటు చేయించమని చెప్పడం జరిగింది.

ఉ.10.50

దీనికి సంబంధించి నెల రోజుల క్రితమే ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమాన్ని వెంటనే మొదలు పెట్టించి, మూడు మాసాల లోపల స్టేటస్ రిపోర్టు మాకు పంపించాలంటూ ఛీఫ్ సెక్రటరీగారు అన్ని డిపార్టుమెంట్ల అధికారుల్ని ఆదేశించడం జరిగింది. దాని ప్రకారం ఆయా డిపార్టుమెంట్లకు సంబంధించి ఇన్‌ఫర్మేషన్ సేకరించే exercise పూర్తిగా జరుగుతోంది. సి.ఎస్.గారు ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. రెండు మాసాల లోపల చేయవలసిన కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని వారు కూడా అనడం జరిగింది. దీనికి సంబంధించి స్టేటస్ రిపోర్టు మరొక వారం రోజుల లోపల అసెంబ్లీలో పెట్టి, దాని మీద చర్చించడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. ఇంతేకాకుండా, గిర్‌గ్లానీ కమీషన్ సూచించిన విధంగా ఒక నాన్ అఫీషియల్ కమిటీ ఏర్పాటు చేయవలసి ఉండగా, ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. నాన్ అఫీషియల్ కమిటీ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని వారం రోజుల్లో పూర్తి చేస్తామని కూడా నేను మనవి చేస్తున్నాను. గిర్‌గ్లానీ కమీషన్‌కు సంబంధించి 610 జి.ఓ.ను ఇంప్లిమెంట్ చేసే విషయంలో ఏ విధమైన పనుల్ని ఎప్పుడు చేయాలో మా ప్రభుత్వం చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని పాజిటివ్‌గా మనవి చేస్తున్నాను. ఒక పర్టిక్యులర్ కార్యక్రమం చేయవలసి వచ్చినపుడు ఆ పని చేయకుండా ఉండటానికి మాకు ఏ విధమైన అవకాశం గాని, ఆస్కారం గాని, అవసరం గాని లేదు. తప్పనిసరిగా ఆ కార్యక్రమం చేస్తామనే విషయం మనవి చేస్తున్నాన. మీరు అవకాశం ఇస్తే, if you direct us so, we are ready to place the status report in the course of next week. వచ్చే మంగళవారం లోపల దాని మీద డిస్‌కషన్ తీసుకోవడానికి మాకేవిధమైన అభ్యంతరం లేదు. We are ready for a discussion.

(సిపిఐ, సిపిఐ(ఎం), తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :  నేను ఇంతకు ముందే చెప్పాను.  No more on this. The Government will come forward on Monday with the status report.  ఆ తరువాత, I will allow the discussion on that.  మీరు లోపల ఏదయితే అడిగారో ........

శ్రీ  నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) : ఒక్క మాట చెప్పనీయండి సార్..

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను కదా, On Monday statement will come.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : ప్రభుత్వం చెప్పిన దాంతో సంతృప్తి పడమంటారా? మా ఒపీనియన్ వినరా?

మిస్టర్ స్పీకర్ : సోమవారం పూర్తి  చర్చ జరుగుతుంది. On Monday discussion will take place.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీరు లోపల ఏదయితే కోరుకున్నారో దానికే సమాధానం వచ్చింది. అయితే, నిమిష నిమిషానికి  మీ స్టాండ్ ఛేంజ్ అయితే ఎట్లా? There were two things which you wanted.  రెండు విషయాలు చెప్పారు. ఒకటి,  ముఖ్యమంత్రిగారితో మాకు ఒక అస్యూరెన్స్ ఇప్పించండి. As far as the Committee is concerned, the Hon'ble Chief Minister has assured the House.  రెండవది, సోమవారం రోజు చర్చ చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది.  స్టాటస్ రిపోర్టు మీద చర్చ  వచ్చినప్పుడు, ఆ చర్చలో you can express your opinion.

SRI T.DEVENDER GOUD (Medchal): Let us express our views Sir.

MR.SPEAKER: There is no confusion.  If there is anything you want to add, you can do so in the discussion.  మీరు ఇప్పుడు తిరిగి ఇదే అంశం మీద మాట్లాడి, ఇప్పుడు సగం చర్చ అని, సోమవారం మిగతా చర్చ అంటే బాగుండదు. Now we have come to a consensus.  మనం ఒక అవగాహనకు వచ్చాము, ఒక నిర్ణయానికి వచ్చాము.

డా.జి. విజయరామారావు : స్టాటస్ రిపోర్టు ఇప్పటి వరకు ఎందుకు రాలేదు?  గతంలో ముఖ్యమంత్రిగారు ఇదే హౌజ్‌లో చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : సోమవారం రోజు వస్తుంది. That is what he has announced.  They have come forward.  ప్రతి ఒక్క దానిని డిబేట్‌గా కన్వర్ట్ చేస్తే it will be very difficult. రకరకాల అభిప్రాయాలు వచ్చిన తరువాత, మొత్తం హౌజ్ ఒక ఒపీనియన్‌కు వచ్చిన తరువాత ..... You wanted two issues to be tackled.  Both issues have been attended to. Now let us proceed with the agenda.  The rest we will take care.

DR. G.VIJAYA RAMA RAO: You must allow us to make our observations Sir. మా అబ్జర్వేషన్ ఏమి లేకుండా ఎట్లా?

MR.SPEAKER: You wanted a discussion on that. విజయరామారావుగారూ, .మీరు నా ఛాంబర్స్‌లో ఏదయితే కోరారో, ఆ విషయాలన్నింటికి అగ్రీ అయ్యారు. If you want to convert it into a debate, I am sorry, I cannot allow it.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : ఒక్క నిమిషం మాట్లాడనీయండి సార్ .

మిస్టర్ స్పీకర్ : సోమవారం రోజు చర్చ జరుగుతుంది. అందులో వివరంగా మాట్లడటానికి అవకాశం ఉంటుంది. అదొకటి. రెండవది, కమిటీ ఏర్పాటు గురించి మీరు మీ ఒపీనియన్ చెప్పారు. దాని గురించి కూడా ప్రభుత్వం చెప్పింది. Now let us get on to the agenda. Kindly understand.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

మీరు లోపల ఇచ్చిన అడ్వయిజ్ ప్రకారమే జరిగింది. There is nothing more on that.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట) : ఈ రోజే కమిటీ ఏర్పాటు గురించి అనౌన్స్ చేస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు లోపల ఏదయితే చెప్పారో, "Let the Government announce. We will continue" అన్నారు. Kindly understand.

All the Questions are postponed to a later date.

All the papers are deemed to have been laid on the Table. Both the motions listed in the agenda are deemed to have been adopted.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Notification issued in G.O.Ms. No.498, General Administration (Spl.C) Department, dated 25.9.2006, as required under Section 20(3) of the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta Act, 1983,

2. A copy of the 30th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2002-2003, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956,

3. A copy of the 34th Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2004-2005, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956, and

4. A copy of the 22nd Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2000-2001, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

# ప్రభుత్వ తీర్మానములు

## 1. రైల్వే వినియోగ దారుల సంప్రదింపుల కమిటీలలో సభ్యుల నియామకాల గురించి

DR. Y.S.RAJASEKHARA REDDY, CHIEF MINISTER: Sir, I beg to move:

"That as the Railway Administration at South Central Railway/East Coast Railway/Southern Railway/South Western Railway proposed to reconstitute the Zonal Railway Users Consultative Committees/Divisional Railway Users Consultative Committees and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on each of the reconstituted Committees of ZRUCC/DRUCC at the respective places, the Assembly do proceed to elect one Member to serve on each of the ZRUCCs/DRUCCs at the places detailed below:

i) South Central Railway:
ZRUCC
DRUCC
Secunderabad Division
Vijayawada Division
Guntakal Division
Guntur Division

ii) East Coast Railway:
ZRUCC
DRUCC
Visakhapatnam Division
Khurda Division

iii) Southern Railway, Chennai:
ZRUCC
DRUCC

iv) South Western Railway, Hubli:
ZRUCC, Hubli
DRUCC, Bangalore."

MR.SPEAKER: Motion moved. The question is:

"That as the Railway Administration at South Central Railway/East Coast Railway/Southern Railway/South Western Railway proposed to reconstitute the Zonal Railway Users Consultative Committees/Divisional Railway Users Consultative Committees and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on each of the reconstituted Committees of ZRUCC/DRUCC at the respective places, the Assembly do proceed to elect one Member to serve on each of the ZRUCCs/DRUCCs at the places detailed below:

i) South Central Railway:
ZRUCC
DRUCC
Secunderabad Division
Vijayawada Division
Guntakal Division
Guntur Division

ii) East Coast Railway:
ZRUCC

DRUCC
Visakhapatnam Division
Khurda Division

iii) Southern Railway, Chennai:
ZRUCC
DRUCC

iv) South Western Railway, Hubli:
ZRUCC, Hubli
DRUCC, Bangalore."

(Pause)

The motion was adopted.

## 2. 1995, వికలాంగుల చట్టం క్రింద రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుల ఎన్నిక గురించి

SMT. N.RAJYA LAKSHMI, MINISTER FOR SCHOOL EDUCATION: Sir, I beg to move:

"That the members of the House do proceed to elect three members from among its members to be members of the State Coordination Committee under Persons with Disability Act, 1995."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the members of the House do proceed to elect three members from among its members to be members of the State Coordination Committee under Persons with Disability Act, 1995."

(Pause)

The motion was adopted.

## సభా కార్యక్రమము

(శ్రీ ఇ. దయాకర్‌రావుతోపాటు, సిపిఐ, సిపిఐ(ఎం)పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: Please get back to your seats. ప్రతి ఒక్క మాటను ఇంటర్‌ప్రిట్ చేయడం బాగుండదు. Unless I get the support from all quarters, it will be very difficult to run the House. లోపల గంటన్నర కూర్చొన్న తరువాత, every issue has been resolved. మీరు కోరిన ప్రతి దాన్నీ ప్రభుత్వం ఒప్పుకుంది. Everything has been agreed to. What more do you want?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయాకర్‌రావు మాట్లాడుతూ, ఈ రోజు కమిటీ ఏర్పాటు గురించి అనౌన్స్ చేస్తామని అన్నారని అంటున్నారు. మీరందరూ ఉన్నారు. ఆయనకేమైనా చెవిలో చెప్పారేమో నాకయితే అర్థం కావడం లేదు. ........

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం )

MR.SPEAKER: Dayakar Rao Garu, please go back to your seat. మీరు దయచేసి వెళ్లి మీ సీట్లో కూర్చోండి. రాజయ్యగారూ మీరు కూడా మీ సీట్ల వద్దకు వెళ్లి కూర్చొండి. Minister for Finance is on his legs. Kindly go back to your seats.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వివరాలతో కూడిన ఒక నివేదికను వాళ్లు ప్రభుత్వాన్ని అడిగారు. దానికి కొంత వ్యవధి కావాలంటే, కాదూ, సాధ్యమైనంత త్వరలోనే కావాలంటే నేను ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు వారితో మాట్లాడి, డిపార్టుమెంట్‌తో వారూ కూడా మాట్లాడి, మేము వచ్చే సోమవారం అన్ని వివరాలు ఇస్తామని చెప్పారు. దాని తరువాత వారు ఏమన్నారంటే, నాన్ అఫీషియల్ కమిటీ ఒకటి వేస్తామని చెప్పారు, ఇంతవరకు వేయలేదు, గిర్‌గ్లానీ రిపోర్టులో ఉంది ఎందుకు వేయలేదన్నారు. దాంతో ముఖ్యమంత్రిగారు వారంతట వారే రాబోయే నాలుగు రోజుల్లో ఆ కమిటీ అపాయింట్ చేస్తానని చెప్పారు. అధికారులు పర్యవేక్షించేందుకు గాను క్యాబినెట్‌లోనే సి.ఎస్.ను కూడా ఆథరైజ్ చేయడం జరిగింది. వారికి తోడుగా ఇద్దరు అధికారులు కూడా ఉన్నారు. వారు చేస్తున్నారు. ఆ ప్రాసెస్ అంతా ముఖ్యమంత్రిగారు ఇప్పుడే ఎక్స్‌ప్లేయిన్ చేశారు. మీరు లోపల ఏదయితే కోరారో, ఆ కోర్కెల్లో ఎటువంటి మార్పు లేకుండా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయినా, మరల ఇప్పుడు చర్చ చేసుకోవడం ప్రారంభిస్తే, ఇక 18వ తేదీ చర్చ జరగాలా? 18వ తేది మళ్లీ చర్చ ఎందుకు? కాబట్టి లోపల మనం ఏదయితే అంగీకరించామో, దయచేసి, ఆ మాటల్ని గౌరవించి, సభా కార్యక్రమాల్ని నడుపుకుంటే కొంత బిజినెస్ జరుగుతుంది. అలా కాదూ, లోపల ఏమి జరిగినా, ఇక్కడకు వచ్చిన తరువాత మేము ఆ క్రమంలో కాకుండా మేము మాట్లాడుతాము, ఇప్పుడే చర్చ కావాలంటే ఇక అది ప్రభుత్వం చేతిలో లేదు, మీకే వదిలిపెడుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: Devender Goud Garu, please resume your seat. మీరు నాన్ అఫీషియల్ కమిటీ అడిగారు. అఫీషియల్ కమిటీ ఉంది, నాన్ అఫీషియల్ కమిటీ కావాలన్నారు. They have agreed to it.

(శ్రీ టి. దేవేందర్ గౌడ్, మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు )

దేవేందర్ గౌడ్‌గారూ కూర్చోండి.

SRI T.DEVENDER GOUD: The House belongs to everybody. అపోజిషన్‌లో మేము ఉన్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు, ఆ తర్వాత లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు మాట్లాడారు. మరి మాకూ అవకాశం ఇవ్వాలి కదా ! మాకు అవకాశం ఇవ్వాలి మీరు .......

మిస్టర్ స్పీకర్ : అవును ఇవ్వాలి. దేవేందర్‌గౌడ్‌గారు ఒక నిమిషం కూర్చోండి. Now I want to set the record straight. మీరు లోపల ఏమన్నారు? సోమవారం చర్చకు పెడితే మాకు అభ్యంతరం లేదన్నారు. సోమవారం టేకప్ చేస్తే, you said, "we have no objection. Let the Government come with information and we will cooperate."

ఉ.11.00

సోమవారం నాడు చర్చకు ఎలౌ చేయండి, మేము కోఆపరేట్ చేస్తాము అని చెప్పారు.టిఆర్‌యస్ వారేమో కమిటీ యిస్యూకి సంబంధించి ఈ రోజే చెప్పండని అడిగారు. ముఖ్యమంత్రిని కమిటీ గురించి ఎనౌన్స్ చేయమనండి we will not go for discussion అని చెప్పారు. Kindly understand. ఈ యిస్యూపైన ఆనరబుల్ ఛీఫ్ మినిస్టర్ ఏమి చెప్పారంటే ' మేము మా స్టేటస్ రిపోర్ట్ యిస్తాము. సోమవారం మనం డిస్కస్ చేయవచ్చు' అన్నారు. సోమవారం వివరంగా చర్చిద్దామని వారు చెప్పారు. ఇన్ ది మీన్ వైల్ నాన్‌అఫిషియల్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేస్తామని చెప్పారు. Now where is the question of supressing your voice? హౌస్‌లో మిగతా యిస్యూస్ కూడా టేకప్ చేయాలి గనుక సోమవారం నాడు ఈ యిస్యూపైన డిస్కస్ చేయడానికి టైమ్ కేటాయించాము.

( ఇంటరప్షన్స్ )

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మాకు మాట్లాడడానికి ఎందుకు అవకాశం యివ్వరు?

MR. SPEAKER: I want to set the records straight.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్,

మిస్టర్ స్పీకర్: ఛాంబర్స్‌లో జరిగింది మరలా యిక్కడ డిబేట్ చేసేటట్లయితే ఛాంబర్‌కి వెళ్లడం ఎందుకు? ఇక్కడే మాట్లాడుకోవచ్చు. బిఎసిలో తీసుకున్న నిర్ణయాలను యిక్కడ యింటిమేట్ చేస్తారు. ఛాంబర్‌లో చర్చ, మరలా యిక్కడ చర్చ అంటే ఛాంబర్‌కు వెళ్లడం ఎందుకు?

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): వారు తప్ప మేము మాట్లాడకూడదా? వారు చెప్పిందే వింటూ కూర్చోవాలా మేము?

MR. SPEAKER: You have to understand the practices.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఎంటయిర్ అపోజిషన్ కలిసి ఒక సబ్జెక్ట్ మీద ఈ హౌస్‌లో రెయిజ్ చేయాలని సిద్ధం అవుతూ వుంది. దానికి లోపల వినిపించామని అంటున్నారు. లోపల కొన్ని విషయాలు మాట్లాడుకున్నాము. ప్రభుత్వానిది మాత్రమే కాదు ఈ హౌస్, అందరిదీ. ఈ సబ్జెక్ట్ పై డిస్కస్ చేయాలని అందరికీ వుంది. మేము వయా మీడియా ఒక సజెషన్ యిచ్చాము. ప్రతిసారి 610 జీవో యింప్లిమెంటేషన్‌పై డిబేట్ జరుగుతోంది. ఎటువంటి ఫలితాలు రావడం లేదు. రేపు అదే జరుగుతుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎంతవరకు యింప్లిమెంట్ చేశారు? స్టేటస్ రిపోర్ట్ పెట్టండి అని అడుగుతే రోశయ్య గారు సియంతో మాట్లాడారు. మండేకల్లా యిస్తామని చెప్పారు. అప్పుడు మేము ఒక సజెషన్ యిచ్చాము. ' మీరు ఎంటయిర్ యిన్‌ఫర్మేషన్ మండే రోజు యివ్వండి. ఆ సమాచారాన్ని బేస్‌గా చేసుకొని దానిపైన డిస్కస్ చేద్దాము అని మేము అగ్రీ అయినాము. ప్రొవైడెడ్ మా రిక్వెస్ట్ ఒకటి వుంది. దానికి డిబేట్ అవసరం లేదు. ప్రభుత్వం, అందరూ అగ్రీ అయినారు. మా ఎక్స్‌పీరియన్స్ ప్రకారం గత

ప్రభుత్వంలో మేము చూశాము సర్. రెండున్నర సంవత్సరాల లోపల చాలా డిఫికల్టీస్ ఏర్పడినాయి to get the information itself. ఆవిధంగా థరోగా చూశాము. హోం డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి we personally monitored, డిజి కానివ్వండి, భరత్ చంద్ర కానివ్వండి .......

( ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: Let us not get back into debate. What is your submission? Please come back to the subject.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఆ విధంగా మిగతా డిపార్ట్‌మెంట్స్ చేయలేదు. ఏమి చేస్తున్నాయో థరోగా చెప్పమని చెప్పాము. ఈనాడు ముఖ్యమంత్రి ఏమి మాట్లాడారో రికార్డ్స్ చూడండి. నాలుగైదు రోజుల తరువాత ' అఫిషియల్ కమిటీ' అని వారు అంటున్నారు. ఈ ప్రభుత్వం మీద వారు యింప్లిమెంట్ చేస్తారని మాకు నమ్మకం లేదు.

( ఇంటరప్షన్స్ )

ఈ హౌస్‌లో .....

MR. SPEAKER: You are trying to convert it into a debate. ఇది చర్చకు దారి తీస్తోంది. I am sorry I cannot help you. This is not the way. మీరు బాధ్యత కలిగిన సీనియర్ లీడర్. సోమవారం నాడు డిస్కషన్‌కు టైమ్ కేటాయించాము. అప్పుడు దీనిపైన మీ అభిప్రాయం చెప్పండి. మీరు చిన్న క్లారిఫికేషన్ అంటూ సమయం అడిగి, ఆ సమయంలో గతంలో అది చేశాము, యిది చేశాము అంటే ఎలా? Why you are converting this issue into a debate? You have to be very specific.

SRI T. DEVENDER GOUD: What kind of Official Committee is it? Let me know.

MR. SPEAKER: That is what he has announced. They made it very clear.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గిర్‌గ్లానీ రిపోర్ట్ తమరు ఒకసారి చూడండి.

MR. SPEAKER: Do you want a debate now?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మేము క్లియర్‌గా చెబుతున్నాము. ఈ హౌస్‌లో తమరు కాన్‌స్టిట్యూట్ చేయండి. లేదా గవర్నమెంట్ కాన్‌స్టిట్యూట్ చేసినా ఫ్లోర్ లీడర్స్‌తో నాన్ అఫిషియల్ కమిటీ కావాలని అడుగుతున్నాము. అఫిషియల్ కమిటీతో మాకు ఎక్స్‌పీరియెన్స్ వుంది. మేము చూశాము.

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్‌తో కమిటీ కావాలనేది మీ డిమాండ్. You can discuss it on Monday.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అప్పుడే కరెక్ట్ యింప్లిమెంటేషన్ జరుగుతుంది తప్ప లేకపోతే జరగదు.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, తమ ఛాంబర్‌లో మేము ఏదయితే అంశం లేవనెత్తామో, ఏదయితే డిమాండ్ చేశామో అదే విషయానికి యిక్కడ కూడా కట్టుబడి వున్నాము. అదే విషయం యిక్కడ

కూడా డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. గత శాసనసభలో 610 జీవో మీద చర్చ జరిగినప్పుడు ' గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టులో క్షుణంగా, స్పష్టంగా ఒకవేళ స్టాట్యుటరీ కమిటీకిసంబంధించిన రికమండేషన్ వుంటే తక్షణమే ఏర్పాటు చేస్తాను' అని ముఖ్యమంత్రి అన్న సందర్భంగా ఆ కమిటీ రిపోర్ట్ ప్రకారం స్టాట్యుటరీ కమిటీని ఏర్పాటు చేయాలని వున్న column తీసుకువెళ్లి నేను, నాయని నర్సింహారెడ్డి ముఖ్యమంత్రి గారికి చూపించాము. అది చూసిన తరువాత ముఖ్యమంత్రి' మేము ఎలాగూ యింప్లిమెంట్ చేస్తామని అంటున్నాము కాబట్టి స్టాట్యుటరీ కమిటీ ద్వారా నిరంతరంగా నిఘా వుంటుంది. మానిటర్ చేయబడుతుంది. తద్వారా 610 జీవో ఖచ్చితంగా ప్రస్ఫుటంగా యింప్లిమెంట్ అవుతుంది' అని ఆరోజు హామీ యిచ్చారు. తరువాత సంవత్సరం గడిచిపోయింది. సంవత్సరం తరువాత మరలా ఈరోజు పట్టుపడితే , శాసనసభను స్థంభింపజేస్తే , మరలా ముఖ్యమంత్రి ఏమంటారంటే' అఫిషియల్ కమిటీ వారు సమీక్ష చేస్తున్నారు. వారం రోజుల తరువాత రిపోర్ట్ యిస్తారు' అని అంటారు. వారు చెప్పింది కేవలం పోలీస్ శాఖను గురించి. ఇతర శాఖలలో దీనికి సంబంధించి ఈరోజు వరకు సమీక్షజరగలేదు.

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారూ, మీరు అర్థం చేసుకోండి. సోమవారం ఈ సబ్జెక్ట్‌పై చర్చించడానికి నిర్ణయం తీసుకున్నాము. పోలీస్ డిపార్ట్‌మెంట్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్, వీటన్నింటిని గురించి సోమవారం మాట్లాడండి, యిప్పుడు కాదు. ఏదయినా స్పెసిఫిక్ థింగ్ వుంటే మెన్షన్ చేయండి తప్ప ఈ సబ్జెక్ట్‌పై చర్చించడానికి తారీకు, సమయం నిర్ణయించిన తరువాత, మరలా చెప్పడం ఎందుకు? ప్లీజ్ కన్‌క్లూడ్.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, మీ ఛాంబర్‌లో ఒకే విషయంపై డిమాండ్ చేశాము. ముఖ్యమంత్రిగారు నిండు శాసనసభలో గతంలో కమిట్‌మెంట్ చేశారు కాబట్టి, స్టాట్యుటరీ కమిటీని ఈరోజువరకు కాన్‌స్టిట్యూట్ చేయలేదు కాబట్టి మా డిమాండ్ ఏమంటే ' తక్షణమే , ఈరోజే ఆ కమిటీని నిర్మాణం చేయాలి' అనేది. ఆ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తానని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చిన తరువాత, సోమవారం నాడు డిస్కషన్ తీసుకుంటే మీతో కోఆపరేట్ చేస్తాము. మాకు ఏమనిపిస్తుందంటే ఈ శాసనసభలో ఈ సమస్య చర్చకు వచ్చినప్పుడు ఏదో చెప్పి తప్పించుకోవాలని చూస్తున్నట్లుగా అనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారూ, మీరేమైనా యాడ్ చేయాలనుకుంటున్నారా?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, మీరు మీ ఛాంబర్‌లో ఏదయితే మాతో చర్చించారో అవే విషయాలు చెప్పారు. దానికి కొంత యింప్రూవ్‌మెంట్ చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పినంతగా అమలుజరగడం లేదు. మేము ఒకటే అడుగుతున్నాము. అధ్యక్షా, రెండున్నర సంవత్సరాల కాలం గడచిపోయింది. అప్పుడు తమరు యిప్పటి ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో వున్నారు. మనం ఎంతో స్పిరిట్‌తో చేస్తాము అంటూ మాటలు చెప్పాము. ముఖ్యంగా 610 జీవో అమలు విషయంలో ప్రజలు ఎంతో ఆశపడ్డారు. ఇదే సభలో మూడున్నర గంటలపాటు మా వైపు నుండి 610 జీవో అమలుకు అర్హులైన మూడుకోట్ల తెలంగాణా ప్రజల సమస్య అని చెప్పిన తరువాత తమరు ఒక నిర్ణయానికి వచ్చి చెప్పారు. నాన్ అఫిషియల్ కమిటీ గురించి అడుగుతే , వారం తరువాత రిపోర్ట్ వస్తుందని, ముగ్గురు సెక్రటరీస్‌ను అఫిషియల్స్‌గా వేశామంటే ఎలా? హౌస్ కమిటీని వేసినప్పుడు తద్వారా అనేక విషయాలు రాబట్టాము. గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్ట్ ద్వారా కొన్ని విషయాలు చెప్పారు. మేము అనేది ఒకటే, మరలా టైమ్ తీసుకొని, అఫిషియల్

కమిటీకి సంబంధించిన రివ్యూ కోసం నాన్‌అఫిషియల్ కమిటీని మీరు వేయాలి. స్టాట్యుటరీ కమిటీ వుండాలి. అన్ని విషయాలు ఆలోచించాలి. ఒక డజన్‌సార్లు చర్చించాము దీన్ని గురించి.
ఉ 11.10

మిస్టర్ స్పీకర్:- నర్సింహయ్య గారూ please complete now. మీ పాయింట్ ఆఫ్ వ్యూ చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- మాకు వేరే ఉద్దేశ్యం లేదు. మేము వేరే ఉద్దేశ్యాలను ప్రభుత్వానికి ఆపాదించడానికి సిద్ధంగా లేము. కానీ పని జరగడం లేదు. దీనికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం ఉంది కదా?

మిస్టర్ స్పీకర్:- సోమవారం చర్చ ఉంది. That has already been decided.

శ్రీ నోముల నర్సింహయ్య:- చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. నాన్ అఫిషియల్ కమిటీని ప్రకటించమనండి.

మిస్టర్ స్పీకర్:- చెప్పారు. ఇప్పుడే చెప్పారు కదా. నర్సింహయ్య గారు నాన్ అఫిషియల్ కమిటీ గురించి చెప్పారు.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- నాన్ అఫిషియల్ కమిటీకి సంబంధించి తమ డిస్క్రిషన్‌కు వదిలివేసి తమరిని అపాయింట్ చేయమని చెప్పి ఆ విధంగా ముఖ్యమంత్రి గారిని చెప్పమని చెప్పండి. ఆ రోజు చేస్తాము అంటే అది " ఆంజనేయుడి పెళ్లి రేపే అని చెప్పి గోడ మీద రాసినట్లుగా " ఉంటుంది. ఆ మాట చెప్పమని ఆందోళన అంతే తప్ప మరొకటి కాదు.

శ్రీ జి. దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, ఈ రోజు తమ ఛాంబర్‌లో ఏమి జరిగింది అనేది మా లీడర్ గారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- దేముడు గారూ ఒక్క నిముషం. మినిస్టర్ గారు క్లారిఫై చేస్తారు.

శ్రీ కె. రోశయ్య:- ఇప్పుడు నర్సింహయ్య గారు నాన్ అఫిషియల్ కమిటీ గురించి ఒక సందేహం వెలిబుచ్చారు. గిర్‌గ్లాని కమిటీ ఏ రకమైన పదం మానిటరింగ్ కమిటీయా, స్టాట్యూటరీ కమిటీయా, నాన్ అఫిషియల్ కమిటీ యా ఏ పదం చెబితే ఆ పదం ప్రకారంగా అలాంటి కమిటీని గవర్నమెంట్ అపాయింట్ చేస్తుంది.

(అంతరాయం)

గిర్‌గ్లాని గారు ఏమి చెబితే ఆ మాట ప్రకారంగా ఈ వారం లోపల ఆ కమిటీ వేయబడుతుంది అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు కోరిన విధంగా మీరు కోరిన మనుషులతో కమిటీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. గిర్‌గ్లాని గారు ఏమి చెప్పారో, అదే పేరుతో అదే కమిటీని ఏర్పాటు చేస్తాము.

(అంతరాయం)

శ్రీ జి. దేముడు:- అధ్యక్షా, తమరి ఛాంబర్‌లో జరిగిన విషయం తెలుసు. ముఖ్యమంత్రి గారు కూడా హౌస్‌లో ఏమి చెప్పారో విన్నాము. మా పార్టీ తరఫున కోరేదీ ఈ నాన్ అఫిషియల్ కమిటీని అంటే పొలిటికల్ పార్టీలతో తక్షణమే వేయాలని మా పార్టీ తరఫున కూడా డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం):- అధ్యక్షా, రోశయ్య గారికి జ్ఞాపకం ఉండి ఉంటుంది. నా దగ్గరకు రోశయ్య గారు ఒకసారి వచ్చినప్పుడు నేను చాలా స్పష్టంగా ఆ రోజే చెప్పాను. పొలిటికల్ పార్టీస్‌తో కమిటీని ఫ్లోర్ లీడర్స్‌తో వేయండి. ఆల్ పార్టీస్ ఉంటారు. ఆ రికమెండేషన్స్ స్టడీ చేసి ఎక్కడెక్కడ వీలైతే అవన్నీ కూడా ఇంప్లిమెంట్ చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది అని ఆరోజు చెప్పాము. మళ్లీ ఈ రోజు మాట్లాడినప్పుడు గిర్‌గ్లాని ఏమి చెప్పారో అదే వేస్తాము అంటున్నారు. దానికి మాకు అభ్యంతరం లేదు కానీ అందులో లెజిస్లేచర్ కమిటీ వేయమని ఉంది. నేను కోరేది మళ్లీ దీనిలో అనుమానాలు వచ్చేట్లుగా మాట్లాడవలసిన అవసరం లేదు. వారం రోజులు అవసరం లేదు. రేపో ఎల్లుండో వేయండి. ఆ డీటెయిల్స్ డిస్కస్ చేసి వాళ్లు ఇంప్లిమెంట్ చేస్తారు. ఎవరికీ అనుమానం లేకుండా చేయవలసిన అవసరం ఉంది. దయచేసి ఈ సమస్య పైన మీరు సీరియస్‌గా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. విజ్ఞప్తి చేయడమే కాకుండా ఇప్పటికి one year అయింది. నా దగ్గరకు వచ్చినప్పుడు కూడా నేను స్పష్టంగా చెప్పాను. మీరు కమిటీ వేయండి. అమలు చేయమని చెప్పాము. వన్ ఇయర్ తరువాత కూడా కమిటీ వేయకపోతే లేనిపోని అనుమానాలు వస్తాయి. వారం రోజులు అవసరం లేదు. రేపో ఎల్లుండో కమిటీ వేయండి. కమిటీ వేసి ముందే డిస్కస్ చేయమని సమస్య పరిష్కారం చేయమని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నేను శాసన సభ్యుడిగా అయిన తరువాత గత సంవత్సరం 610 జి.ఓ మీద అనేకసార్లు ఈ సభలో చర్చ జరిగింది. Intoto రాష్ట్ర ప్రభుత్వం, క్యాబినెట్ కూడా అంగీకరించారు. ఈ సభలో కూడా సమావేశం పెట్టారు. సంవత్సరం అయింది. ఈ రోజు మళ్లీ సభను దిగ్బంధం చేసిన తరువాత ముఖ్యమంత్రి గారు మళ్లీ ఈ రోజు ఎందుకు చెబుతున్నారు కమిటీ విషయంలో? సభ జరుగుతుంది అని తెలిసిన తరువాత, సభలో చర్చ జరుగుతుంది అని తెలిసిన తరువాత ఎందుకు ఆ రిపోర్టు తెప్పించుకోలేదు.? అదే విధంగా అందులో లెజిస్లేచర్ కమిటీ గురించి చెప్పారు కాబట్టి మీరు సోమవారం అని కాకుండా ఈ రోజు కానీ రేపు కాని ఆ కమిటీ ఏర్పాటు చేసి శని వారు, ఆది వారం అంటే 16, 17 తేదీలలో సమావేశాలు ఏర్పాటు చేసి 18 వ తేదీన ఇండివిడ్యుయల్‌గా ఆ కమిటీ తరఫున ఇచ్చిన నివేదికను సభలో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి):- అధ్యక్షా, తమరి ఛాంబర్‌లో ఏవైతే డిస్కషన్స్ అయ్యాయో ఏవైతే డిమాండ్స్ పెట్టారో వాటి ప్రకారంగా ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేయడం జరిగింది. రెండు కమిటీస్ గురించి వారు అనౌన్స్ చేస్తామని చెప్పారు. ఇక్కడ మళ్లీ దీనికి డిబేట్ అవసరం లేకుండా సోమవారం నాడు ఈ డిబేట్ టేక ప్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, రెండు గంటలనుకుంటాను అధ్యక్షుల వారి ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల పక్ష నాయకులు వివిధ అంశాలు ఈ విషయంపైన చర్చించారు. వారిలో most of them మళ్లీ వారే ఇక్కడ మాట్లాడారు.

శ్రీ ఇ. దయాకర రావు:– మీరు లేరు.

శ్రీ డి. శ్రీనివాస్:– నేను లేను. ఉన్నాను అని నేను చెప్పడం లేదు. మా విశ్వాసం మీరు అక్కడ చర్చించారనే అనుకుంటున్నాము బయట ఉండి. మరి మీరు ఏమి చేశారో నాకైతే తెలియదు. చర్చించిన తరువాత మాకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను బట్టి గిర్‌గ్లాని కమిషన్‌ యొక్క ఆదేశాల మేరకు ఒక ఆఫిషియల్ లెవల్ మానిటరింగ్ కమిటీ, నాన్ అఫిషియల్ లెవల్ మానిటరింగ్ కమిటీ వేయాలనే ప్రతిపాదన దానిలో ఉందన్న విషయం ఆ కమిటీస్ ఇంకా వేయలేదు జాప్యం జరుగుతోంది అన్నది ఒక అంశం. రెండవది స్టేటస్ రిపోర్టు ఇచ్చి మండేకల్లా డిస్కషన్ పెట్టాలన్నది ఈ రెండు సూచనలు అక్కడ వచ్చాయన్న మాట ముఖ్యమంత్రి గారి దృష్టికి, మా దృష్టికి వచ్చింది. ముఖ్యమంత్రి గారితో రోశయ్య గారు మేము అందరమూ కూడా చర్చించిన తరువాత in principle we have agreed on the Floor of the House and also in the Cabinet Sub-Committee. We have agreed for the implementation of Girglani Commission Report. ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే అఫిషియల్ కమిటీ ఆల్‌రెడీ వేశామన్నారు. ఛీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యాన అది జరుగుతోంది. Almost all in toto జరుగుతోంది. అందరికీ తెలిసిన విషయమే. దీనిలో కొన్ని ఆటంకాలు వచ్చాయి. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. ముఖ్యమంత్రి గారు లేచి వారు ఒక క్లారిటీతో వారు చాలా క్లియర్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేశారు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు:– డిస్కషన్ పెడుతున్నారా సర్?

MR.SPEAKER : He is speaking only on the Committee.

శ్రీ డి. శ్రీనివాస్:– వినరా? మీరు వినండి.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్:– వినండి. నేను ఏ యాస్పెక్ట్‌లో మాట్లాడుతున్నానో మీరు అర్థం చేసుకోకుండా మాట్లాడితే ఎలా? I am speaking on behalf of the Cabinet Sub Committee. Cabinet Sub-Committee ఏదైతే ఉన్నదో సత్యనారాయణ రావు గారు దానికి ఛైర్మన్‌గా ఉన్నారు. వారు ఇప్పుడు లేరు కనుక on behalf of the Committee I am speaking. కూర్చోండి. మీరు వినండి. మీరు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

MR. SPEAKER : He is speaking with regard to Non-Official Committee.

శ్రీ డి. శ్రీనివాస్:– వినండి. వినరా? మీరు మీ ఇష్టాను సారంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే అవే ఫాలో చేయడానికి ఇక్కడ మీ తొత్తులం కాదు. ప్రజలు మమ్ములను ఎన్నుకుని ప్రభుత్వం తెచ్చారు. మేము గౌరవంగా మీకు అవకాశం ఇస్తున్నాము.

(అంతరాయం)

మీరు లోపల ఒకటి, బయట ఒకటి మాట్లాడతారు.

శ్రీ ఇ. దయాకర రావు:- సర్ ఏమిటి సర్ ఇది?

శ్రీ డి. శ్రీనివాస్:- వారు అంత క్లారిటీతో చెప్పారు. అఫిషియల్ కమిటీ వేశాము, నాన్ అఫిషియల్ కమిటీ that too political party లతో కూడినది వారం రోజుల లోపల వేస్తాము అని చెప్పారు. అదే కాకుండా స్టేటస్ రిపోర్ట్ కూడా వారం లోపల తయారు చేయించి మేము రెడీగా మళ్లీ మంగళవారం లోపల మీ ముందు ఉంచుతాము. మళ్లీ దాని పైన డిస్కషన్ పెట్టడానికి మాకు అభ్యంతరం లేదని చెప్పారు.

MR. SPEAKER: The discussion will be there on Monday.

శ్రీ. డి. శ్రీనివాస్:- ఒక ఎక్జాంపుల్‌గా హోమ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ప్రత్యేకంగా హైదరాబాద్ సిటీ ఫ్రీ జోన్ అని కొందరు, కాదని కొందరు ఈ ఆపోహలలో ఉన్న దృష్ట్యా దాని పైన జుడిషయల్‌గా ఎంక్వయిరీ చేయించుకుని దాని పైన లీగల్‌గా నిర్ణయం తీసుకోవడానికి టైమ్ పట్టింది కనుక ఒక డిపార్ట్ మెంట్ ఎక్జాంపుల్‌గా చెబుతూ ఏమన్నారంటే వేరే డిపార్టుమెంటులలో కూడా ఏమి జరుగుతోంది అన్నది కూడా everything will be presented in the Status Report....అనే మాట చాలా క్లియర్‌గా చెప్పిన తరువాత Tuesday కాదు Monday అన్నారు. ఎస్ అన్నాము. వారం లోపల కమిటీ వేస్తాము అన్నారు. మీరు కమిటీ వేయండి. ఈ క్షణమే లెజిస్లేటర్స్ పేర్లు ఎనౌన్స్ చేయండి అంటే ఎట్లా సర్? గవర్నమెంట్ ఇంత లిబరల్‌గా came forward. I would like to request all the political parties to understand it.
ఉ.11.20

MR. SPEAKER : A committee is going to be constituted on this. No more discussion on this point.

(సభ్యులు శ్రీ నాయని నరసింహారెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : నరసింహారెడ్డి గారూ, ఇప్పుడు వారేం చెప్పారు ? కమిటీ కాన్‌స్టిట్యూట్ చేస్తామని చెప్పారు. సోమవారం నాడు ఈ సబ్జెక్టు మీద చర్చ ఉంటుంది. This is enough. No more on this. మీరు నాన్ అఫీషియల్ కమిటీ కావాలని అన్నారు. కాన్‌స్టిట్యూట్ అవుతుంది. చర్చ కావాలన్నారు. సోమవారం అవుతుంది. అంతలోపు కమిటీ వేస్తామన్నారు. Committee will be constituted. This is enough. The point is very clear now. దేవేందర్ గౌడ్ గారూ, సోమవారం చర్చ ఉంటుంది. The Government has agreed to constitute a Committee. Kindly resume your seats.

(సభ్యులు శ్రీ నాయని నరసింహారెడ్డి నుంచి అంతరాయం)

కమిటీ కానిస్టిట్యూట్ చేస్తామని అన్నారు. నర్సింహారెడ్డి గారూ, మాట్లాడేటప్పుడు వినాలి. కమిటీ కానిస్టిట్యూట్ చేస్తామని చెప్పారు. Unless the Floor Leaders co-operate, it will be difficult to run the House. All the issues have been settled. Monday will be the day for discussion. Nothing more than that. మీరేంటండీ? I do not know what more do you want ? సోమవారం చర్చ ఉంటుంది. వారం రోజుల లోపల కమిటీ కానిస్టిట్యూట్ అవుతుందని చెప్పారు. This is what has been decided. This is what you wanted and it has been materialized.

డా. జి. విజయరామారావు : కమిటీని ఈ రోజే వేయమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : సోమవారం చర్చ ఉంటుంది. వివరాలు అప్పుడు మాట్లాడుదురు. You are all responsible Members. Committee will be constituted.

(Interruptions)

Would you expect me to run the House or not. మిగతా ఎజెండా చర్చించాలని ఉందా లేదా? What is this? The Government has made its stand very clear. మీ డిమాండు క్లియర్‌గా చెప్పారు. సబ్జెక్టు సోమవారం మాట్లాడండి. కమిటీ కానిస్టిట్యూట్ చేస్తామని చెప్పారు. Now, you want the House to transact its business or not? అబ్సెల్యూట్‌గా, టోటల్ ఫ్లెక్సిబిలిటీతో, స్పిరిట్‌తో అర్థం చేసుకోవాలి.

( డా. జి. విజయరామారావు నుంచి అంతరాయం)

There is some confusion Vijaya Rama Rao garu. మీరు మాట్లాడిన ప్రతి అంశం... everything has been addressed. All the matters have been addressed. సబ్జెక్టు మీద సోమవారం మాట్లాడండి. Now we will go to Condolence Motion please.

డా. జి. విజయరామారావు: మేము ప్రొటెస్టు చేస్తాము సార్.

MR. SPEAKER : My dear friend. కండోలెన్స్ మోషన్ జరుగుతోంది. కూర్చోండి. ఇది కూడా ఒప్పుకోకపోతే ఎట్లా?

## సంతాప తీర్మానము

### 1. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ బాజి హనుమంతు గారి మృతిపట్ల

**I** This House places on record its deep sense of sorrow at the demise of Sri Baji Hanumanthu, former Members of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family.

Sri Baji Hanumanthu was born in 1938. He represented as MLA from Paleru Assembly Consistituency in Khammam District during 1985-89. He strived for the welfare of Daliths and development of his Constituency.

He passed away on 5th September, 2006. He was 68 years.

### 2. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎన్.వి. కృష్ణయ్య గారి మృతిపట్ల

**II.** This House places on record its deep sense of sorrow at the demise of Sri N.V. Krishnaiah, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri N.V. Krishnaiah was born on 9th February, 1931. He represented as MLA from Sircilla Assembly Constituency in Karimnagar District during 1989-94. He strived for the welfare of labour and weaker sections. He did lot of service for the development of his Constituency.

He passed away on 13th September, 2006. He was 75 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed souls.

**(The House then observed two minutes of silence as a mark of respect to the departed souls)**

## సభా కార్యక్రమము

డా. జి. విజయ రామారావు : ప్రొటెస్టు చెప్పనివ్వండి. I want to make a protest.

MR. SPEAKER : Protest for what? దేనికి ప్రొటెస్టు? పార్లమెంటరీ పద్ధతులనేవి కొన్ని ఉంటాయి. దయచేసి అర్థం చేసుకోవాలి. మీరు నిరసన తెలియజేశారు. మాట్లాడేరు. కూర్చున్నాం. ఒక అవగాహనకు వచ్చాం. ఒక నిర్ణయానికి వచ్చాం. నిర్ణయానికి వచ్చి మళ్లీ ప్రొటెస్టు అంటే ఎట్లా? మీరు కోరిన కోరికలన్నీ అడ్రెస్ అయ్యాయి. Now, this is the way if you want to go ahead, then you can do that.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, గత శాసన సభ సమావేశాలలో సంవత్సరం క్రితం ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా 610 జీవో మీద గిర్‌గ్లాని కమిషన్ రిపోర్ట్స్ రికమెండేషన్సును తు.చ. తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడానికి స్టాట్యుటరీ కమిటీని ఏర్పాటు చేసి, నిరంతరంగా మానిటర్ చేస్తామని చెప్పారు. కాని ఈ రోజు వరకూ ఆ కమిటీ ఆకారం లేదు, నిర్మాణం జరగలేదు. ఈ రోజు కమిటీ నిర్మాణం తక్షణమే చేపట్టాలని, పొద్దుటి నుంచి, మొదటి నుంచి మేము డిమాండు చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం దిగి రాలేదు. ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ప్రభుత్వం మా డిమాండును ఒప్పుకోనందుకు, ముందుకు రానందుకు, స్టాట్యుటరీ కమిటీ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని, అంకితభావాన్ని సంవత్సరం నుంచి ప్రదర్శించలేకపోయింది కాబట్టి, ఈ రోజు కమిటీని ఏర్పాటు చేసేందుకు అంగీకరించనందుకు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, నిరసనగా మా పార్టీ తరపున మేము సభ నుంచి వాకవుట్ చేస్తున్నాము.

( టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

## ప్రకటనలు

### 1. జోనల్ మరియు డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలకు సభ్యుల ఎన్నికకు నామినేషన్ల గురించి

MR. SPEAKER : I am going to make two announcements.

I am to announce to the House that for the conduct of election of One Member of Andhra Pradesh Legislative Assembly to serve on each of the following re-constituted Zonal Railway Users Consultative Committees and Divisional Railway Users

Consultative Committees of South Central Railway, East Coast Railway, Southern Railway and South Western Railways, I fix the following Programme :

1. **Zonal Railway Users Consultative Committees :**

    1. South Central Railway
    2. East Coast Railway
    3. Southern Railway, Chennai.
    4. South Western Railway, Hubli.

2. **Divisional Railway Users Consultative Committees :**

    **South Central Railway**

    1. Secunderabad
    2. Vijayawada
    3. Guntakal
    4. Guntur

    **East Coast Railway**

    5. Visakhapatnam
    6. Khurda

    **Southern Railway**

    7. Chennai

    **South Western Railway, Hubli**

    8. Bangalore

| | | |
|---|---|---|
| **1. Last date of filing of Nominations** | **...** | **upto 3-00 PM on 15-12-2006 (Friday)** |
| **2. Date for Scrutiny of Nominations** | **...** | **11-00 AM on 16-12-2006** |
| **3. Last date for withdrawal of Nominatio(s)** | **..** | **upto 3-00 PM on 18-12-2006 (Monday)** |
| **4. Date on which a poll shall, if necessary, be held** | **...** | **from 9-00 AM to 4-00 PM, on 20-12-2006 (Wednesday)** |

* * *

## 2. 1995, వికలాంగుల చట్టం క్రింద రాష్ట్ర సమన్వయ కమిటీలో సభ్యుల ఎన్నికకు నామినేషన్ల గురించి

I am to announce to the House that for the conduct of election of 3 Members of Andhra Pradesh Legislative Assembly to serve on the State Co-ordination Committee under persons with Disability Act, 1995, I fix the following Programme :

1. **Last date for filing of Nominations ... upto 3-00 PM on 15-12-2006 (Friday)**
2. **Date of Scrutiny of Nominations ... 11-00 AM on 16-12-2006 (Saturday)**
3. **Last date of withdrawal of Nomination(s).. upto 3-00 PM on 18-12-2006 (Monday)**
4. **Date on which a poll shall, if necessary, be held ... from 9-00 AM to 4-00 PM on 20-12-2006 (Wednesday)**

* * *

ఉ. 11 . 30

MR. SPEAKER: Now, I will take up Short Discussion on Damage caused by the recent Floods.

## లఘు చర్చ

### ఇటీవల వచ్చిన వరదల కారణంగా సంభవించిన నష్టం గురించి

శ్రీ డి . నరేంద్రకుమార్(పొన్నూరు) : అధ్యక్షా, రాష్ట్రంలో వచ్చిన తుఫాను, అధికవర్షాల వలన 6 జిల్లాల్లోని రైతాంగం, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి మనం చూశాము . ఆ గ్రామాలలోని ప్రజలు తీవ్రంగా నష్టపోయారు . ఏ గ్రామానికి వెళ్లినా అక్కడ వున్న పెద్దలను అడిగితే, గత 70 సంవత్సరాలుగా మా అనుభవంలో ఇంత వర్షం పడలేదు, ఎప్పుడూ చూడని విపత్తు ఇప్పుడు ఎదుర్కొంటున్నాము అని ఆ గ్రామాలలో వున్న వృద్ధులు చెబుతున్నారు . గ్రామాలలో వున్న ప్రజలు, ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాము అని చెప్పే పరిస్థితులు మనం చూశాము . మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూశాను, దాని గురించి ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది . ఎందుకంటే వచ్చిన విపత్తును ఎటూ ఆపలేముగానీ, ప్రభుత్వపరంగా, ప్రభుత్వ యంత్రాంగం ఏ మేరకు స్పందించింది ?

ఏ మేరకు ఆపదలో వున్న ఆపన్నులను ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది ? ప్రభుత్వ యంత్రాంగం ఏ విధమైన సహాయ కార్యక్రమాలు తీసుకోగలుగుతుంది, తీసుకోవలసిన మేరకు ప్రభుత్వం స్పందించిందా లేదా అనేది ఈనాడు మనం చర్చించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . ఈ రోజు ఆ ప్రాంతాలలో ఏ ఇంటి గడపతట్టినా చాలా హృదయ విదారకమైన పరిస్థితి గ్రామాలలో నెలకొంది . చేతికివచ్చిన పంట నష్టపోయి, పనులులేక తినడానికి తిండిలేక ఏమిచేయాలో అర్థం కాని పరిస్థితి రైతులల్లో చేతివృత్తులపైన అధారపడిన వారి పరిస్థితి చూస్తున్నాము . ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ స్పందన చూస్తే చాలా బాధాకరంగా ఉంది . మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో ఇచ్చారు . ఎన్ని రిలీఫ్ క్యాంపులు పెట్టారు, ఎన్ని మెడికల్ క్యాంపులు పెట్టారు అనే వివరాలు ఇచ్చారు . అసలు గ్రామాలకు వెళ్లి వాస్తవాలు చూస్తే మేము కూడా కొన్ని గ్రామాలలో తిరిగాము, కృష్ణాజిల్లాలో కొన్ని గ్రామాలకు వెళ్లినపుడు, మరి ఇక్కడ వున్న ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు ఇస్తున్న స్టేట్‌మెంట్స్‌లో అధికారులు గ్రామాలకు వెళ్లి, క్యాంపులు పెట్టి బాధితులను ఏ విధంగా ఆదుకున్నారో చెబుతుంటే, ఆ గ్రామాలకు వెళితే ఒక్క అధికారి కూడా కనిపించని పరిస్థితి ఉంది . ఒక్క అధికారి వెళ్లి పలుకరించని పరిస్థితి ఉంది . అక్కడ ఆ గ్రామాలలో ఉన్న పెద్దలు తమ వద్ద వున్న ధాన్యం పోగుచేసి గ్రామాలలో ఉన్న పేదప్రజలకు అన్నం పెడుతూ, కనీసం గ్యాస్ సిలెండర్లు ఇప్పించమని ఎంఆర్‌వో గారిని అడిగితే, సిలెండర్లు ఇచ్చే సమస్య లేదు, మీరు డీలరు దగ్గరకు వెళ్లండి, డబ్బులు కట్టి తెచ్చుకోండి అన్నారు కానీ ప్రభుత్వపరంగా చేయాల్సిన పనిని, గ్రామంలో వున్న పెద్దలు చేస్తే, వారికి సహకరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం, కనీస స్పందన, చొరవ చూపకపోవడం దురదృష్టకరం . వాళ్లు ఒకటే చెబుతున్నారు, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అక్కడ రోడ్‌గుండా వెళుతుంటే, అవసరమయితే వారి కాన్వాయిని ఆపుతాము, నిలదీస్తాము అని గ్రామస్థులు అంటే, అప్పుడుకూడా 7 సిలెండర్లు కావాలంటే, 3, 4 తీసుకోండి అనే పరిస్థితి ఉంది . ముఖ్యమంత్రి గారి కాన్వాయికి అడ్డంపడతాము, నిలదీస్తాము అంటేగానీ సిలెండర్లు ఇవ్వరా? స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను . స్పందించాల్సిన ప్రభుత్వం స్పందించకపోగా, గ్రామాలలో ముందుకు వచ్చిన పెద్దలు, ప్రజానీకానికి సహకరించని పరిస్థితిలో ప్రభుత్వం ఉండడం చాలా దురదృష్టకరం . మంత్రిగారు ఇక్కడ చెప్పారు , గ్రేషియస్ రిలీఫ్ ఇచ్చాము అన్నారు . ఈ పదం ఎక్కడనుండి తెచ్చారో నాకు తెలియదు గానీ జనరల్‌గా రిలీఫ్ ఇస్తారు . గ్రేషియస్ రిలీఫ్ అంట్ ఫ్రీలీ గివెన్ అన్‌వారంటెడ్ అని ఉంది . మరి ఇక్కడ ప్రభుత్వం ప్రకటించిన ఈ గ్రేషియస్ రిలీఫ్‌కు ఎన్ని ఆంక్షలు కావాలి అధ్యక్షా ? ఒక విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . ప్రభుత్వం పనితీరు ఏ విధంగా ఉందంటే మళ్లీ మేము ఏదన్నా చెబితే రాజకీయ ఆరోపణలు అంటారు . అందుకే చెప్పాల్సిన విధంగా చెబితే అర్థం అవుతుందని చెబుతున్నాము . పేదప్రజలకు 20 కిలోల బియ్యం అన్నారు, 5 లీటర్లు కిరోసిన్ అన్నారు . ఇక్కడ ఒకసారి చూస్తే సివిల్ సప్లయి కమీషనరుగారి ఆదేశాలు ఈ విధంగా ఉన్నాయి . " All the MRO Offices are requested to release P.D.S., only on production of bar coded coupons issued with IDCS. " అని అన్నారు అధ్యక్షా . మీరు నవంబరు నెలలో ఏదైతే ప్రజలకు ఇవ్వాల్సిన కిరోసిన్ ఉందో దానిని తుఫాను క్రింద ఇచ్చినట్లు చూపించి పేదప్రజల దగ్గర కూపన్లు వసూలుచేశారు . ఇదా సహాయం అందించాల్సిన పద్ధతి అని మేము అడుగుతున్నాము . మీరు రెగ్యులర్‌గా ఇవ్వాల్సిన కిరోసిన్ ఇవ్వకుండా నెలలో ఇవ్వాల్సిన కిరోసిన్‌కు పేదప్రజల దగ్గర నుండి కూపన్స్ వసూలుచేసి కిరోసిన్ ఇచ్చి మేము గొప్పగా చేశామని చెప్పే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం . అక్కడ విపత్తు వచ్చింది, దాని తరువాత ప్రజలను ఆదుకోవాలనే పరిస్థితిలో బాధితులను ఆదుకోవడంలో ఎక్కడచూచినా రాజకీయ వివక్ష చోటుచేసుకుంది . రాజకీయాలు చోటు చేసుకున్నాయి . గ్రామంలో

నిజంగా అన్యాయం అయిన వ్యక్తులకు, పేదలకు సహాయం అందని పరిస్థితి ఉంది . 20 కిలోల బియ్యాం ఇస్తామని చెప్పారు, కొన్నిచోట్ల 5 కిలోలు, కొన్నిచోట్ల 10 కిలోలు ఆ విధంగా ఇచ్చి, 20 కిలోలు తీసుకుని రేషన్ షాపుకు వెళితే 15 కిలోలకు మించి తూగని పరిస్థితి చూశాము . రిలీఫ్ యాక్టివిటీస్ ద్వారా అందరినీ ఆదుకోవలసిన ప్రభుత్వ రిలీఫ్ కార్యకలాపాలలో అవినీతి చోటు చేసుకుంది . ఇటువంటి పరిస్థితులు రావడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను . రిలీఫ్ ఇచ్చే దాంట్లో నిజంగా ఎక్కడయితే ఇండ్లలోకి నీళ్లు వచ్చి ఉండడానికి ఆస్కారం లేదో, ఎక్కడయతే గ్రామాలకు గ్రామాలు మునిగిపోయాయో వారందరిని ఆదుకోవలసిన ప్రభుత్వం ఆంక్షలు విధించింది . తెల్లకార్డు ఉన్నవారికే బియ్యం, కిరోసిన్ ఇస్తామని అన్నారు . ఇప్పటికీ చాలా గ్రామాలకు బియ్యం, కిరోసిన్ అందని పరిస్థితి ఉంది. కార్డు లేనందమాత్రాన వాడు బాధితుడు కాకుండా పోతాడా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . ఇండ్లల్లోకి నీళ్లు వచ్చినపుడు వారికి సహాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . ఆ విధంగా చేయాల్సిన ప్రభుత్వం ఆంక్షల పేరుతో, కార్డు వున్నవారికే ఇస్తాము, మిగతావారు బాధితులైనా ఇవ్వము అనడం ఎంతవరకు సబబు ? వరదలు వచ్చాయి . ఆ ప్రాంతానికి ముఖ్యమంత్రిగారు కృష్ణాజిల్లాలో తుఫాను ప్రభావం వలన రాలేదు . కృష్ణాజిల్లాలో సమీక్షకు వచ్చారు . 29, 30 తేదీలలో కృష్ణాజిల్లాలో వున్నారు . అధికవర్షాలు వచ్చినపుడు ప్రభుత్వ స్టేట్‌మెంట్ చూచాను . అధికవర్షాలు పడినకాలం అక్టోబరు 28 నుండి నవంబరు 4 వరకు అని ఇచ్చారు .

ఉ.11.40

## ( శ్రీ ఎస్.మనోహర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

అదే ప్రాంతంలో ముఖ్యమంత్రిగారు వున్నపుడు, ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేయవలసిన బాధ్యత లేదా ? అటు గుంటూరు జిల్లా కాని, ఇటు ప్రకాశం, వెస్ట్ గోడావరి జిల్లాలు కాని, ఏవైతే తుఫాను తాకిడికి గురయ్యాయో, ఆయా జిల్లాలలో వున్న ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయంత్తం చేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారికి లేదా ? ఎక్కడైతే బాధితులు వున్నారో, ఎక్కడైతే సివియర్‌గా తుఫాను వల్ల ఎఫెక్ట్ అయిన ప్రాంతముందో, అదే జిల్లాలో ముఖ్యమంత్రిగారు వున్నపుడు, ఆ జిల్లాతోపాటు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వున్న అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద లేదా అని నేను అడుగుతున్నాను. వారు వారి యొక్క సమీక్షా సమావేశాలను నిర్వహించుకుని, అఫిషియల్ కార్యక్రమాలు చేసుకుని వెళ్లిపోయారు కాని, బాధిత ప్రజలను ఏ మాత్రమూ పట్టించుకోలేదు. బాధితులను కనుక వారు ఆదుకునే రీతిలో స్పందించి వున్నట్లయితే, సకాలంలో ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వున్నట్లయితే బాధిత ప్రజలకు న్యాయం జరిగి వుండే ది. ఈనాడు తుఫాను వల్ల దెబ్బ తిన్న ప్రాంతాల ప్రజలకు న్యాయం జరగకపోవడానికి ముఖ్యమంత్రి గారే బాధ్యులని చెప్పక తప్పదు.

శ్రీ పి.వెంకటేశ్వర రావు : తుఫానులో దెబ్బతిన్న ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం నుండి సక్రమంగా సహాయం అందిందని ప్రజలు చెబుతుంటే, అందలేదని మీరెట్లా చెబుతారు ?

శ్రీ డి.నరేంద్రకుమార్ : అధ్యక్షా, మంత్రిగారిని ఎన్ని చోట్ల నిలదీసారో వారినే చెప్పమనండి. మంత్రిగారిని నిలదీసి అడిగిన పరిస్థితులు వచ్చాయి. అధ్యక్షా, ప్రభుత్వ అసమర్థత ప్రస్ఫుటంగా కనిపించింది. మంత్రిగారి జిల్లాకు సంబంధించిన విషయాలనే చెబుతాను. ఐదేళ్ల క్రితం మంత్రిగారు డెల్టా పరిరక్షణ సమితి పేరిట ఉద్యమాన్ని ప్రారంభించి, వారు అధికారంలోకి వచ్చిన తరువాత దానికి ఏ విధంగా, ఎంతవరకూ న్యాయం చేసారో చెప్పమనండి. గతంలో ముఖ్యమంత్రి గారు బుడమేరుకు రు150, రు.190 కోట్లు ఇస్తామని

చెప్పినట్లుగా మేము పేపర్లలో చదివాము. కాని ఆ తరువాత కాలంలో బుడమేరుకు వరదలు వచ్చి, తీవ్రమైన నష్టం వాటిల్లింది. వారు అప్పుడే కనుక బుడమేరుకు కావలసిన నిధులను ఇచ్చి వున్నట్లయితే, ఈనాడు నష్టం కొంతైనా తగ్గి వుండేది కదా.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : సర్, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నపుడు బుడమేరుకు రిపేర్లు చేయిస్తామని ఎప్పటికపుడు చెబుతూ, కోట్లకు కోట్లు మంజూరు చేస్తామని అనౌన్స్ చేసారు కాని, వారు అధికారంలో వున్న 9 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు వచ్చినపుడు, బుడమేరుకు కాని, కృష్ణానదీ కరకట్టలను పటిష్టం చేసేందుకు కాని, రు.500 కోట్లు ఇవ్వడం జరిగింది, బుడమేరు విషయంలో, దాని అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకోవడం జరిగింది. కృష్ణా డెల్టా ఆధునీకరణ కార్యక్రమం మా టైమ్‌లోనే జరుగుతుంది కాని, మీకు ఆ అవకాశం ఇవ్వము. ఈ ప్రభుత్వ హయాంలోనే తప్పకుండా చేస్తాము.

గతంలో వరదలు వచ్చినపుడు, వారి ప్రభుత్వ హయాంలో వారు ఎంతమందికి ఏ మేరకు సహాయం చేసారో అందరికీ తెలుసు. బియ్యం కాని, కిరసనాయిలు కాని, ఆహార పదార్థాలు కాని, వారు ఏ విధంగా ఇచ్చారో, మా ప్రభుత్వంలో ఏ విధంగా ఇచ్చామో మనం కంపేర్ చేసుకుందాము. ఎటువంటి పరిస్థితులలోనూ వెనుకకు పోయేది లేదు. తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో వున్న యావత్ బాధిత ప్రజలు చాలా బాగా సహాయం అందిందని, ప్రభుత్వం సకాలంలో స్పందించిందని మా ప్రభుత్వాన్ని మెచ్చుకుంటూ వుంటే, మీలాంటి వితండవాదులు ఎప్పుడూ మెచ్చుకునే పరిస్థితి వుండదు కాబట్టి, మెచ్చుకోకపోయినా కనీసం జరిగిన వాస్తవాలను గ్రహించి సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్ : సర్, స్వామిగారు చెబుతున్నారు. మంత్రిగారు అయ్యప్ప స్వామి మాల వేసుకున్నారు కాబట్టి వాస్తవాలు మాట్లాడాలి. ముఖ్యమంత్రిగారి ప్రకటనలన్నీ స్టేట్‌మెంట్లకూ, ప్రతిపాదనలకూ సరిపోతున్నాయి కాని ఆ పరిధి దాటి ముందుకు రావడం లేదు. పులిచింతల ప్రాజెక్ట్‌కు మీరు భూమి పూజలు చేసి రెండున్నర సంవత్సరాలైంది. మీ ప్రభుత్వం అంచనాల ప్రకారమే రు.10,000 కోట్లు ఖర్చు చేయాలి. పనులు కావడం లేదు, అప్పుడే వివాదాలలోకి పోయింది. ఇంతకంటే చెప్పేదేముంది ? సర్, మంత్రుల పోర్టిఫోలియోలు మారాయేమో నాకు అర్థం కావడం లేదు. రెవిన్యూ మంత్రి గారు ఇక్కడే వున్నారు, ఆయన రిప్లయ్ చెప్పవచ్చు. మధ్యలో విద్యాశాఖా మంత్రిగారు లేచి చెప్పడమెందుకు ?

సర్ తుఫాను వల్ల దెబ్బ తిన్న జిల్లాలలో లక్షలాది ఎకరాలలో పంట నష్టం జరిగింది. అంతే కాకుండా ప్రభుత్వం యొక్క స్టేట్‌మెంట్‌నే మనం చూస్తే, దాదాపు 3.85 లక్షల హెక్టార్లలో వరి పంట దెబ్బ తిన్నట్లుగాను, 20,000 హెక్టార్లలో హార్టీకల్చర్ దెబ్బ తిన్నట్లుగానూ లెక్కలు ఇచ్చారు. వరదలు వచ్చి ఈనాటికి 3 నెలల కాలమైంది. మరి మన ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఎంత ? ఎకరానికి రు.750/-. ఈ ప్రభుత్వానికి ఇంత పెద్ద యంత్రాంగం వుండీ, ఇంత పెద్ద వ్యవస్థ వుండీ, నష్టం జరిగిన 3 నెలల తరువాత కూడా నష్ట పరిహారాన్ని ఇవ్వలేని పరిస్థితులలో వుందంటే, మరి అది వారి సమర్థతో, అసమర్థతో మంత్రి గారే చెప్పాలి.

పంట వేసుకున్న రైతులు 10, 15 రోజులలో చేతికి అంది వస్తుందన్న ఆశతో ఎదురు చూస్తుంటే, నోటి దగ్గరకు వచ్చిన పంట నీట పాలైతే ఏమి చెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో వున్న రైతాంగాన్ని ఆదుకోవలసిన

ప్రభుత్వం ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించడం కంటే ఘోరం ఏమైనా వుందా ? ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న నష్టపరిహారంలో ఒక్క రూపాయి కూడా ఈ రోజు వరకూ ఇవ్వలేదు. ఇది మనం సిగ్గుపడవలసిన విషయం. రైతులు తమ పంటను కోసుకోవాలన్నా కూడా వారు మళ్లీ డబ్బు ఖర్చు పెట్టాలి. ఈవాళ ఎవరైనా పంట కోసుకోవాలంటే, అందుకు కూలీకి రు.800 ఇవ్వాలి. ఆ ఇచ్చే కూలీ, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో సమానం.

ఈనాడు ప్రభుత్వం ఇవ్వబోయే నష్ట పరిహారం మరి కృష్ణా జిల్లాలో ఇచ్చారో లేదో తెలియదు కాని, గుంటూరు జిల్లాలో ఇంత వరకూ ఒక్క రైతుకూ ఒక్క రూపాయి కూడా నష్టపరిహారంగా ఇవ్వలేదు. కావాలంటే మంత్రి గారిని కూడా మాతోపాటు రమ్మనండి, అధికారులు ఎక్కడిచ్చారో చూద్దాము. మరి వరదలు వచ్చిన 3 నెలలకు కూడా నష్ట పరిహారం చెల్లించకపోతే ఇంక ఎప్పుడిస్తారు ?

మరి ప్రభుత్వం విత్తనాల గురించి చెబుతున్నది. సబ్సిడీపై విత్తనాలను ఇచ్చామని ప్రభుత్వం చెబుతోంది. 50 % సబ్సిడీ అంటోంది. అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రి రఘువీరా రెడ్డి గారు నవంబరు 3వ తారీఖున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చూసాను. 15 రోజులలోగా సబ్సిడీ విత్తనాలను ఇస్తామని అన్నారు. మంత్రిగారిని నాతో రమ్మనండి, ప్రభుత్వం ఇచ్చే లోపలే రైతులు బయట కొనుక్కుని వేసుకున్నారు. మీరు బాగా దెబ్బతిన్న మండలాలలో ఒక్క మండలాన్ని తీయండి. 29000 ఎకరాలలో పంట నష్టమై రైతులు దెబ్బ తిన్నారు. మా దగ్గర పెద్దపల్లి మండలం ఆ విధంగా దెబ్బ తిన్న ప్రాంతంలో వుంది. మరి దెబ్బ తిన్న రైతాంగంలో ఎంత మంది 50 % సబ్సిడీ విత్తనాలను తీసుకున్నారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. మీరు ఎందుకు వారికి ఇవ్వలేకపోయారో చెప్పాలని కూడా కోరుతున్నాను.
ఉ.11.50

ఎందుకు సకాలంలో విత్తనాలు ఇవ్వలేదు? ఇది ప్రభుత్వ వైఫల్యం కాదాఅని అడుగుతున్నాను. అందరూ పోయిన తరువాత, వారు విత్తనాలు తెచ్చి సెంటర్లలో పెట్టిన తరువాత రైతులు తీసుకొని ఏమి చేస్తారు? రైతులు విత్తనాలు వేసేటప్పుడు విత్తనాలు కావాలా, లేక అంతా అయిన తరువాత విత్తనాలు ఇస్తామంటే ఎలా?ఈ విధంగా చేసినట్లయితే అది ప్రభుత్వ గొప్పతనం అనుకోవాలా?విత్తనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం, నష్టపరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం. ప్రభుత్వ యంత్రాంగం వారి వద్ద ఉంది ఎంత మంది రైతులు వారి సెంటర్లకు వచ్చి విత్తనాలు తీసుకుంటున్నారు? విత్తనాలు కూడా 50 శాతం సబ్సిడీ అన్నారు. ఒక్కోరకం విత్తనానికి ఒక్కోరకం సబ్సిడీ విధానం ఉంటుందాఅని అడుగుతున్నాను.

మొక్కజొన్న వేసుకోవాలంటే మా గుంటూరు జిల్లాలో 13,000 హెక్టార్లలో మొక్కజొన్న రైతులు పంట వేయాలంటే దానిలో 50 శాతం సబ్సిడీ అని చెప్పి రైతులకు హైబ్రీడ్ విత్తనాలు కిలోరు.108 ఉంటే కేవలం కిలోకి రు.25 ఇస్తాము మిగతా రు.80 మీరేపెట్టుకోవాలంటే అది 50 శాతం సబ్సిడీ అవుతుందా? అది పేరుకు మాత్రమే 50 శాతం సబ్సిడీ, రైతు కోరుకున్న ఏ విత్తనానికైనా 50 శాతం సబ్సిడీ ఇవ్వవలసిందే. ఒక్కో విత్తనానికి ఒక్కో విధంగా పెడితే ఎలా? మా జిల్లాలోనే మొక్కజొన్న వల్ల రు.77 లక్షలు రైతులకు నష్టం రాగా , ఈ 50 శాతం ఇవ్వలేకపోవడం వల్ల అది ప్రభుత్వానికి ఆదాయమైన పరిస్థితి ఉంది. ఏ విత్తనం అయినా అన్నింటికి ఒకే విధమైన సబ్సిడీ ఉండాలి ఒక్కో పంటకు ఒక్కో సబ్సిడీ ఉండే పద్ధతి ఉంది, ఇది వ్యవసాయ శాఖామాత్యులవారికే తెలియాలి. విత్తనాలు తెచ్చుకోవాలన్నా దానికి ఆంక్షలు. ఈ గ్రామాలలో గ్రామ కార్యదర్శులు పర్మిట్‌లు ఇస్తారు. పాస్‌బుక్ చూసి ఇస్తారు. తరువాత ఆ రైతు ఆ పర్మిట్ రికార్డ్ అన్ని పెట్టుకొని

అక్కడకు రావాలి. దానికి ఒకసారి పర్మిట్ ఇచ్చిన తరువాత, ఏ రైతు అయినా పర్మిట్ తీసుకొని సెంటర్‌కి వస్తే విత్తనాలు ఇవ్వవలసిన బాధ్యత లేదా? ఇచ్చేదే ఆలస్యం చేశారు, ఇచ్చే దానిలో ఆలస్యం చేశారు. అందులో 100 ఆంక్షలు. ఈ విధంగా ఉంటే రైతులకు ఏ విధంగా న్యాయం చేకూరుతుంది.

హార్టీ కల్చర్‌కి సంబంధించి మాట్లాడితే, ఇంతవరకూ క్రాప్స్ ఎన్యుమరేషన్ పూర్తి కాలేదు. మా వద్ద 33 మండలాల్లో హార్టీ కల్చర్ క్రాప్స్ దెబ్బతింటే, ఈ రోజు వరకూ రెండు మూడు నెలలయినా ఇంకా ఎన్యుమరేషన్ జరగ లేదు,20 మండలాల్లోనే ఎన్యుమరేషన్ జరిగింది. ముఖ్యంగా సిబ్బంది లేదు. ప్రభుత్వం ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి క్రింది ఉద్యోగుల్లో ఉంది. ఈ రోజు వరకూ ఎన్యుమరేషన్ పూర్తి కాలేదు. 6 నెలలయినా ఇస్తారా? సరైన సమయంలో ఇస్తే తిరిగి పంటలు వేసుకుంటారు. ఇంకో ప్రధానమైన సమస్యని మేము చూశాము. వీవర్స్ విషయం పరిశీలిస్తే, నష్టపరిహారం ఇచ్చే దానిలో కూడా కొంత మందికి ఇచ్చారు, కొంత మందికి ఇవ్వలేదు. చీరాలలో అంటే అది ఆర్థిక శాఖామంత్రిగారి నియోజకవర్గమే, దురదృష్టము. అక్కడ రు.1.71 కోట్లకు చెక్ ఇస్తే, బ్యాంక్‌లో రు.5.00 లక్షలు మాత్రమే డిపాజిట్ చేశారు. రైతులు బ్యాంక్ వద్దకువెళితే డబ్బు లేదంటున్నారు. మీకు కావలసినంత డబ్బు ఎంత కావాలంటే అంత వాడుకోండిఅని ఇక్కడ అంటారు. కలెక్టర్లకు అధికారాలు ఇచ్చామంటారు. రిలీఫ్ యాక్టివిటి విషయంలో బాధితులకు బ్యాంకుల్లో డబ్బులు లేవు. ఈ రోజు 8 లక్షల ఎకరాలలో పంట దెబ్బతిన్నది. 6 జిల్లాల్లో సమస్య ప్రధానమైనది.

మేము కోరేదేమంటే, ఈ రోజు దీని వల్ల దెబ్బతిన్న వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలి. ఆ అవసరం ఉంది. వారికి రెండు, మూడు నెలల నుండి పనులు లేవు కాబట్టి, 50 కేజీల బియ్యం ఇవ్వాలి. అదనంగా 10 లీటర్ల కిరోసిన్ ఇవ్వాలి. చేనేత కార్మికులకి సంబంధించి ఎవరికైతే మగ్గాలు పోయాయో, వారికి మరమ్మత్తుల కోసం, నూలు దారాల కోసం రు. 2,500 ఇవ్వాలి. ఎప్పుడూ రాని విపత్తు కాబట్టి పంట నష్ట పరిహారం పెంచవలసిన అవసరం ఉంది. రొయ్యల చెరువుల రైతులు నష్టపోయారు. వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలి. కంటితుడుపు చర్యలు కాదు. తిరిగి రైతులు వారి జీవనాన్ని కొనసాగించే విధంగా ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలి. ఆ విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం): అధ్యక్షా, ఇటీవల వచ్చిన వరదల వల్ల ముఖ్యంగా కోస్తా లోని ఆరు జిల్లాలకు అపారమైన నష్టం వాటిల్లింది. ఒక వారం రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో 100 సెం.మీ.పైన వర్షం పడింది. చాలా మంది చెప్పిందేమిటంటే, వంద సంవత్సరాల్లో ఎప్పుడూ రాని వర్షం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఇటువంటిది ఎప్పుడూ పడలేదన్నారు. ఈ వర్షాల వల్ల అనేక ప్రాంతాల్లో పల్లపు ప్రాంతాలన్నీ కూడా మునిగిపోయాయి. అనేక గ్రామాల్లో నీరు ప్రవేశించి వారందరి జీవనోపాధికి ఇబ్బంది కలిగింది. దీని వల్ల రైతులు, రైతు కూలీలు, వివిధ వృత్తుల వారు, చేనేత, మత్స్య కార్మికులు చాలా భారీ ఎత్తున నష్టపోయారు. ఇది ప్రకృతి వైపరీత్యం. ఎంత సహాయం చేయాలనుకున్నా , చేసినా ఏదో పూర్తిగా వారికి ఉపశమనం కలుగుతుందని అనుకోలేము. నరేంద్ర కుమార్‌గారు మాట్లాడుతూ, ప్రభుత్వానికి చక్కటి కార్యక్రమాలకుగాను సలహాలు ఇస్తారేమో అనుకున్నానుకానీ ఆయన ఉపన్యాస ధోరణి అంతా విమర్శలతోనే సరిపోయింది. ఈ తుఫానులో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించారు.

ముఖ్యమంత్రిగారు ఆ ముందురోజు మచిలీపట్టణంలో ఉన్న మాట వాస్తవం . అప్పటికి వర్షాలు మొదలయ్యాయి. ఆ మరునాడు మచిలీపట్టణంలోనే ఉండి ఈ వరదకు సంబంధించి ఐదారు అడుగుల వరకూ నీరు ఉన్నా, కాన్వాయి పోలేని పరిస్థితి ఉన్నా బస్సు తెప్పించుకొని అందులో అందరం ఆ ప్రాంతాలను పరిశీలించాము. నిజంగా ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి ప్రతి బాధితుడికి 20 కేజీల బియ్యం చొప్పున ఇవ్వడం జరిగింది. కిరోసిన్ 5 లీటర్లు ఇచ్చారు. కూపన్లు తీసుకొని ఇచ్చారన్నారు. అలా ఎక్కడా అటువంటిది జరగలేదు. అది పూర్తిగా అవాస్తవం. ఈ వరదల్లో చాలా పెద్ద ఎత్తున నష్టపోయిన ప్రాంతాలల్లో నా ప్రాంతమూ ఉంది. అలాగే పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి రు.3,000, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రు.500 చొప్పున అందులో ఇతర వస్తువులకు ఇవ్వడం జరిగింది . నిజంగా కొన్ని ప్రాంతాలలో బియ్యం ఇచ్చినా వండుకోని పరిస్థితి ఉండింది. ఎక్కడికక్కడ రిలీఫ్ క్యాంప్స్ పెట్టి అనేక వేల మంది ఇతర ప్రాంతాలకు వెళ్లినా, హైస్కూల్స్, పెద్ద పెద్ద భవనాలలో వంట చేసిన సందర్భాలు అనేక గ్రామాల్లో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పడవల్లో వెళ్లే పరిస్థితి వచ్చింది. ట్రాక్టర్స్, బస్సులు పోకుంటే, పడవల్లో నిత్యావసర వస్తువులను, కిరోసిన్, పంచదార మొదలైన వాటితో, మంచినీటి క్యాన్‌లను పంపించిన సందర్భాలు చాలా గ్రామాల్లో ఉన్నాయి.

మ. 12.00

ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, హెలీక్యాప్టర్ కూడా దిగే పరిస్థితులు లేకపోతే, రైలు మార్గంలో వచ్చి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటించి ప్రజలను ఆదుకొన్నారు. ఆయన వెళుతున్న బస్సు 5 అడుగుల లోతు నీటిలో ప్రయాణం చేయాల్సి ఉన్న పరిస్థితులు ఉండగా,ప్రమాద పరిస్థితులు ఏర్పడగలవేమోనని సెక్యూరిటి సిబ్బంది జడిసిన పరిస్థితులు ఆ రోజున ఉన్నాయి. ఆ రోజున మంత్రులు, శాసనసభ్యులు గ్రామ గ్రామాలు తిరిగి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మేము కూడా అనేక గ్రామాలు ట్రాక్టర్లపైన, బోట్ల పైనా వెళ్లిన పరిస్థితులు ఉన్నాయి. ఆ సందర్భంలోనే నేను కొన్ని గ్రామాలు వెళ్లలేకపోతున్నామని ముఖ్యమంత్రి గార్కి చెపితే, ఆయన ఆర్మీ బోట్స్ ఉన్నాయి వాటిలో వెళ్లమని చెప్పారు. ఆర్మీ బోటులో నేను ఎమ్.ఆర్.ఓ., ఎం.డి.ఓ. స్పెషల్ ఆఫీసరు, ఆర్. ఐ. తదితరులం కలిసి రజ్జబండ డ్రెయిన్ గుండా వెళుతున్నప్పుడు, ఆ ప్రవాహం 70 కి.మీ. వేగంతో ఉంది. 40 అడుగుల లోతు ఉంది. మేము బయలుదేరిన రెండు నిమిషాలకే ఆ బోటు తిరగబడి మునిగిపోయింది. అదృష్టవశాత్తు నేను బ్రతికి బయటపడ్డాను. రెండున్నర సంవత్సరాల నుండి నా వెంట ఉన్న గన్‌మెన్, అతను గజ ఈతగాడు. అతను చిన్నప్పుడు 5 సంవత్సరాల కాలం అదే డ్రయిన్‌లో ఈది చదువుకు వెళ్లేవాడు. ఆర్మీ జవాను, బోటు డ్రైవరు అతను కూడా మంచి ఈతగాడని, గోల్డు మెడల్ కూడా వచ్చిందని ఆర్మీ ఆఫీసరు చెప్పాడు. ఆయన కూడా చనిపోవడం జరిగింది. నాలుగు రోజుల తరువాత వారి శవాలు లభ్యమయ్యాయి. ఈ విధంగా గ్రామాలు తిరిగి సహాయ కార్యక్రమాలు చేస్తే, దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారు. వీరు గ్రామాలకు వెళ్లి చూడడం లేదని ప్రతిపక్షాల వారు అనడం దుర దృష్టకరమని తెలియజేస్తున్నాను. మనం మానవమాత్రులం. ఈ విపత్తు అన్ని చోట్లా ఒకే మారు వచ్చింది. అన్ని చోట్ల ఒకే పర్యాయం అటెండ్ కావడం సాధ్యం కాదు. ఒక్కో ఊరు చూసుకొంటూ వెళుతుంటే, అన్ని ఊళ్లకి ఒకే రోజు వెళ్లకపోవచ్చు, మరునాడు వెళ్ల వచ్చు. దానికి కొన్ని మీడియా వారు, 'మీ గ్రామానికి మీ ఎమ్.ఎల్.ఏ. ఒచ్చారా, అధికారులు వచ్చారా' అని అడిగి తే వారు రాలేదని చెప్పడం జరిగింది. దీన్ని పెద్ద భూతద్దంలో చూపించినట్లు చూపించారు. మేము తరువాత రోజు వెళ్లాము. ఒక తెలుగుదేశం శాసనసభ్యుణ్ణి, కొంత మంది విలేఖరులు మీరు గ్రామాలకు వెళ్లలేదేమని అడిగితే 'నేను అధికారంలో లేను కాబట్టి గ్రామ గ్రామాలకు వెళ్లలేదని' చెప్పాడు. అధికారంలో ఉంటే వెళతాము, లేకపోతే లేదు అన్న ధోరణిలో వారు ఉన్నారని తెలియజేస్తున్నాను.

ఈ రోజు చాలా గ్రామాల్లో అపార నష్టం జరిగింది. దానికి ఎంత చేసినా చాలదు. రైతులు మొదటి పంటకు చాలా పెట్టుబడి పెట్టారు. నెల రోజుల్లో పంట చేతికి అంది వస్తుందన్న ఆశతో ఉండగా, ఈ విపత్తు సంభవించింది. కృష్ణా డెల్టాలో రెండవ పంట వేసుకోడానికి కూడా ముఖ్యమంత్రి గారు అనుమతి ఇచ్చారు. అటువంటి పరిస్థితుల్లో పంట పోవడం, రెండవ పంటకు పెట్టుబడి పెట్టడం , జీవనోపాధి ఇవన్నీ చాలా ఇబ్బందికర పరిస్థితులు. అయినా, శాసనసభ్యులు కానీ, మంత్రులు కానీ అధికారులు కానీ, ముఖ్యమంత్రి గారు కాని అనేక ప్రాంతాలు పర్యటించారు. తక్షణ సహాయం చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకొంటున్నాము. చేనేత కార్మికులకు,సహాయం అందివ్వలేదని సభ్యులు నరేంద్ర గారు చెప్పారు. ప్రతి చేనేత కుటుంబానికి రెండు వేల రూపాయల చొప్పున చెక్కు ఇవ్వడం జరిగింది. 20 కేజీల బియ్యం ఇచ్చాము. ఇళ్లు డ్యామేజ్ అయితే మూడు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇన్ని జరిగినా సభ్యులు ఆ విధంగా అవాస్తవాలు మాట్లాడారు. మేము వారికి ఇవ్వకపోతే వారు ఆందోళన చేసే వారు కాదా అని అడుగుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అన్ని చోట్లా రూ.750 చొప్పున ఇవ్వడం జరుగుతోంది. మా జిల్లాలో బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఇవ్వడం జరుగుతోంది. కృష్ణా డెల్టా లో 13 లక్షల ఎకరాలు దెబ్బతిన్నాయి. ఇక్కడ ఉన్న డ్రెయిన్స్ 150 సంవత్సరాల క్రితం ఏర్పడినవి. ఆ రోజున 13 లక్షల ఎకరాలు సాగులో లేదు. 7 వందల ఎకరాలు సాగు కోసం వాటిని డిజైన్ చేశారు. నేడు సాగు పెరిగింది. నీటి అవసరాలు పెరిగాయి. జనాభా పెరిగింది. మంచినీటి అవసరాలు పెరిగాయి. ఆ పరిస్థితుల్లో దీనిని పూర్తిగా మోడ్రనైజ్ చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. 1990వ సంవత్సరంలో తుఫాను వచ్చినప్పుడు, చెన్నారెడ్డి గారు ప్రపంచ బ్యాంకు నుండి 7 వందల కోట్ల రూపాయల ఋణం తెచ్చి అందులో కొంత వరకు ఈ డ్రెయిన్ వ్యవస్థపై ఖర్చు చేయడం వల్ల అనేక సంవత్సరాలుగా ఇవి పనిచేస్తున్నాయి. గత 9 సంతవ్సరాలుగా అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం డ్రైయిన్ వ్యవస్థను, ఇరిగేషన్ వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్ల, కేటాయింపులు కేటాయించకపోవడం వల్ల డ్రెయిన్ వ్యవస్థ చిన్నాభిన్నమైపోయింది. అవగాహన లేని నీటి సంఘాల వల్ల కూడా డ్రైనేజీ వ్యవస్థ నాశనమైంది. ఎక్కడ బాగు చేయాలి, ఎక్కడ ఏ మేరకు త్రవ్వాలి, ఎంత లెవల్ ఉండాలి అన్న అవగాహన లేకపోవడం వల్ల, అధికారులను నపుంసకులను చేసి, ఈ విధంగా అధ్యక్షులు వారి ఇష్టానుసారంగా చేయడం వల్ల, ఈ రోజు పంట కాలువలు, మురికి కాలువలు అధోగతిపాలై, చివరి భూములకు నీరు అందడం లేదు. వరదలు వస్తే మునిగిపోయే పరిస్థితి డ్రైనేజీవ్యస్థలో ఉంది. నేడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఈ వ్యవస్థను మార్పు చేయాలని నేను సూచిస్తున్నాను. వారి హయాంలో 2003వ సంవత్సరంలో తుఫాను వచ్చినప్పుడు ఎక్కడైనా ఒక్క కేజీ బియ్యం ఇచ్చారేమో కనుక్కోండి. ఇవ్వలేదు. ఇచ్చారేమో ప్రభుత్వ రికార్డులు చూసి చెప్పమనండి. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఏ తుఫానువచ్చినా, రైతులకు, రైతు కూలీలకు అందరికి బియ్యం ఇవ్వడమే కాకుండా పంట నష్టాన్ని కూడా ఇవ్వడం జరిగింది. వారి హయాంలోఎక్కడ తుఫాను సంభవించినా వారు స్పందించలేదు. ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు గారు మా ప్రాంతాలు వచ్చి తిరిగి వెళ్లారు. కనీసం 5 కేజీల బియ్యాన్ని కూడా ప్రభుత్వ పరంగా ప్రకటించలేదు. ఈ రోజు రైతాంగం, కూలీలు నష్ట పోయారు. రైతులు పూర్తిగా కోలుకోలేని పరిస్థితి ఉంది. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై కూడా ఉంది. శిస్తు రెమిషన్ ఇస్తే కొంత వరకు ఊరట కలుగుతుందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గార్ని మేమంతా కూడా అడి గాము. సెంట్రల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కొన్ని జిల్లాల్లో అమలౌతోంది. ఈ వరదలు, తుపానులు వచ్చిన ప్రాంతాల్లో ఎంప్లాయిమెంట్ స్కీమ్ యింప్లిమెంట్ చేయాలంటే, మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు స్టేట్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ జి.ఓ. విడుదల చేశారు. ఈ ఆరు జిల్లాల్లో నష్టపోయిన పేదవారికి, రైతులకు, రైతులకూలీలకు స్టేట్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ

స్కీమ్ ని మన ముఖ్యమంత్రి గారు ప్రకటించి ఈ జిల్లాలను ఆదుకొంటున్నారు. ఇది ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేదు. అలాగే లోన్స్‌ని రీ షెడ్యూల్ చేయాలి. కో-ఆపరేటివ్ బ్యాంకు, కమర్షియల్ బ్యాంకుల లోన్స్‌ని రీ షెడ్యూల్ చేయాలి. అలా చేసినట్లైతే రైతులు రెండవ పంట పండించుకొని నిలబడడం జరుగుతుంది. డ్రెయిన్స్, కెనాల్స్‌ని మోడ్రనైజ్ చేసి, వాటిని సక్రమంగా నేడు ఉన్న వ్యవస్థకు అనుగుణంగా, అధిక వర్షాలకు తట్టుకొనే విధంగా చేస్తే బాగుంటుంది. ఆ రోజు కాటన్ మహానుభావుడునిర్మించినటువంటి డెల్టా. తరువాత కొన్నిసార్లు కొన్ని మార్పులు చేసినా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయకపోవడం వల్ల, సర్కార్ కోస్తా జిల్లాల్లో రెండు సంవత్సరాలకో మారు ఏదో ఒక తుఫాను వచ్చి రైతులను నష్ట పరుస్తోంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీరు ఇవ్వక, పంటలు పండించక, కరువు కాటకాలతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. అటువంటి పరిస్థితులు ముందు ముందు రాకూడదన్న ఉద్దేశ్యంతో పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను కడుతున్నారంటే అతిశయోక్తి కాదు. రాబోయే రోజుల్లో కృష్ణా డెల్టా బాగుండాలని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు తీసుకొన్న నిర్ణయం తప్పకుండా అది యింప్లిమెంట్ అవుతుంది. ఏదేమైనా వీరు వరదలను కూడా రాజకీయం చేస్తున్నారు. ఏదో గబగబా తిరిగి, రైతుల వద్దకు వెళ్లి మీకు ప్రభుత్వ సహాయం అందిందా, మీ దగ్గరకు అధికారులు, నాయకులు వచ్చారా అని భూతద్దంలో చూపించి, ఏదో ప్రభుత్వం సక్రమంగా పని చేయలేదని చెప్పడం అవాస్తవం.

మ. 12.10

ఎందుకంటే ఇది ఒక ఊరికో, మండలానికో, జిల్లాకో సంబంధించింది కాదు. ఆరు జిల్లాలలో ఒకేసారి సంవత్సరానికి సరిపడా వర్షం 100 సెంటీ మీటర్లు పడి, నీరు ఎక్కడకూ వెళ్లడానికి దారి లేక మునిగి పోయిన పరిస్థితి. ప్రభుత్వం ఈ వరదల సందర్భంలో ఎక్కడా సహాయం చేయకపోతే ఈ రోజుకు కూడా కొన్ని పత్రికలలో పెద్ద పెద్ద హెడ్‌లైన్సులో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వార్తలు వచ్చేవి. కానీ ఈ రోజు అలా జరగలేదంటే కారణం మేము వారికి సహాయం అందించడమే. ఈ రోజు రైతులను ఆదుకోవలసిన సమయం వచ్చింది, వారిని తప్పకుండా ఆదుకోవాలని ప్రభుత్వానికి ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతానికి రావడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేసి, కేంద్ర ప్రభుత్వం నుండి శివరాజ్ పాటిల్ గారిని ఆ ప్రాంతాలకు తీసుకు వచ్చారు. వారు మచిలీపట్నం, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటించడం జరిగింది. స్పందించిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎక్కువ సహాయం చేయాలనే ప్రయత్నం చేయడం జరిగింది. రైతులు తమ పంటలను కోల్పోయి చాలా నష్టపోయారు కాబట్టి వారికి ఇచ్చిన లోన్సు విషయంలో లోన్సును రీ షెడ్యూల్ చేయడంలో శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాము.

అదే విధంగా, గత ప్రభుత్వం 9 సంవత్సరాలుగా ఈ విషయంలో నిర్లక్ష్యం వహించడం మూలంగా ఈ రోజు మనం ఈ ఫలితాన్ని చవి చూడటం జరిగింది. కాబట్టి డెల్టాలో ఆధునీకరించాలని, ఇకపై ఇలా జరగకుండా తగు ప్రయత్నాలు చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) : అధ్యక్షా, గోరుచుట్టుపై రోకటి పోటు లాగా ఒకే సంవత్సరంలో మూడు సార్లు వరదలు వచ్చి ప్రజలకు కన్నీళ్లు మిగిల్చిన విషయం మనకు తెలుసు. ఒకసారి వరదలు వచ్చిన తర్వాత సహాయ చర్యలు తీసుకునే లోగా మరోసారి వరదలు రావడం మూలంగా రైతాంగం చాలా నష్ట పోయింది. రైతాంగానికి రెండవ పంట వేసుకునేందుకు సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, వారు ఆ ప్రయత్నం చేస్తూండగానే రెండవ సారి వరదలు రావడం, నోటిదాకా వచ్చిన పంటలు చేతికి

అందకపోవడం మూలంగా రైతులు చాలా నష్టపోయారు. అంతేకాకుండా మూడవ సారి కూడా రాష్ట్రంలో వరదలు అవే ప్రాంతాలలో రావడం జరిగింది. మనం వరద బాధితులకు సహాయం అందించాలని చూస్తున్న తరుణంలో, ఒకసారి సహాయం చేసే దిశలో ఉండగానే మరల మరల వరదలు రావడం జరిగింది. అందుమూలంగా ఇంత వరకూ మనం నదీపరీవాహక ప్రాంతాలలో నష్ట పరిహారం కేవలం రూ. 500 ఇచ్చిన చరిత్ర మనకు ఉంది. కాబట్టి ఈ విషయాన్ని విపత్తుగా పరిగణించి , రైతాంగానికి జరిగిన నష్టాన్ని ఒక వంతు మందమైనా ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

తెలంగాణా జిల్లాల్లో వరద పరిస్థితులను ఈ నాడు మనం చూస్తున్నాము. గోదావరి నదీ పరివాహక ప్రాంతాలలోనే ఎక్కువ వరద నష్టాలను మనం చూస్తున్నాము. 400-500 సంవత్సరాలుగా ఇక్కడ గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం మూలంగా ఈ నాడు వరదలు రావడంతో నదీ పరివాహక ప్రాంతాలు సర్వ నాశనం అవుతున్నాయి. కాబట్టి, నేను ప్రభుత్వానికి చేసే సూచన ఏమంటే , ఈ ప్రాంతాలలోని గొలుసు కట్టు చెరువులక ు మరమ్మత్తులు చేయమని. అలా మరమ్మత్తులు చేయకపోతే ఈ వరద పరిస్థితులలో ఆ ప్రాంతాలలో నష్టం జరగకుండా ఆపలేము. గత 20 - 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతాలలో మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. వాటి మరమ్మత్తులు చేయాలి. అందుకుగాను రూ. 2 వేల కోట్లు కేటాయించవలసిందిగా మేము చెప్పడం జరిగింది. దానిని వెంటనే ధృ వీకరించి వెంటనే ఆ మొత్తాలను ఇచ్చి, కార్యక్రమాలను అమలు చేస్తే వెంటనే వరదలను నివారించే అవకాశం ఉంటుంది.

పెన్‌గంగ, ప్రాణహిత, పెద్ద వాగు లాంటి వాగుల మీద మనం ప్రాజెక్టులు కట్టకపోవడం వల్లనే ఇంత విపత్తు వస్తున్నది. అయితే 1951లో వెల్లోడి గారు ఏదైతే ప్రణాళిక తయారు చేసి ఆ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారో, వాటిని ఇప్పటికీ కంప్లీట్ చేయలేదు. వాటిని కంప్లీట్ చేసినట్లయితే ఈ వరదల నుంచి మనం బయటపడగలమని నేను సూచిస్తున్నాను.

ఈ రోజు వరదల మూలంగా కరీంనగరు పట్టణం నాలుగైదు రోజులు జలదిగ్బంధంలో ఉండిపోవలసి వచ్చింది. మూడుసార్లు వరదలు రావడం జరిగింది. వాగుల నుండి డ్రింకింగ్ వాటర్ కూడా లేక చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. వేలాది గ్రామాలకు మానేరు, గోదావరి నదుల ద్వారా డ్రింకింగ్ వాటర్ అందజేయబడుతోంది. మూడు సార్లు వరదలు రావడం మూలంగా ఆ ప్రాంతాలలో స్తంభాలు కూలిపోయాయి. పైప్ లైన్సు మోటార్సు కొట్టుకుపోయాయి. ఇప్పటికి కూడా ఒక్కొక్క గ్రామానికి రూ.10 లక్షలు, రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వవలసి ఉంది. అయితే కేవలం రూ.50 వేలు, లక్ష మాత్రమే ఇచ్చి, ప్రభుత్వం వారు కంటితుడుపు చర్య చేపట్టారు. పంటలు నాశనమయ్యాయి, డ్రింకింగ్ వాటర్ కూడా లేదు. ఆ ప్రాంతాలలోని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని తమరి ద్వారా వినతి చేస్తున్నాను. రోజుల తరబడి, ఇళ్ల నుంచి బయటకు పోకుండా నీళ్లల్లో ప్రజలు ఉండవలసి వచ్చింది. ప్రజలు సర్వస్వం కోల్పోయారు. ప్రభుత్వం ఇంతవరకూ ఎప్పుడో నిర్ణయించిన ప్రకారం ఇళ్లు కోల్పోయిన వారికి రూ.2 వేలు, కూరగాయలకు రూ.500, బట్టలకు రూ.500 మొత్తం రూ.3 వేలు ఇస్తున్నారు. అది సరిపోదు. ఇప్పుడున్న పరిస్థితులును బట్టి, దానిని ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను.

రైతాంగానికి పంటలు నాశనం కావడం జరిగింది. నీళ్లు నిల్వ ఉండి, పంట చేతికి రాని పరిస్థితి ఉంది. ఎకరానికి పది, పదిహేను బస్తాలు కూడా రాని పరిస్థితి అక్కడ ఉంది. లక్షలాది ఎకరాలలో పంట సర్వనాశనం అయిన పరిస్థితి ఉంది. మనం గతంలో రైతుకు పంట నష్టం వచ్చినపుడు ఏదైతే బీమా చేయాలని అనుకున్నామో అది అమలు చేయకపోతే, రైతాంగానికి ఒక ఎకరం భూమి మీద రూ.10 వేల నుంచి రూ.15 వేలు నష్టం వస్తుంది. కాబట్టి, ఆ ఇన్సూరెన్సు పాలసీని అమలు చేయాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా పంటలు కోల్పోయిన చోట్ల బ్యాంకు రుణాలను రీ షెడ్యూలు చేయాలని, వడ్డీ మాఫీ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ రోజు రైతాంగానికి సంబంధించి, కుంటలు, చెరువులు తెగిపోయి, పంటలు నాశనం అవుతున్న పరిస్థితి ఉంది. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము ద్వారా కోత పడ్డ చోట్ల ఆ గట్లను బాగు చేయాలని కోరుతున్నాను. ఒక ఎకరంలో కూడా ఇప్పటి వరకూ ఈ ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము అమలు కాలేదు. వేలాది ఎకరాలలో ఒక ఎకరానికి లక్ష రూపాయలు ఇచ్చినా, బాగు పడదు. కాబట్టి తక్షణమే ఆ ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మరమ్మత్తులు చేపట్టి, ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీమును అమలు చేయాలని కోరుతున్నాను.

నీళ్లు ఉంటే రెండవ పంట వేసుకునే పరిస్థితి రైతాంగానికి ఉంది. అక్కడ పడ్డ గండ్లను పూడ్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నెలన్నర కాలంలో ప్రాంతంలో ఆ ప్రాంతంలో రెండు మూడు సార్లు గండ్లు పడ్డాయి. ఆ గండ్ల మరమ్మత్తులను చేయాలి. గతంలో కోపరేటివ్ సొసైటీల ద్వారా మొదటిసారి వరదలు వచ్చినపుడు గండ్లకు రింగ్సు వేసుకున్నాము. వారికి ప్రభుత్వం సహాయం చేయలేదు. ఇప్పుడు సహాయం చేయాలని కోరుతున్నాను. స్పెషల్ ఆఫీసర్లను అది చూడటానికి వేయడం జరిగింది. అతను అక్కడికి రాకముందే మరోసారి గండ్లు పడటం జరిగింది. దయచేసి, ప్రభుత్వం వెంటనే మరమ్మత్తు కార్యక్రమాలను చేయాలని, ఇది వరకు చేసిన వాటికి బిల్లు ఇవ్వాలని కోరుతున్నాను.

మా వద్ద ఎస్.ఆర్.ఎస్.పి. కెనాల్ ఉంది. గండ్లు పోయిన సారి పడినపుడు మరమ్మత్తులు చేయలేదు. చేనేత రంగానికి, చేతి వృత్తుల వారికి రూ.100 కోట్ల నష్టం వచ్చింది. నష్టం మొత్తాన్ని రూ.1500 కోట్లుగా అంచనా వేశాము. కాబట్టి ప్రభుత్వం – వారికి 20 కేజీల బియ్యం ఇచ్చే, 5 లీటర్ల కిరోసిన్ ఇచ్చే కాకుండా సరైన విధంగా తప్పకుండా సహాయం చేయాలని కోరుతున్నాను. ఈ వరదల మూలంగా అక్కడ రైతులు అన్నమో రామచంద్రా అనే పరిస్థితులలో ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. మళ్లీ వరదలు రావడం మూలంగా వారికి నోటి దాకా వచ్చిన పంట నాశనమైపోయింది. కాబట్టి ప్రభుత్వం మళ్లీ వారికి లోన్సు ఇచ్చి, చేతి వృత్తుల వారిని, రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

మరమగ్గాలు, ఇతర సామాగ్రిని ఇవ్వాలని, వరదలలో నష్టపోయిన వారికి ప్రభుత్వం సహాయం ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

చివరగా, నేనొక విషయం చెబుతున్నాను. దీర్ఘకాలికంగా మనం ప్రణాళికలు రచించుకోకపోతే, ఇప్పుడు వచ్చిన వరద పరిస్థితులలో మళ్లీ ఇదే పరిస్థితి దాపురిస్తుంది. తెలంగాణా ప్రాంతంలో గొలుసుకట్టు చెరువులు ఎలా ఉన్నాయంటే, ఒక చెరువుకు గండి పడితే, బలహీనపడి, మరో చెరువు వద్ద గండి పడే అవకాశం ఉంది. ఎక్కడైతే ఇది మొదలవుతోందో, ఎక్కడ ఎండ్ అవుతోందో గమనించి, దానిని మొత్తం ఒక యూనిట్‌గా తీసుకుని మరమ్మత్తులు చేస్తేనే ఈ గొలుసుకట్టు చెరువుల ప్రాంతంలో పరిస్థితులు బాగుంటాయి. ఆ విధంగా

తెలంగాణా ప్రాంతంలో తప్పకుండా ప్రభుత్వం మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో మనకు ప్రాజెక్టుల కోసం ప్రణాళికలకు తక్షణమే క్లియరెన్సు ఇచ్చి, అమలు చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. నేను విమర్శ చేయడం కాదు. ఈ ప్రాంతంలో వరదల ద్వారా ఎంత నష్టం జరిగిందో ఏ రేషియోలో ప్రభుత్వం సహాయం చేయాలో అది చేయలేదు. ఆ విధంగా రేషియోను నిర్ణయించిన ప్రకారం కాకుండా తక్షణమే ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించుకుని మనం ముందుకు పోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

మ.12.20

శ్రీ డి.మల్లిఖార్జునరావు (రేపల్లె): అధ్యక్షా, నమస్కారం, మొన్న వచ్చినటువంటి తుఫానువల్ల మా గుంటూరు జిల్లాలో కూచినపూడి, బాపట్ల, రేపల్లె, దుగ్గిరాల నియోజకవర్గాలలో అపారమైన నష్టం జరిగింది. రైతులే కాకుండా చేనేత కార్మికులు అనేకమంది నష్టపోయారు. ఈ అకాల వర్షాలవల్ల నాలుగు రోజుల పాటు 700 మిల్లీమీటర్లు వర్షం పడితే అక్కడ వుండే కాలవల్లో నీరు పోక చాలా ఇబ్బంది అయినది. ఇంతకుముందు మాట్లాడిన నరేంద్రగారు చెబుతున్నారు సహాయ చర్యలు ఏమి లేవని అది లేదు, ఇది లేదని,ఆయన చూశారో లేదో తెలియదు కాని రేపల్లెలో నిర్వాశితులకు ఇళ్లలోకి నీళ్లు పోయి వంట చేసుకోడానికి వీలులేకపోతే 10, 15 వేల మందికి ప్రతి రోజు వంట వండించడానికి ప్రభుత్వం తగిన సహాయం చేసింది. ప్రతిపక్షం వాళ్లు ఎంతసేపు విమర్శానా దృష్టి తప్ప కళ్లతో చూసి వాస్తవం చెప్పలేని దృక్పధంతో మాట్లాడుతున్నారు. వారు వచ్చి ఒకసారి చూసి ఆపన్నులను అడిగితే ప్రభుత్వం ఏమి సహాయం చేసిందో, సహాయం చేయలేదో చెబుతారు.

(శ్రీ డి.నరేంద్ర కుమార్ నుంచి అంతరాయం)

పనిచేసిన వాళ్లు వంద మంది వుంటే, పనిచేయని వాళ్ల చేత పనిచేయించడానికి ఆగ్రహం చూపించాము. ముఖ్యమంత్రిగారు , కేంద్ర మంత్రిగారు , రేపల్లె నియోజకవర్గానికి 2 సార్లు వచ్చారు. వారు వచ్చి వెళ్లిన దగ్గర నుంచి బాధితులు అందరికి కూడా 20 కిలో బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ ఇచ్చారు. నరేంద్రగారు కార్డులు, అవి, ఇవి తీసుకొని ఇచ్చారని చెబుతున్నారు. కార్డులతో సంబంధం లేకుండా ఇచ్చారు. వాళ్లకి కనుచూపు వుందో లేదో ఒకసారి చూస్తే ఏ మండలానికి ఎన్ని కార్డులు ఉన్నాయి, ఎంత రైస్ ఇచ్చారో ఒకసారి వెరిఫై చేసుకుంటే తెలుస్తుంది. రైతులు పడిన కష్టాలు చాలా ఉన్నాయి మేము కాదనడంలేదు. ఇంకా ఎన్నో విమర్శలు చేశారు, ఆయన కూడా రైతే, విత్తనాలు లేవు, అది, ఇది అని చెబుతున్నారు. వ్యవసాయ శాఖ కమీషనర్ పూనం మాలకొండయ్యగారు వచ్చి చూశారు, ఆ ఏరియా రైతులు అందరితో మాట్లాడారు. వ్యవసాయశాఖ మంత్రిగారు వచ్చి చూశారు. రైతులు ఏ రకంగా నష్టపోయారో ఆ రకంగా తక్షణమే స్పందించి, ఇది ఏదో ఆయన చేనుకు సరిపోయేటట్టు 10 కిలోలో వంద కిలోలో కాకుండా కొన్ని వేల టన్నులు విత్తనాలు తీసుకొచ్చి మండలాల్లో పెట్టి ఆ రకంగా రైతులకు సహాయం చేశారు. కాని కొన్నిటికి రూల్సు ఉన్నాయి విత్తనాలు వృధా కాకూడదు అనే ఉద్దేశ్యంతో కొన్ని డాక్యుమెంట్సు అడిగిన మాట వాస్తవం . రైతుకు సహాయపడే విధంగా చేయమని కూడా మేము చెప్పాము.

( శ్రీ డి.నరేంద్ర కుమార్ నుంచి అంతరాయం)

మేము చెప్పింది వినండి తరువాత మాట్లాడుదురు గాని మీకు అనుమానాలు వుంటే తరువాత మాట్లాడండి, మీరు పరిపాలించిన 20 సంవత్సరాల కాలంలో చాలా వర్షాలు వచ్చాయి, మీరు ఎకరానికి 350 రూపాయలు ఇచ్చారు, మా ప్రభుత్వ హయాంలో ఎకరానికి 750 రూపాయలు ఇస్తూవుంటే మీ కళ్లు కనబడకుండా మీరు ఆ

రకంగా మాట్లాడుతున్నారు. ఇవాళ మా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు విత్తనాలు ఇస్తున్నారు. మీ ప్రభుత్వ కాలంలో 3 వేల ఎకరాలకు మీరు విత్తనాలు ఇవ్వలేకపోయారు. మా నియోజకవర్గంలో ఈ రోజు 70 వేల ఎకరాలకు 750 రూపాయలు చొప్పున రైతులందరికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మండలానికి కోటి రూపాయల విలువగల మొక్కజొన్న, మినుములు విత్తానాలు తీసుకొచ్చి రైతులకు అందచేయడానికి సిద్దంగా ఉన్నారు. ఆ రకంగా ప్రభుత్వం చేస్తున్నా మీకు కనపడకుండా, వాస్తవ దృక్పథం లేకుండా ఎంతసేపు మాట్లాడినా సరిపోతుందా? మీ హాయాంలో ఇళ్లు నష్టపోతే ఎంత ఇచ్చారో ఒకసారి చెప్పండి, మీ హాయాంలో 250 నుంచి 500 రూపాయలు దాకా ఇచ్చారు. మా ప్రభుత్వ హయాంలో 3 వేల రూపాయలు ఇచ్చాము. డా.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో తప్ప ఇంతమటుకు ఏ ప్రభుత్వం సహాయ చర్యలు చేయలేకపోయారు. పాక్షికంగా దెబ్బతిన్న దానికి 2,200 రూపాయలు ఇచ్చారు, ఇంతకుముందు ఏ ప్రభుత్వం కూడా 500 రూపాయలకు మించి ఇవ్వలేదు. ఒక్క డా. చెన్నారెడ్డి కాలంలో తప్ప మీ 9 సంవత్సరాల పరిపాలన కాలంలో గుంటూరు జిల్లాలో ఫలానా డ్రైన్‌కి కోటి రూపాయలు ఇచ్చామని చెప్పండి. డా. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మా ఏరియాలో బట్టిప్రోల్ మెయిన్ డ్రయిన్‌కి కోటి రూపాయలు ఖర్చు పెట్టి తవ్వారు, ఆర్ఎన్ డ్రయిన్‌కి 7 కోట్ల రూపాయలు ఖర్చుకాగల డెవలప్‌మెంటు అన్నిటికి ఇచ్చారు. పనులు మొదలు పెట్టి చేయబోతున్నారు. మీ ప్రభుత్వ అశ్రద్ధ కారణంవల్లనే ఈ రోజు రైతు నష్టపోయినాడు ఆ మాట కూడా ఒప్పుకోలేకపోతున్నారు. ఎన్నో కార్యక్రమాలు మీవల్ల కానివి డా. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం చేస్తూవుంటే దానిని చూడలేకుండా ఉన్నారు. రైతులకు నష్టం జరిగింది నష్టం జరగలేదని అనడం లేదు. వాణిజ్య పంటలు అనేకం ఉన్నాయి అవి కూడా నష్టపోయినా మీరు రైతులకు ఏ రకంగా సహాయం చేశారో చెప్పండి. ఈ రోజు జలయజ్ఞానికి వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మొన్న ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చినప్పుడు 5 వేల కోట్ల రూపాయలతో కాలువలను ఆధునీకరిస్తామని మళ్లీ ఇట్లాంటివి లేకుండా చూస్తామని చెప్పారు. చేనేత కార్మికులకు మా నియోజకవర్గంలో 2700 మగ్గాలకు వెయ్యి రూపాయలు చొప్పున సహాయం చేయడం జరిగింది. మున్సిపల్ శాఖ మంత్రిగారు తుఫాను వల్ల దెబ్బతిన్న మా మున్సిపాలిటికి 65 లక్షల రూపాయలు రిలీజ్ చేశారు. మీ ప్రభుత్వ కాలంలో మున్సిపాలిటీసుకు ఎంత డబ్బు ఇచ్చారో చెప్పండి. రెవిన్యూశాఖ మంత్రిగారు ఆ రోజు నేను నీళ్లలోవుంటే, ఎక్కడ ఉన్నారు మల్లిఖార్జున్ అని ఫోన్‌చేసి అడిగితే ఫలానాచోట చూస్తున్నాము అంటే ఎట్లా ఉన్నాయని అడుగుతూ అప్పటికప్పుడు ఆ ఏరియా అంతా కూడా మునిగిపోయినట్లు రాసి వాళ్లందరికి సహాయం చేయండని చెప్పినారు. ఎక్కడైతే ఆపన్నులు ఉన్నారో వాళ్లను వెంటనే ప్రభుత్వ షెల్టర్లో చేర్పించాము, వారం రోజుల తరువాత కూడా భోజనం ఏర్పాటు చేసినాము ఆ ఘనత ఈ ప్రభుత్వానికి వున్నది. చేనేత కార్మికులకు మీ ప్రభుత్వ కాలంలో 100 మందికి కూడా సహాయం చేయలేకపోయారు. మీరు ప్రభుత్వాన్ని విమర్శించారు, మీరు రైతులకు కావలసింది అడగలేదు కనుకనే సమాధానం చెబుతున్నాను. రైతులకు ఏమి కావలసింది ప్రభుత్వాన్ని అడగడం చేతకాలేదు. మీరు ఎంత సేపటికి వాస్తవ దృక్పథం మర్చి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. మీ ప్రభుత్వ కాలంలో ఏమి సహాయం చేయలేకపోయారని మేము చెబుతున్నాము. ఈరోజు రైతులు చాలా బాధలో ఉన్నారు, మిమ్ములను విమర్శించడం కాదు. రైతులు చాలా నష్టపోయి ఉన్నారు. గతంలో డిజైన్ చేసిన డ్రయిన్‌లు అన్ని కూడా 350 సెంటీ మీటర్లు వర్షం పడితే నీరు పోయేవిగా చేశారు. ఈ రోజు 700 నుంచి 1000 సెంటీ మీటర్లు వర్షం పడితే దానికి తగ్గట్లుగా కాలువలను ఆధునీకరించి, పంటల భీమా పథకం వర్తింప చేసి రైతుల ప్రయోజనాలు కాపాడాలని గౌరవ మంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు): అధ్యక్షా, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఓగ్నీ తుఫాను చాలా బీభత్సంగా వచ్చింది. నిజంగా ఇంతకు ముందు చూశాము, మీరు చూసే వుంటారు, కోస్తా ప్రాంతంలో అంతకుముందు వచ్చిన వాటి కంటే చాలా భయంకరంగా వచ్చింది. ఇంతకుముందు ఎప్పుడు జరగనంత నష్టం పంటలకు జరిగింది. ముఖ్యంగా చెప్పాలంటే పైరు బాగా పండి నోటి దగ్గరకు వచ్చింది కూడా అంద కుండా పోయింది. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పంట నష్టం చాలా విపరీతంగా జరిగింది. అదే విధంగా ఇళ్లు పడిపోయాయి.

మ.12.30

సహాయ శిబిరాలను ఏర్పాటుచేశామని అంటున్నారు, మంచిదే. ఆ సహాయ శిబిరాలు ఎక్కువ రోజులు కూడా జరిగాయి, అంతవరకు బాగానే ఉన్నది. కాని వాటి విషయమై ఇప్పుడు తగాదాలు వస్తున్నాయి. ఆ సహాయ శిబిరాలలో కూరలకు, నూనె ఖర్చుకు డబ్బు ఇవ్వలేదు. బియ్యం ఉన్నాయి కాబట్టి ఆ బియ్యాన్ని ఇవ్వమంటే ఇచ్చారు. గ్రామ సర్పంచ్‌లు, ఇతర పెద్దలు డబ్బు సమకూర్చి వండిపెడితే తిన్నారు కాని ఇంతవరకు వారు ఖర్చుచేసిన డబ్బు తిరిగి ఇవ్వలేదు. లిస్ట్ ఇవ్వండి, బిల్లు ఇవ్వండి, మేము ఇస్తామని అంటున్నారు. శిబిరాలలో ఇప్పటివరకు కూర ఖర్చులకు ఇచ్చిన పాపాన పోలేదు. వారు ఇప్పుడు ఎమ్.ఆర్.ఓ. ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ధర్నాలు చేస్తున్నారు. మీరు ఇచ్చిన హామీ మేరకే వారు ఆవిధంగా ఖర్చుచేశారు. వారికి చెల్లించవలసినది చెల్లించాలి.

ఈ ప్రమాదానికి ఒక్క ప్రకృతే కారణం అనటానికి వీలులేదు. ప్రకృతి కొంతవరకు మాత్రమే కారణం. నాలుగైదు రోజులవరకు ఒక గ్రామంనుండి ఇంకొక గ్రామానికి సంబంధం లేకుండా నీరు నిలబడినది. పడవలమీద ఆ గ్రామాలకు పోవలసి వచ్చినది. పెద్దపెద్ద డ్రెయిన్స్ ఉన్నాయి. వాటి పరీవాహక ప్రాంతంలోనే ఎక్కువగా నష్టం జరిగింది. ఈ డ్రెయిన్స్‌కు ఇప్పటివరకు మరమ్మత్తులు జరగలేదు. 10 సంవత్సరాలనుండి ఈ డ్రెయిన్స్‌కు మరమ్మత్తులు జరగలేదు. గుర్రపుడెక్క ఆకు పెరిగిన మూలంగా చివరకు పంటకాలువలకు కూడా నీరు ప్రవహించే అవకాశం లేకుండా ఉన్నది. గత 10 సంవత్సరాలనుండి ఉన్న ప్రభుత్వాలు వాటికి మరమ్మత్తులు చేయకపోవటమే ఈ పరిస్థితికి కారణం. గుర్రపుడెక్క ఆకు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండటం కూడా ఒక కారణము. దీనిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. బాధిత కుటుంబాలకు 20 కిలోల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ ఇచ్చామని చెబుతున్నారు. ఏవిధంగా మీరు ఎన్యూమరేట్ చేశారని అడుగుతున్నాను. ఒక ప్రమాదం లేక ఆపద వచ్చినప్పుడు అవి కార్డు ఉన్నవారికీ వస్తాయి, కార్డు లేనివారికి కూడా వస్తాయి. వైట్ కార్డ్ ఉన్నవారికీ అదే ఆపద, పింక్ కార్డ్ ఉన్నవారికీ అదే ఆపద వస్తుంది. ఇటువంటి ఆపదలు వచ్చినప్పుడు కార్డుల తేడా చూపిస్తూ కొంతమంది ఇచ్చి కొంతమందికి ఇవ్వకుండా వివక్షత చూపించటం ప్రభుత్వానికి తగదు. కనుక పింక్ కార్డ్ ఉన్నవారికి కూడా మిగతావారివలే సహాయం అందచేయాలి. వారికి కూడా 20 కిలోల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ అందచేయాలి. అధికారులవద్ద లిస్ట్‌లు ఉన్నాయి. ప్రజలవద్ద కార్డ్‌లు ఎందుకు లేవు? ఇప్పటికి కూడా కొన్నిచోట్ల అర్హులైన వారికి కార్డ్‌లు పూర్తిగా ఇవ్వలేదు. ఇస్తూఇస్తూ ఆగిపోయారు. ఫోటోలు తీసేవారు రాలేదని, లెక్కలు వ్రాసేవారు రాలేదనే వివిధ కారణాలతో కార్డ్‌ల జారీ కార్యక్రమం ఆగిపోయింది. నిజంగా వారికి కూడా కార్డ్‌లు ఇచ్చి ఉంటే వారు కూడా అర్హులు అయి ఉండేవారే. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచనచేసి కార్డ్‌లు ఉన్నవారు, లేనివారని కాకుండా అర్హులైన వారందరికీ సహాయం అందించవలసిన అవసరం ఉన్నది.

పూర్తిగా ఇళ్లు పడిపోయినవారికి అందించే సహాయం కూడా అటువంటిదే. ఏ పద్ధతి ప్రకారం పూర్తిగా పడిపోయిన ఇళ్ల లెక్కలు తీయమన్నారో అర్థంకావటంలేదు. కప్పు కూలిన ఇళ్లు పూర్తిగా కూలిన ఇళ్లని అనుకుంటే పొరపాటు. రెండు గోడలో లేక ఒక గోడో ఉంటుంది. అటువంటివి పూర్తిగా పడిపోలేదని అధికారులు వ్రాసుకుని పోయారు. వారికి ఆ ఇళ్లు ఎందుకూ ఉపయోగపడదు. కూలిపోయిన ఇళ్లు చాలా ఉన్నాయి. అటువంటివారికి రూ.2,000 ఇస్తామని అంటున్నారు. ఆ రూ.2,000 ఎన్యూమరేషన్ పూర్తి అయినవారికి కూడా ఇవ్వలేదు. బ్యాంక్ ఎకౌంట్‌లో జీరో బ్యాలెన్స్‌తో ఎకౌంట్ పెడితే వేస్తామని అంటున్నారు. ఆ రూ.2,000 ఏ మూలకూ సరిపోవు. తాటాకులు కొనుక్కుని గుడిసె వేసుకోవాలంటే, వాసం కొనుక్కోవాలంటే ఆ మొత్తం ఏవిధంగా సరిపోతుంది? కనీసం రూ.5,000 అయినా ప్రభుత్వం తరపున సహాయం అందిస్తే తప్ప వారు తెప్పరిల్లే పరిస్థితి లేదు. పాక్షికంగా పడిపోయిన ఇంటికి రూ.1,200 అని అంటున్నారు. ఇదేదో అర్థంకావటంలేదు. చుట్టూ నీరు నిలిచిపోయిన ఇళ్లకు కూడా రూ.5,000 ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అధికారులు వచ్చిన వెళ్లిన తరువాత నీటికి నాని గోడలు కూలిపోతున్నాయి. వారు కూడా ఇళ్లు లేనివారుగా తయారవుతున్నారు. అటువంటివారికి కూడా ఇవ్వాలి. ఇళ్లు పడిపోయినవారికి, బాగా దెబ్బతిన్నవారికి ఐ.ఎ.వై. క్రింద ఇళ్లు మంజూరుచేయవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా చేసినట్లయితే వారు ఎక్కడో ఒకచోట ఉద్యోగం చూసుకుని జీవితం వెళ్లదీసుకుంటారు.

రైతాంగం బాగా దెబ్బతిన్నదని అందరూ చెబుతున్నారు. కాని వారికి అందిచ్చిన సహాయం ఏమిటి? ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఊరూరూ తిరిగాము. రూ.750 ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తామని చెప్పారు. అంతకుముందు రూ.500 ఇచ్చారు, దానికి రూ.250 పెంచి మొత్తం రూ.750 ఇన్‌పుట్ సబ్సిడి క్రింద ఇస్తామని చెప్పారు. ఆ రూ.750 పైరు వేసుకోవటానికి, కూలీలకు కూడా సరిపోదు. ఏ డబ్బు పెట్టి వారు వ్యవసాయం చేసుకోగలరు? రూ.750 ఇన్‌పుట్ సబ్సిడితో సరిపోదు. ఈ సహాయాన్ని ఇంకా పెంచవలసిన అవసరం ఉన్నది. పంటలకు ఇంత పెద్దయెత్తున నష్టం జరిగినప్పుడు ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రత్యామ్నాయ పథకం ఉన్నదా? ఏయే ప్రాంతాల్లో ఏయే పంటలు వేద్దామనే ఆలోచన మనకు ఉన్నదా? అటువంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవటానికి, విత్తన సరఫరా చేసుకోవటానికి ప్రభుత్వంవద్ద ప్లాన్ ఏమైనా ఉన్నదా? ఇప్పటివరకు అటువంటి ప్రత్యామ్నాయ పంటల పథకం అనేదే లేదు. 50% రేట్లకే విత్తనాలు ఇస్తామని చెబుతున్నారు. ఏ ప్రాంతంలో ఏయే పంటలు వేసుకోవాలనే విషయంలో రైతాంగానికి, వ్యవసాయ అధికారులకు మధ్య సమన్వయం ఉండేట్లు చూడాలి. సకాలంలో ఈ విత్తనాలను సరఫరాచేయాలి. గత ఆగస్ట్‌లో వచ్చిన వర్షాలలో పంట నష్టపోయినవారికి చేస్తామన్న సహాయమే ఇప్పటివరకు అందలేదు. భద్రాచలం ఏరియాలో గత ఆగస్ట్‌లో కురిసిన వర్షాలవలన నష్టపోయిన రైతాంగానికి ఈరోజువరకు విత్తనాలు సరఫరాచేయని పరిస్థితి నెలకొని ఉన్నది. మన అనుభవాలు ఆవిధంగా ఉన్నాయి. ఇప్పుడు కూడా విత్తనాలు ఇస్తామంటే రైతాంగం నమ్మి ఏవిధంగా ప్రభుత్వంపై ఆధారపడతారో తెలియని పరిస్థితి నెలకొని ఉన్నది. ఇచ్చే విత్తనాలు సకాలంలో ఇస్తే తప్ప అవి వ్యవసాయానికి ఉపయోగపడవు. కనుక విత్తనాలను సకాలంలో సరఫరాచేయాలి.

క్రాప్ ఇన్సూరెన్స్ అన్నారు. ఇందులో ఉన్న చిక్కులు మనందరకు తెలుసు. ఆ చిక్కులను తొలగించే ప్రయత్నం మీరు చేశారా? గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని క్రాప్ ఇన్సూరెన్స్‌ను అమలుచేయటానికి ప్రయత్నం చేయాలి. ఇది కేంద్రప్రభుత్వం చూడవలసిన విషయం. అందువలన ఈ క్రాప్ ఇన్సూరెన్స్ నిబంధనలను సడలించటానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకునేట్లు చేయాలి. ఒక్క వరిపంట మాత్రమే కాదు పసుపు, చెరకు వంటి ఇతర పంటలన్నీ

నాశనమైపోయాయి. వీటికి కావలసిన సహాయం ప్రభుత్వం ఇవ్వలేదు. క్రాప్ ఇన్సూరెన్స్ వీరందరికీ అందేట్లు చూడవలసిన అవసరం ఉన్నది.

రైతాంగం కోలుకోలేనట్లు ఈనాడు విపత్తు వచ్చి పడింది. కనుక వెంటనే ప్రభుత్వం పంట ఋణాలను రద్దుచేయాలి. ఋణాలను అట్లానేపెట్టి రీషెడ్యూల్ చేస్తామని లెక్కలు వ్రాసుకుంటే సరిపోదు. ఆపదలో ఉన్న రైతాంగానికి సహాయం చేయదలచుకుంటే వారు తీసుకున్న పంట ఋణాలను రద్దుచేయాలి, క్రొత్త ఋణాలను ఇవ్వాలి. ఇన్‌పుట్స్ అన్నీ సబ్సిడీపైన ఇవ్వండి. అప్పుడే రైతాంగం కోలుకునే పరిస్థితి వస్తుంది.
మ.12.40

అంతేకాదు అధ్యక్షా చనిపోయిన వారికి అపద్బందు పథకం క్రింద రు. 50 వేలు, ఇంకొక రూపంలో రు. 50 వేల చొప్పున మొత్తం లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా చెలిస్తున్నట్లు ఈ నోట్‌లో పొందుపరిచారు. కాని ఈ ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన మాట నిజమే అయితే ఎవరికిచ్చారో, ఎంతమంది కిచ్చారో తెలియజేయాల్సిన అవసరముంది. అసలు మీ దగ్గర చనిపోయిన వారి యొక్క పేర్లను నమోదు చేస్తున్నారా లేదా చెప్పాలని కోరుతున్నాను. నా నియోజకవర్గం నిడుమోలులో మూడు మండలాలుండగా అందులో మొత్తం 14 మంది చనిపోయారు. మరి ఆ 14 మందికి గవర్నమెంటు పరంగా లక్ష రూపాయలు చెల్లించే విధంగా లెక్కలు వేశారా? వారి పేర్లు నమోదు చేశారా? అలా ఇవ్వాలంటే పోస్ట్‌మార్టం చేయాలంటున్నారు. ఇలా నిబంధన పెట్టటంలో అర్థం ఉండాలి. నాలుగైదు రోజుల పాటు మొత్తం కుటుంబం నీళ్లలోనే వుంటే శవాలను ఎట్లా పోస్ట్‌మార్టం చేస్తారు? పోస్ట్‌మార్టం చేయటానికి శవాలను ఈ ఊరి నుంచి ఆ ఊరికి తీసుకుపోవటానికి వ్యవధి కాని, తగిన ట్రాన్స్‌పోర్టేషన్ కాని లేని పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసినా ఆ గ్రామానికి పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ కాని మరొకరు కాని లేదా ఎం ఆర్ఒ కాని వచ్చేదానికి వీలు లేని పరిస్థితుల్లో శవాలకు పోస్ట్‌మార్టం అంటే అది ఎట్లా సాధ్యం అవుతుంది. ఆ ఊరిలో పోస్ట్‌మార్టం సౌకర్యం ఉండదు. ఎక్కడో ఉంటుంది. అక్కడికి మనుషులే పోలేని పరిస్థితులలో మృతదేహాలను ఎట్లా తీసుకుపోవాలో అర్థం కాదు. అందువల్ల ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచన చేసి ఇలాంటి తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు చనిపోయిన పేద కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ఈ నిబంధన పెడితే అది ఎవరికి ఉపయోగం ఉండదు. అందువల్ల ఈ పోస్ట్‌మార్టం నిబంధన తీసివెయ్యండి. ఆ విధంగా మా నియోజకవర్గంలో చనిపోయిన 14 మందికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించే ప్రయత్నం చెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఇంతకు ముందే చెప్పాను. డ్రెయిన్స్ అన్నీ కూడా పూడికతో నిండిపోయి ఉన్నాయి. ఈనాడున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ డ్రెయిన్స్ ఉపయోగపడే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడికి వచ్చినప్పుడు ప్రకటించారు. ఇంతకు ముందు శాసనసభలో కూడా ప్రకటించి ఉన్నారు. 5 వేల కోట్ల రూపాయలతో కృష్ణా డెల్టాను ఆధునీకరిస్తానని చెప్పారు. ఇది ఎప్పటికి అవుతుంది? ఎట్లా సాధ్యం అవుతుంది? ఇది చేయడానికి చాలా కార్యక్రమాలు జరగాలి.వాటికి సంబంధించిన లెక్కలు తియ్యాలి, అంచనాలు తయారు చెయ్యాలి. ఈలోపల ప్రస్తుతం ఉన్న డ్రెయిన్స్‌ను ఏమి చెయ్యాలి? ఇది మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. అందువల్ల ఈ డ్రెయిన్స్ మరమ్మత్తులు, పంట కాలువలకు మరమ్మత్తులు అనేవి రేపు మార్చి నాటికి పూర్తి చేసుకోగలగాలి. మార్చి లోపల పూర్తి చేస్తే తప్ప ఆ తరువాత సంవత్సరంలో వచ్చే పరిస్థితులను, ప్రమాదాలను తట్టుకోవడానికి వీలు ఉంటుంది. ఆ పనులు చేయకుండా ఉంటే మళ్లీ వచ్చే సంవత్సరంలో ఇటువంటి పరిస్థితే వస్తుంది. ఇటువంటి ప్రమాదమే జరుగుతుంది. కాబట్టి, మీరు ముందుగానే మేల్కొని ఇప్పుడే చేయవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Panel Speaker Sir, the Statement given by the Minister for Revenue is in English and also in Telugu but not in Urdu. I request the Hon'ble Chairman to direct the Government to please issue Statements of all the Ministers in Urdu language so that our Members can read.

CHAIRMAN : We will try to arrange.

శ్రీ షేక్ నాసర్‌వలీ (విజయవాడ-పశ్చిమ): అధ్యక్షా, గత అక్టోబర్, నవంబర్ మాసాలలో వచ్చిన ఓగ్ని తుఫాను లాంటిది కాని, ఇంత వర్ష బీభత్సం కాని గత వంద సంవత్సరాలలో ఎన్నడూ రాలేదని చెబుతున్నారు. ఈరోజు ముఖ్యంగా రైతాంగానికి పొలాలు పంట మీద ఉన్న పరిస్థితులలో ఈ తుఫాను వచ్చి అనేక లక్షల ఎకరాలను నీట ముంచి పంట చేతికి రాకుండా ఈ పరిస్థితి దాపురించింది. అటువంటి పరిస్థితులలో రైతాంగం యొక్క పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరముంది. ఈరోజు కృష్ణా జిల్లాలో సుమారు పది లక్షల ఎకరాల పైచిలుకు వరదల్లో మునిగిపోవటం వల్ల వరి, చెరకు, పసుపు మరియు ఇతర కూరగాయల పంటలన్నీ కూడా నాశనమైన పరిస్థితి ఉంది. దానికి తోడు అనేక గ్రామాలు నీట మునిగి పోయాయి. అయితే అనేక సేవాబృందాలను పంపించామని చెబుతున్నారు. ఈ గ్రామాలలో కనీసం పదిరోజుల పాటు ఎవరూ కూడా నడిచే పరిస్థితి లేకుండా పడవలలో తిరిగే పరిస్థితి దాపురించింది. కాబట్టి ఈ పది రోజులు వారికి ఎలాంటి సహాయం అందలేదు. దాదాపు పది, పదిహేను రోజుల తరువాతనే అధికారులు కాని ఇతర సేవా బృందాలు కాని వారికి సహాయం అందించే పరిస్థితి వచ్చింది. వీటిని ముఖ్యంగా గమనించవలసిన అవసరం ఉంది. కృష్ణా జిల్లాలోని దివి తాలుకాలో మంగళాపురం, లక్ష్మీపురం, మాజేరు, కాజ, చినముత్తేవి, పెదముత్తేవి అలాగే ఘంటసాల, శాలిపేట, నారాయణనగర్ ప్రాంతాలలో చేనేతవృత్తి వారు, కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారు. వీరు చేతి మగ్గాలతో, జీవనం కొనసాగిస్తున్నారు. వారు నేసుకునే మగ్గం గుంటల్లోకి నీరు చేరి నెల రోజులపాటు పనిలేకుండా పోయింది.దాని వల్ల వాళ్లు ఎంతో నష్టానికి గురయ్యారు. అలాగేవారు నేసుకునే మగ్గాల మీద ఉన్న నూలు ఒకొక్క మగ్గానికి మూడు, నాలుగు పడుగులుంటాయి. ఆ పడుగలన్నీ కూడా నాశనం అయిపోయాయి. ఈ విధంగా వీవర్స్‌కి ఎంతో నష్టం జరిగింది. అలాంటి పరిస్థితిలో వారికి రెండు వేల రూపాయలు పరిహారంగా ఇవ్వటం అనేది ఏ మాత్రం సరిపోదు. కనీసం అయిదు వేల రూపాయలైనా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు ఈ గ్రామాలలో మొత్తం పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు, వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వారి తాటాకు గుడిసెలన్నీ నేల మట్టం అయ్యాయి. అలాగే వారికున్న పూరిళ్లు కూలిపోయాయి. అవి పాక్షికంగానా లేక మొత్తంగానే అనే దానితో నిమిత్తం లేకుండా నష్టపరిహారం చెల్లించాలి. ఎందుకంటే మొదట పాక్షికంగా కూలిపోయాయని నష్టపరిహారం ఇచ్చినా రెండు, మూడు రోజుల తరువాత అవి చెమ్మతో మొత్తం కూలిపోయాయి. ఆ విధంగా ఇళ్లు, గుడిసెలు కూలిపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించడంతోబాటు ఇందిరమ్మ పథకం క్రింద పక్కా గృహాలను నిర్మించి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈరోజు ఇంత పెద్ద ఎత్తున ఉప్పెన వచ్చిందంటేదానికి కారణం పంట కాలువలు కాని, మురికి కాలువలు కాని రిపేర్స్ చేయనందువల్ల జరిగింది. వాటిని రిపేర్స్ చేయించి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. గత పది సంవత్సరాల నుండి ఈ డ్రెయిన్స్ అన్నీ కూడా పూడిపోయి గుర్రపుడెక్కతో నిండిపోయాయి. దానివల్ల కాలువల్లోని నీరు ఎగదన్ని ప్రవహించే పరిస్థితి వచ్చింది. ఈ గుర్రపుడెక్క కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రెయిన్స్‌కు, కల్వర్ట్స్‌కు రిపేర్స్ చేయని కారణంగా ఈరోజు ఇంత పెద్ద ఎత్తున ఇన్ని లక్షల ఎకరాలలో పంటనష్టం జరిగింది. ఇలాంటి ఊహించని పరిస్థితులనుండి రైతులను ఆదుకోవటానికి ముఖ్యంగా రైతాంగానికి పంటల బీమా పథకాన్ని అమలుచేయవలసిన అవసరం ఉంది. ఈరోజు వరి పంట ఒక ఎకరం సాగు చెయ్యాలంటే దాదాపు రు. 7000 /- నుండి రు. 9,000 /- వరకూఖర్చు అవుతాయని అందరికీ

తెలుసు. అయితే ప్రభుత్వం వరి పంటకు నష్టపరిహారంగా ఎకరానికి రు. 750/- చొప్పున ఇస్తున్నది. ఇవి వారం రోజులపాటు వ్యవసాయ కార్మికులకు ఇచ్చే వేతనానికి సరిపోతుంది. కాబట్టి ఇది రైతాంగానికి ఎంతమాత్రం సరిపోదు. అందుచేత ఈరోజు కనీసం రైతాంగానికి 2,500/- అయినా నష్టపరిహారం ఇప్పించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వారికి ఎంత సహాయం చేసినప్పటికి నష్టం తీరదు. కాబట్టి పంటల బీమా పథకాన్ని రైతులకు అమలు చెయ్యవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అట్లాగే గుంటూరు జిల్లాలో కూడా ఒక లక్షా ముప్పై అయిదు వేల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. అయితే అక్కడ ఇప్పటివరకూ ఎవరికి ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు.

మ.12.50

అక్కడ రూ. 24 కోట్ల నష్టాన్ని తేల్చి రూ. 6కోట్లు రిలీజ్ చేశారన్నారు గాని అక్కడ ఎవరికీగాని, ఏ రైతుకు గాని ఇంతవరకు నష్టపరిహారం డిస్ట్రిబ్యూట్ చేయలేదు. కాబట్టి వెంటనే పంటలు నష్టపోయిన రైతాంగా నికి నష్టపరిహారం ఇచ్చేలా, ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అనేక రోడ్లు, డ్రెయిన్లు పాడైపోయి కోట్ల రూపాయల నష్టం సంభవించింది. ఉన్నవాడా, లేనివాడా, తెల్లకార్డువాడా లేక పింక్ కార్డువాడా అన్నది వరదలు చూడవు కాబట్టి కార్డులను దృష్టిలో పెట్టుకుని నష్టపరిహారం ఇస్తామంటే పేద వర్గా నికి, కార్మిక వర్గాలకు అన్యాయం జరుగుతుంది. అందరికీ సరైన పద్ధతిలో నష్టపరిహారం ఇవ్వవలసిన అవ సరం వుంది. ఈ రాష్ట్రంలో ఎందరికి రేషన్ కార్డులున్నాయి? కార్డులు లేని వారు అనేకమంది వున్నారు. ఈ కార్డులతో నిమిత్తం లేకుండా పేద వర్గాల వారికి కిరోసిన్, ఆయిల్ పంపిణీ వంటివి వర్తింపజేయాలని కోరు తున్నాను. ఈ తుఫాను మూలంగా కృష్ణా జిల్లాలో 14 మంది చనిపోయారు. వీరితోబాటు ఇతర ప్రాంతాలలో ఈ తుఫాను మూలంగా చనిపోయిన వారికి కూడా నష్టపరిహారం, ఎక్స్‌గ్రేషియా సక్రమంగా అందజేయవల సిన అవసరం ఎంతైనా ఉంది. పోస్ట్‌మార్టమ్ నిర్వహించాలని అంటున్నారు గాని తుఫాను సంభవించిన వారం రోజుల తర్వాత కూడా ఆ ప్రాంతాలకు ఎవ్వరూ వెళ్లలేని పరిస్థితి వుంది. శవాలను పోస్ట్‌మార్టం చేసే పరిస్థితి లేదు . డాక్టర్లు కాదు కదా సాధారణ మానవులెవ్వరూ కూడా అక్కడికి వెళ్లలేని పరిస్థితులున్నాయి. కాబట్టి పోస్ట్ మార్టంతో నిమిత్తం లేకుండా చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, దేవాదాయ భూములను కౌలుకు తీసుకున్న రైతులు చాలా మంది ఉన్నారు. సంభవించిన తుఫాను వల్ల కౌలు భూముల్లో వేసిన పంటలు మునిగిపోయి ఆ కౌలుదారులందరూ కూడా పెట్టుబడి నష్టపో వడం జరిగింది. పరిస్థితి ఈవిధంగా ఉంటే, దేవాదాయ శాఖ మాత్రం ఖచ్చితంగా మాకు లీజ్ కట్టాలి, మా కౌలు మాకు కట్టాలి లేకపోతే లీజు రద్దు చేస్తామని అంటోంది. దేవాదాయ భూములను కౌలుకు సాగు చేసిన రైతులందరూ కూడా ఇప్పటికే నష్టపోయారు కాబట్టి ఆ లీజు మొత్తాన్ని రద్దు చేయవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం ఎవరైతే ఈ భూములను కౌలుకు వేసుకుని నష్టపోయారో ఆ రైతులందరికీ కౌలు మొత్తానికి సంబంధించి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే రైతాంగం తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూ, వారికి కొత్త రుణాలను మంజూరు చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం నష్టపోయిన రైతాంగం పట్ల ప్రత్యేకంగా ఆలోచించి ఆ పద్ధతుల్లో వారిని ఆదుకోవాలి. అలాగే ఇళ్లు కోల్పోయిన పేద వారికి పక్కా గృహాలు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ తుఫాను వల్ల నష్టపోయిన వారిలో మత్స్యకారులు, చేనేత పనివారు కూడా వున్నారు. మత్స్యకారులకు చెందిన వేల వలలు వరదల్లో కొట్టుకునిపోయిన పరిస్థితి ఉంది. వారిని ఆదుకోవలసిన అవసరం వుంది, వారు గత నెల, నెల పదిహేను రోజుల నుంచి వేటకు వెళ్లని పరి స్థితి వుంది. వారెక్కడా కూడా పని చేసుకునే పరిస్థితి లేదు కాబట్టి వారందరినీ కూడా పెద్ద మనసుతో తప్ప

కుండా ప్రభుత్వం ఆదుకోవాలి . తప్పకుండా ఈ ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆ పేద వర్గాల వారంతా ఎదురుచూస్తున్నారు కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారందరికీ సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇటువంటి సందర్భాలలో గతంలో ఇచ్చారా లేదా అన్నది చూడకుండా ప్రభుత్వం సహాయం అందించవలసిన అవసరం వుంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఐదు జిల్లాలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది కాబట్టి దీన్ని జాతీయ విపత్తుగా గుర్తించి, జాతీయ విపత్తు నిధి నుంచి నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజలకు సహాయం చేయాలి. జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర కమిటీ వాళ్లు కూడా చెప్పారు, జరిగిన నష్టం విలువ కట్టడానికి మా శక్తి సామర్థ్యాలు సరిపోవడం లేదు, ఢిల్లీకి వెళ్లి కేంద్రం నుంచి ఎక్కువ నష్టపరిహారం అందేలా చూస్తామని చెప్పారు. వ్యవసాయ కార్మికులకు చెందిన ఇళ్లు కొట్టుకుని పోయాయి, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈవిధంగా నష్టపోయిన వారందరికీ కూడా ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద పక్కా గృహాలు కట్టించి అందజేయవలసిన అవసరం వుంది. అనేక స్వచ్ఛంద సంస్థలు స్పందించి విపత్కర పరిస్థితుల్లో వున్న ఆ ప్రాంత ప్రజలకు తమ శక్తిమేర సహాయ సహకారాలు అందించాయి. కెసిపి సిమెంటు వారు అనేక రోజులు అక్కడ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. చంద్ర రాజేశ్వరరావు విపాసనా కేంద్రం వాళ్లు బాధితులకు 15, 20 రోజులు తలదాచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ తుఫాను మూలంగా నష్టపోయిన రైతాంగానికి, పేద వర్గాలకు, వ్యవసాయ కార్మికులకు, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఎంత సహాయం చేసినా, నష్టపోయిన రైతులకు తప్పకుండా పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలి. ఇది అన్ని రాష్ట్రాలలో అమలవుతోంది గాని మన రాష్ట్రంలో అమలు కావడం లేదు కాబట్టి తుఫాను వల్ల నష్టపోయిన రైతులందరికీ ఈ పంటల బీమా పథకాన్ని వర్తింపజేయడానికి ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు) : అధ్యక్షా, దఫదఫాలుగా సంభవించిన తుఫాను మూలంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, భూమి నష్టం, అదే విధంగా రహదారులకు అపారంగా నష్టం జరిగింది. అయితే ఈ నష్టాల విషయంలో తగిన విధంగా ప్రభుత్వం ఆదుకోవడంలో ప్రభుత్వం కొంత నిర్లక్ష్యం చేసింది, విఫలం కూడా చెందింది. కొన్ని ప్రాంతాలలో పంటకు నష్టపరిహారం రూ. 750లు చెల్లించారు, మరి కొన్ని ప్రాంతాలలో రూ. 5లు కూడా చెల్లించారు. ఏదో ప్రభుత్వం సహాయం చేస్తోందనే ఉద్దేశ్యంతో చాలా మంది మారుమూల ప్రాంతాల నుంచి కాలి నడకన , ఇతర మార్గాల ద్వారా 20, 25 కిలోమీటర్ల దూరం నుంచి మండల హెడ్క్వార్టర్స్‌కు చేరుకున్నారు, ఈవిధంగా చేరుకోవడానికి వారికి అయిన ఖర్చు రూ. 50 ల నుంచి రూ. 100 లైతే వారికి ప్రభుత్వం నుంచి అందిన సహాయం రూ. 5లు మాత్రమే . ఇదేరకమైన సహాయం అధ్యక్షా? ఇది న్యాయంగా లేదు, సరిగా లేదు. ఈ రకమైన నష్టపరిహారం చెల్లించడమన్నది రైతులకు ఏవిధంగానూ ఉపయోగకరంగా లేదు. కొన్ని ప్రాంతాలలో పంట నష్టంతోబాటు భూమి నష్టం కూడా జరిగింది. పంట నష్టానికి అరకొర సహాయం చేసి ప్రభుత్వం సరిపెట్టుకుంది గాని ఆ భూములను తిరిగి సేద్యానికి యోగ్యంగా చేయడానికి ఆర్థిక సహకారం అందించే విషయంలో ప్రభుత్వం ఏవిధంగానూ కూడా ఆలోచించలేదు. ఆ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగం కూడా ఈ భూముల మరమ్మత్తులు చేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. అవసరమైన ఆర్థిక సహరం అందించినట్లయితే ఆ భూములు తిరిగి సాగులోకి రావడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని అధికారులు పూర్తిగా విస్మరించడం జరిగింది. ఈ భూములు తిరిగి వ్యవసాయానికి అనుకూలంగా తయారుచేసుకోవడానికి ప్రభుత్వం రైతులకు సరిపడ ఆర్థిక సహకారం అందజేయాలి. అది బ్యాంకుల ద్వారా కావచ్చు, ఐటిడిఏల ద్వారా కావచ్చు, ఇతర ప్రభుత్వ సంస్థల నుంచైనా కావచ్చు, వడ్డీ లేని

రుణాలను ఇచ్చి ఆదుకున్నట్లయితే రైతులు ఆ భూములను తిరిగి సాగులోకి తీసుకరావడానికి అవకాశం వుంటుంది.

అధ్యక్షా, ఇక సాగునీరు విషయానికి వస్తే – సాగునీటి సదుపాయం చెక్‌డ్యాంల ద్వారా, కొన్ని ప్రాంతాలలో చెరువులు, కుంటల ద్వారా సమకూర్చడం జరుగుతోంది. అయితే ఈ తుఫాను మూలంగా ఈ చెరువులు, కుంటలు బాగా దెబ్బతిన్నాయి. వాటి మరమ్మత్తులకు సంబంధించి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు, ఏ రకమైన చర్యలు ఈరోజు వరకు చేపట్టలేదు. దాని కారణంగా రెండో పంట రబీ వేసుకోవడానికి అవకాశం లేని పరిస్థితి వుంది. చేతికొచ్చిన పంటలు తుఫాను మూలంగా దెబ్బతినిపోవడం వల్ల ఇప్పటికే చాలా ప్రాంతాలలో కరువు పరిస్థితులు తీవ్రంగా వున్నాయి. ఈ పరిస్థితుల నుంచి మనం బయటపడాలంటే రైతులకు ఆర్థిక సహకారం అందించి, చెక్‌డ్యాంలు, చెరువులు, కుంటలకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయవలసిన అవసరం వుంది. నేటివరకు కూడా వాటి మరమ్మత్తుల జోలికి పోలేదు, అందుకు సంబంధించిన నిధులు ఈరోజుకు కూడా కేటాయించబడలేదు.

మ.1.00

త్రాగునీటికోసం గిరిజన ప్రాంతాలవారు చిన్న చిన్న కుంటలు, ఊట బావుల మీద ఆధారపడి ఉంటారు. ఈ తుఫాను వల్ల అవన్నీ దెబ్బతిన్నాయి. వాటికి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ఆ ప్రాంతాలలో వ్యాధులు సంభవిస్తున్నాయి. 15 నుండి 20 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులు వింత వింత వ్యాధులతో చనిపోతున్నారు. మానవతా ధృక్పథంతో ప్రభుత్వం స్పంధించి గిరిజన ప్రాంతాల వారికి కనీసఅవసరాలు కల్పించాలని కోరుతున్నాను. త్రాగునీటి సదుపాయాలు పునరుద్ధరించాలని కోరుతున్నాను.

రహదారులుః వేగంగా ప్రయాణం చేయడానికి మైదాన ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో , నగర ప్రాంతాలలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, అందమైన రోడ్లున్నాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులున్నాయి. స్వతంత్ర భారతదేశంలో ఈ రోజు వరకు 50 కి. మీ . కాలి నడకన వెళ్లి అటవీ ఉత్పత్తులను, వ్యవసాయ ఉత్తత్తులను వారి భుజాల మీద మోసుకువెళ్లి సంతలలో అమ్ముకునే పరిస్థితి ఉంది. ఈ తుఫాను వల్ల అరకొరగా ఉన్న రవాణా సదుపాయాలు దెబ్బతిన్నాయి. కల్‌వర్ట్స్ కొట్టుకుపోయాయి. వాటి కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ఆర్ అండ్ బి రోడ్సు, పంచాయితీరాజ్ రోడ్సు, జిల్లాపరిషత్తు రోడ్సు అన్నీ దెబ్బతిన్నాయి. వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, వాటి అంచనాలను ప్రభుత్వం తెప్పించుకొని , వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి రవాణా సౌకర్యాలను పునరుద్ధరించాలని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాలలో మొత్తం దిగ్భంధనం జరిగింది. రవాణా వ్యవస్థ మొత్తం స్థంభించిపోయింది. రోడ్సు, కల్‌వర్ట్స్ దెబ్బతిన్నాయి. ఆ నష్టాలెలా ఉన్నాయో, వెంటనే వాటిని తెప్పించుకొని నిధులు కేటాయించాలని కోరుతున్నాను. తుఫాను వల్ల కొంతమంది చనిపోవడం జరిగింది. శవాలు నాలుగైదు రోజులు అక్కడే ఉండడం వల్ల, పోస్ట్‌మార్టమ్ చేయని పరిస్థితి ఏర్పడింది. ఆ ప్రాం తాలకు పోలీసులు, డాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. ఆ ప్రాంత అవసరాలకనుగుణంగా నిధులు కేటాయిస్తే తప్ప రహదారులు మెరుగుపడే అవకాశం లేదు. తుఫాను ప్రాంతాలలో కోపరేటివ్ బ్యాంక్సు, జిసిసి ద్వారా ఇచ్చిన రుణాలను మొత్తం రద్దు చేయాలి. ఆ ప్రాంతాలలో ఇచ్చిన అన్ని రకాలైన రుణాలను రద్దు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఆ విధంగా ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. వారి కోసం ప్రత్యేక ప్యాకేజిలను ప్రకటించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. దగ్గుపాటి వెంకటేశ్వర రావు (పర్చూరు)॰ అధ్యక్షా, ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాలలో దాదాపు ఆరు రోజులు ఓగ్ని తుఫాను వల్ల ఐదు జిల్లాల్లో వర్షాలుకురవడం వల్ల అపారంగా జననష్టం, పంట నష్టం, వివిధ రకాలైన ప్రభుత్వ ఆస్థులకు నష్టాలు జరిగిన తీరు మనకు వివరించబడింది. ఈ సంధర్భంలో కృష్ణా, గుంటూరుకు సంబంధించిన విషయాలు మన సభ్యులు చెప్పడం జరిగింది. ప్రకాశం జిల్లాకు చెందిన చీరాల, పరుచూరు నియోజక వర్గాలలో అధిక నష్టం జరిగింది. ఆ ప్రాంతాలలో ప్రభుత్వం స్పందించిన తీరుకు ఆ శాఖలను అభినందించవలసిన అవసరం ఉంది. మా ప్రాంతంలో కొమ్మమూరు కెనాల్‌కు 200 పై చిలుకు గండ్లు పడ్డాయి. ఆరవ తేది వర్షం తగ్గిపోయింది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు 7వ తేది నుండి పనులు మొదలు పెట్టి 20వ తేది లోపల బాగుచేసి కెనాల్‌కు మరల నీళ్లు ఇవ్వడం జరిగింది. ఇది సామాన్య విషయం కాదని అక్కడున్న ప్రజానీకం గుర్తించారు. ముఖ్యమంత్రిగారు వచ్చి నష్టాలను పూడ్చి వెంటనే పంటలు వేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని చెప్పడంతో అధికారులు వెంటనే స్పందించి పనులు చేయడం జరిగింది. 20వ తేది నాటికి నీళ్లు ఇవ్వడం వల్ల మరల పంటలు వేసుకోవడం జరిగింది. 24 గంటలలో అక్కడ కరెంట్‌ను రెస్టోర్ చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి తెల్లకార్డు ఉన్నవారికి 20 కే.జి.ల బియ్యం, ఐదు లీటర్ల కిరోసిన్ పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ శాఖ సబ్సిడీ విషయంలో వెంటనే ప్రకటించి సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఆ గ్రామంలో విత్తనాలను పంచడం జరిగింది. రైతులందరూ విత్తనాలను తీసుకొని నార్లు వేసుకొని రెండవ పంటకు సంసిద్ధమయ్యారు. శెనగ పంటకు సంబంధించి జె.జె., కాక్టో వెరైటీలను ఇవ్వడం జరిగింది. వ్యవసాయ శాఖ కమీషనర్‌గారు , ఇరిగేషన్ సెక్రటరీ జిల్లాలకు రావడం జరిగింది. వారు వచ్చిన తరువాత పని ముమ్మరంగా జరిగింది. ఆ కార్యక్రమాలు జరిగినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారిని, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారిని, అగ్రికల్చర్ డిపార్ట్‌మెం ట్‌ను, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌ను అభినందిస్తున్నాను. వారం రోజులలో నా నియోజక వర్గంలో పాడైపోయిన రోడ్లను, పెద్ద పెద్ద గుంటలను పూడ్చి బాగుచేయడం జరిగింది.

మ. 1.10

మా ప్రాంతంలో ప్రతి సంవత్సరం ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయంటే దానికి కారణం లోతట్టు ప్రాంతం అవడమే. కొద్దిపాటి వర్షం పడితేనే పైన ఉన్నటువంటి నీరు అంతా క్రిందికి వస్తుంది. అనాదిగా డ్రైనేజ్ సిస్టమ్ బాగుచేయకపోవడం దురదృష్టకరం. గత సంవత్సరం కూడా ఇదే విధంగా రెండు పర్యాయాలు వెనువెంటనే రైతులు పంటలు వేసుకున్నారు. పంట వేసుకున్న తరువాత వర్షాలు వచ్చాయి. ఆ విధంగా పంట అంతా నష్టపోయింది. మళ్లీ తరువాత పంట వేసుకున్నారు. మళ్లీ వర్షాలు వచ్చాయి. వరదలు రావడం వల్ల రెండు సార్లు వేసుకున్న పంట నష్టపోయారు. అక్కడి రైతాంగం మూడు సార్లు నార్లు పోసుకొని పండించుకుంటున్నారు. కాబట్టి శాశ్వత ప్రాతిపదిక మీద డ్రైన్స్‌కి సంబంధించి చర్య తీసుకోవాలి. సహాయక కార్యక్రమాలకు సంబంధించినటువంటి విషయంలో రెవెన్యూకి సంబంధించి ఎన్యూమరేషన్ విధానం గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఎన్యూమరేషన్ జరిగినప్పుడు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అప్రమత్తంగా ఉంటే సరిగ్గా ఎన్యూమరేషన్ జరుగుతుందనడంలో సందేహం లేదు. ఎన్యూమరేట్ చేసేటువంటి అధికారులు వెళ్లి అక్కడ పడి పోయినటువంటి, పడిపోనటువంటి వత్యాసాన్ని చూడకుండా పడిపోనటువంటి ఇళ్లకు కాంపెన్సేషన్ ఇచ్చారు. పడిపోయిన వాటికి ఇవ్వలేదు. పడిపోయినటువంటి వాటికి ఇవ్వలేకపోవడం వల్ల ప్రజలలో వ్యతిరేక ఏర్పడుతుంది. ఎన్యూమరేషన్ చేసే అధికారి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లాంటి వ్యక్తి ఉంటే కాని క్రింది స్థాయి అధికారి పనిచేయడు. మా దగ్గర అలా జరిగినప్పుడు మేము రెక్టిఫై చేసుకోగలిగాము.

లేకపోతే ప్రజల నుండి వ్యతిరేకత వస్తుంది. తుఫానులకు సంబంధించి ఆర్.డి.ఒ లెవల్ ఆఫీసర్‌ను ఉంచితే ప్రతి మండలానికి కాంపెన్సేషన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్షాలు ఈ ప్రాంతాలను పర్యటించినప్పుడు చేసినటువంటి ప్రకటనలు, నిర్వహించిన కార్యక్రమాలు ఒకసారి గుర్తుచేసుకోవాలి. అధికారులు రాలేదు, వారు సరిగ్గా పంచలేదని వారు చెబుతున్నారు. వారి బాధ్యత వారు సక్రమంగా నిర్వహించకుండా యాభై కేజీల బియ్యం ఇవ్వలేదు, పది లీటర్ల కిరోసిన్ ఇవ్వలేదని అంటున్నారు. గతంలో ఏ విధంగా ఇచ్చారో, ఇప్పుడు ఏ విధంగా ఇస్తున్నారో వారు ఆలోచించుకోవాలి. చేనేత కార్మికులకు సంబంధించిన విషయంలో డబ్బులేదని, ఇవ్వలేదని వారు చెప్పారు. ఇది కేవలం ప్రచారం కోసం చెప్పడమే కాని మరొకటి కాదు. ఆయా ప్రాంతాలకు వెళ్లి చూస్తే చెక్కులు ఇస్తున్నారు, బ్యాంకులకు ఆ డబ్బు ట్రాన్స్‌ఫర్ కావడానికి రెండు, మూడు రోజులు పడుతుంది. పొద్దున్నే బ్యాంకుకు చెక్కు తీసుకెళ్లి సాయంత్రానికి డబ్బు కావాలన్నప్పుడు లేదంటే పత్రికల వాళ్లను, టీవి వాళ్లను పిలిచి డబ్బు ఇవ్వలేద నే అపవాదు కల్పించిన సంఘటనలు మా ప్రాంతంలో జరిగాయి. ప్రభుత్వం చేనేత కార్మికులకు వెయ్యి రూపాయలు, మగ్గాలు పోయిన వారికి రెండు వేల రూపాయలు చొప్పున కొన్ని కోట్ల రుపాయలు విడుదల చేసినటువంటి సంగతి వాస్తవం. ఆ విధంగా అప్రమత్తంగా సహాయక కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా రైతులకు ఇచ్చినటువంటి కాంపెన్సేషన్ ఏడు వందల రూపాయలు చాలదని, దానిని పెంచాలని మనవిచేస్తున్నాను. అదే కాకుండా క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్. వరికి వచ్చేసరికి నార్లు పోసుకొన్న తరువాత పడిపోతుంది. అప్పటికే నాలుగు వే ల రూపాయల వరకూ ఖర్చు పెట్టడం జరుగుతుంది. క్రాప్ పెరిగిన తరువాత పంట కోతకు వచ్చినప్పుడు అప్పుడు జరిగినటువంటి నష్టాన్ని అంచనా వేసుకొని క్రాప్ ఇన్సూరెన్స్ అని చెబుతున్నారు. ఆ విధంగా కాకుండా నాట్లు వేసుకున్న తరువాత నష్టపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమాన్ని మనం అందించాలి. అదే విధంగా లోన్స్‌రీషెడ్యూల్ చెయ్యవలసిన అవసరం ఉంది. డ్రెయిన్స్ మాడ్రనైజేషన్ గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. దాదాపు ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో డ్రైనేజ్ డిపార్ట్‌మెంట్స్ అస్తవ్యస్తంగా ఉన్నటువంటి మాట వాస్తవం. ఆ రకంగా డ్రైనేజ్ వ్యవస్థకు సంబంధించి సత్వరమైన రిపోర్ట్ తీసుకొని ఏదో ఒక విధంగా డబ్బు తీసుకొచ్చి చెయ్యవసిన అవసరం ఉంది. దేవాదాయ భూములకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ప్రకటన చేశారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజానీకం ఎవరైతే లీజుకు తీసుకున్నారో వాటికి తగిన ఆర్డర్స్ రెవెన్యూ డిపార్ట్‌వెంట్ నుండి ఇప్పించాలి. కౌలుకు తీసుకున్నటువంటి వారు, ఈ సంవత్సరం కౌలుకు కట్టకూడదని మనం ఏదైతే అనుకున్నామో దానికి ఆర్డర్స్ పూర్వకంగా వెళ్తే తప్పు జరగదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆర్ అండ్ బికి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్‌కు సంబంధించి గత సంవత్సరం ఎక్స్‌పీరియన్స్ తీసుకోవాలి. గత సంవత్సరం వరదలు వచ్చినప్పుడు పనులు జరిగాయి కాని జరిగిన పనులకు డబ్బు రిలీజ్ కాలేదు. గత సంవత్సరం మనకు అనుభవం ఇది. వరద నష్టాలకు సంబంధించినటువంటి డబ్బు రిలీజ్ అయ్యిందని ప్రకటన వచ్చింది. కాని ఇప్పటివరకూ వాటికి సంబంధించిన డబ్బు అక్కడికి చేరలేదనేది వాస్తవం. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖ మంత్రి గారు వచ్చినప్పుడు అడగడం జరిగింది అయితే రిలీజ్ చెయ్యడం జరిగిందని చెప్పడం జరిగింది. ఇది మళ్లీ పునరావృతం కాకూడదు. పనులు జరిగాయక్కడ. ఇరిగేషన్, ఆర్‌అండ్ బి, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్స్ ముందుకు వెళ్లాయి. అక్కడ సిస్టమ్‌ని రిస్టోర్ చేశారు, లైన్‌లో పెట్టారు. రైతులు పంటలు వేసుకుంటున్నారు, రోడ్లు బాగుపడ్డాయి. కాని డబ్బు రిలీజ్ చెయ్యకపోతే అజిటేషన్ రాగలదు. దానిని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం రిలీజ్ కాని డబ్బును, ఈ సంవత్సరం రిలీజ్ అయ్యే డబ్బును సకాలంలో రిలీజ్ చేసినట్లయితే మనం చేసినటువంటి పని సఫలీకృతం అవుతుందని ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ధర్మానప్రసాదరావు: అధ్యక్షా, రిప్లై ఇవ్వడానికి నాకు అవకాశం ఇస్తే ఈరోజే రిప్లై ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రేపు ఇంకొక సబ్జెక్ట్‌పై మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. Almost అన్ని పార్టీల వారు మాట్లాడారు.

ఛైర్మన్: ఇంకా ఇద్దరు, ముగ్గురు సభ్యులు మాట్లాడాలి. రిప్లై రేపు ఇద్దురు గాని.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ సంవత్సరం ఆగస్టులో, సెప్టెంబర్‌లో సంభవించిన తుఫాను, వరదల వల్ల మనం చాలా నష్టపోయాము. లక్షలాది ఎకరాల పంట పొలంలో నీరు తప్ప మనకు ఏమి కనిపించలేదు. 1977లో దివిసీమలో తుఫాను సందర్భంగా 370 యం.యం వర్షం నమోదైతే ఈ సెప్టెంబర్‌లో వరదల సందర్భంగా 1000 యం.యంల వర్షం నమోదు అయ్యిందంటే ఈ తుఫాను తీవ్రతను మనం అర్థం చేసుకోవాలి. గ్రామాలలో రోడ్లు, పంట పొలాలు చెరువులుగా కనిపించిన విషయాన్ని మనవిచేస్తున్నాను. కనుచూపు మేర ఎక్కడా నేల కనిపించనటువంటి పరిస్థితి కృష్ణా డెల్టా ప్రాంతంలో మనకు కనిపించింది. నేను అనేక చోట్ల బాధిత శిబిరాలకు వెళ్లి చూసాను. శిభిరాలలో తలదాచుకున్న పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. రైతులు, రైతుకూలీలు, పేదప్రజలు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో వస్తే వారికి కనీస వసతులు కూడా కల్పించలేదు. పగలు వర్షం, రాత్రి వర్షంతో చాలా ఇబ్బంది పడ్డారు.
మ.1-20

ఎందుకంటే ఈ వరదలు, తుఫానులు,, కరవులాంటి విపత్కర పరిస్థితుల నుంచి మనం గుణపాఠాలు నేర్చుకోలేకపోతున్నామనే విషయాన్ని స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఆలోచించాల్సిన అవసరముంది. రాష్ట్ర స్థాయిలో గానీ, కేంద్ర స్థాయిలో గానీ ఈవిధమైన విపత్తుల నిర్వహణకు సరైన ప్లానింగ్ గానీ, సరైన యంత్రాంగంగానీ మనం రూపొందించడంలేదు. ఈ విషయంలో చాలా నిర్లక్ష్యం చేస్తున్నామనే విషయాన్ని మనం గమనించాలి. ఇప్పుడు మనం 11వ పంచవర్ష ప్రణాళికలో అడుగుపెట్టబోతున్నాం . అనేక పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయ్యాయి. ఈరోజువరకు కూడా నదులకు సరైనటువంటి కరకట్టలు గానీ, ప్రాజక్టులుగానీ, వరద నివారణ చర్యలుగానీ జరగలేదనే విషయాన్ని మనమందరం రాజకీయాలకు అతీతంగా ఒప్పుకోవలసినటువంటి వాస్తవం . సహాయ, రక్షణ చర్యలు, వైద్యసేవలకు ఉత్తమ శిక్షణ పొందిన సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడంలో మనం వైఫల్యం చెందుతున్నాం . రాష్ట్రంలో విపత్తుల నివారణ యంత్రాంగం నామమాత్రంగానే ఉన్నది. ఎందుకంటే మన రాష్ట్రంలో తుఫానులు, వరదలు ప్రతి సంవత్సరం ఒకటి, రెండు సార్లు వస్తుంటాయి. వీటిని నివారించడానికి అత్యంత ఆధునిక పరికరాలకు తోడు, అత్యున్నత శిక్షణ పొందిన సిబ్బందిని మనం ఏర్పాటు చేసుకోవలసిన అవసరముంది. ఆ విషయంలో మనం వైఫల్యం చెందామనే విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం యొక్క జాతీయ విపత్తుల నిర్వహణమండలి రాష్ట్రంలో ఏరకమైన కార్యాచరణను రూపొందించారో సమగ్రమైన నివేదిక పంపమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే ఇప్పటివరకు మన రాష్ట్ర ప్రభుత్వం పంపలేదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఒరిస్సా రాష్ట్రం మినహా ఏ ఇతర రాష్ట్రంగానీ సరైన కార్యాచరణ ప్రణాళిక కేంద్ర టాస్క్‌ఫోర్స్‌కు పంపలేదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా కోస్తా తీరం అనగా కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల సమగ్రమైన అభివృద్ధికి ప్రణాళికలు మనం రూపొందించలేకపోయాం . ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి వీలుగా సామాజిక, ఆర్థిక, భౌగోళిక పరిస్థితుల ఆధారంగా నిర్దుష్టమైన వ్యూహాలను రూపొందించాల్సిన

అవసరముంది. దీని కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వరదలు, తుపానుల కారణంగా ఖరీఫ్, రబీలలో మొత్తం 205 లక్షల టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా ఇప్పుడు దిగుబడి 140 లక్షల టన్నులకు తగ్గవచ్చునని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు సంభవించినపుడు అధికార, ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేసుకోవడం, ఆందోళనలు నిర్వహించడం, అట్టహాసంగా పర్యటనలు నిర్వహించడం, వారం రోజుల తరువాత బాధితులను వారి కర్మకు వారిని వదలివేసిన సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. ప్రతిపక్ష పార్టీలుగా మేమందరం వెళ్లడం మా బాధ్యత కాబట్టి పరిస్థితులను బట్టి విమర్శలు చేస్తాం . ముఖ్యమంత్రిగారు ఒక రోజు వీలైతే కేంద్ర మంత్రిగారితో వస్తారు. చూసి వెళతారు. తరువాత బాధితులను అధికారుల దయాదాక్షిణ్యాల మీద వదలివేస్తున్నారు. ఆ వాస్తవాన్ని గుర్తించాలి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తాత్కాలిక నివేదిక పంపడం, కేంద్ర ప్రభుత్వ బృందాలు పర్యటన జరపడం, ఫైనల్‌గా నివేదిక ఇస్తున్నాం . రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని 6242 కోట్ల రూపాయల సహాయాన్ని అర్థించి నెలా పదిరోజులు దాటిపోయింది. కేంద్ర ప్రభుత్వంనుంచి ఇప్పటివరకు ఏమి రాబట్టుకొన్నామనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముంది. రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంది. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున విపత్తు సంభవించినప్పుడు రాష్ట్రానికి ఏ రకంగా సహాయాన్ని రాబట్టుకోవడంలో విజయం సాధించారనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. డెల్టా ప్రాంతంలో చెరువులు, కుంటలు, కాలువలు, డ్రైనేజి కాలువల మరమ్మత్తులు దశాబ్దాల తరబడి జరగలేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గత ఆగస్టులో ముఖ్యమంత్రిగారు ఆయా ప్రాంతాలను సందర్శించినపుడు వేయి కోట్ల రూపాయలు కేటాయించి ఆధునీకరించడానికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మరలా ఆగస్టు నెలలో గోదావరి ప్రాంతంలో వరదలు వచ్చినపుడు, సెప్టెంబర్ కృష్ణా డెల్టా ప్రాంతానికి వచ్చినపుడు ముందు జాగ్రత్త చర్యలుగా ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. ఇంతవరకు దానికి సంబంధించిన సమగ్రమైన ప్రతిపాదనలు తయారుకాలేదని తెలియజేస్తున్నాను. వేల కోట్ల రూపాయలు ఖర్చు అయినా సరే కృష్ణా డెల్టాను ఆధునీకరిస్తామని ముఖ్యమంత్రిగారు అలవాటు ప్రకారం హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. గోదావరి వరదలకు కరకట్టలు బలహీనంగా ఉండడమే కారణమని తెలిసి ఆగస్టులో గోదావరి తీర ప్రాంతంలో తీవ్రమైన నష్టాన్ని చవిచూశాం . ఆగస్టులో వచ్చిన వరదలలో 110 మంది చనిపోగా ఇప్పుడు కూడా 45 మంది చనిపోయారు. లక్షల టన్నుల ధాన్యాన్ని నష్టపోయాం . వరదనీరు ఇంకిపోయింది అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా ఇంకిపోయాయి. గత ఆగస్టులో వరదలు వచ్చినపుడు ప్రకటించిన సహాయం అంతంత మాత్రమే. ఈసారి ముఖ్యమంత్రిగారి పర్యటనలో అనేక ప్రాంతాలలో నిరసనలు కూడా వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రిగారు గానీ, మిగతా ప్రతిపక్ష నాయకులు గానీ, మంత్రులు గానీ ఎలక్షన్ల సమయంలో రోడ్ షో నిర్వహించినట్లుగా పర్యటనలు చేశారు తప్ప బాధితులను కలిసి మాట్లాడే పరిస్థితి ఆ ప్రాంతంలో కలగలేదనే విషయాన్ని గుర్తించాలి. వరద ప్రాంతాలలో మనం పర్యటిస్తున్నామంటే బాధితులలో కాన్ఫిడెన్స్, భవిష్యత్తుకు సంబంధించినటువంటిది వారికి మీ వెనుక మేమందరం ఉన్నామనే భరోసా ఇవ్వడంకోసం మనమందరం వెళతాం . అధికార యంత్రాంగాన్ని ఆ దిశలో నడిపించడంకోసం, సహాయ కార్యక్రమాలు నిర్వహించడంకోసం, అధికారులను యాక్టివేట్ చేయడంకోసం వెళతాం కానీ, ఆ రకంగా జరగడంలేదు. ప్రచారంలో రోడ్ షోలు జరిగే విధంగా బాధిత ప్రాంతాలలో జరిగిందని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. నేను కోరేది ఒకటే వరదలను శాశ్వతంగా పరిష్కారం కనుగొనడమే వారికొక ఉపశమనం . గోదావరి నదిపై ఇచ్చంపల్లి ప్రాజెక్టు కట్టడంద్వారా గోదావరి నది వరదలను నివారించవచ్చు. అదే విధంగా కృష్ణా నదికి సంబంధించిన మిగతా ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరముంది. ఆ దిశలో ఆలోచన చేయాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయాన్ని రాబట్టడంలో మీరు వైఫల్యం చెందుతున్నారు. రాష్ట్రంలో కరవు వచ్చినపుడు, ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో వరదలు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. వందల, వేల కోట్ల రూపాయలు నష్టం జరిగింది, మీరు సహాయం చేయండని కేంద్రాన్ని కోరితే, పదులలో కూడా సహాయం అందలేదు. సెప్టెంబర్‌లో వచ్చిన వరదలవలన ఆరువేల కోట్ల రూపాయలకు పైగా నష్టం జరిగిందని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఎంత సహాయం రాబట్టారనే విషయాన్ని రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రం పట్ల, రాష్ట్ర సమస్యలపట్ల, రాష్ట్రానికి విపత్కర పరిస్థితులెదురైనప్పుడు కేంద్రంనుంచి సహాయం అందడంలో మనం వివక్షకు గురవడం జరుగుతున్నది. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అన్ని రకాల వివక్షకు గురవుతున్నది. దీనికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని కోరుతూ, ఈ అవకాశాన్ని కలిగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.1.30

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ) : అధ్యక్షా, ఈ రోజున ఓగ్ని తుఫాను వల్ల కల్గిన నష్టాల మీద చర్చ జరుగుతోంది. ఇది చాలా ప్రధానమైన అంశం. కాని ఈ రోజున ఈ సభలో ప్రతిపక్షనాయకుడు లేరు. పట్టుమని పది మంది ప్రతిపక్ష శాసనసభ్యులు కూడా లేరు ........

(తెలుగుదేశం పార్టీకి చెందినసభ్యుల నుండి అంతరాయం )

కాని మొన్న తుఫాను వచ్చిన సమయంలో గ్రామాల వెంట తిరిగి ప్రజల్ని రెచ్చగొట్టడానికి, ప్రత్యేకంగా చంద్రబాబునాయుడుగారు రోడ్ షోలు నిర్వహించి ప్రభుత్వం మీద బాధితులు తిరగబడే విధంగా విఫల ప్రయత్నం చేశారు కాని, అది సాగ లేదు. అయినా రాజకీయం చేసి, అక్కడి బాధితుల్ని రెచ్చగొట్టారు తప్ప బాధితులకు బాసటగా నిలబడలేదు. ఆనాడు ఆయన చెప్పిన మాటలు పత్రికల్లో వచ్చాయి. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాడుతానని చెప్పారు. అవసరమయితే అసెంబ్లీ సమావేశాల్ని కూడా బహిష్కరిస్తామని చెప్పిన చంద్రబాబునాయుడుగారు కనీసం ......

(అంతరాయం )

ఈరోజున సభలో లేకపోవడం మొత్తం డెల్టా రైతాంగం అంతా తెలుగుదేశం పార్టీ నాయకుల యొక్క వైఖరిని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున తెలుగుదేశం పార్టీ తరఫున శాసనసభ్యులు కాని, ముఖ్య నాయకులు కాని సభలో లేరు.....

(అంతరాయం )

మొన్న అక్కడ వారు చేసిన రాద్ధాంతం ఇంతా అంతా కాదని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా, విజయవంతంగా ఈ తుఫాను వైపరీత్యాల్ని ఎదుర్కొంటోంది. ఈ ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరిస్తోంది. ఈరోజు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముందు చూపుతో, దూరదృష్టితో, ధైర్యసాహసాలతో వ్యవహరించి, కొల్లేరు ఆక్రమణల్ని నిరోధించడం ....

శ్రీ డి. నరేంద్ర కుమార్ : పేపర్లో వచ్చింది...

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ : పేపర్లో వచ్చిన న్యూసే చెపుతున్నాను. ఈరోజున కొల్లేరులో 75 వేల ఎకరాల్ని రాజశేఖర్‌రెడ్డిగారు పూడ్చించడం వల్ల మొన్న వచ్చిన వర్షాలకు అపార నష్టం జరగకుండా మేమంతా బయటపడ్డాము. ఆ విధంగా ఆనాడు పూడ్చకపోయి ఉంటే, ఈనాడు మొత్తం డెల్టా ఏ విధంగా నాశనం అయి ఉండేదో ఊహలకు కూడా అందని పరిస్థితి. తెలుగుదేశం పార్టీ వారికి దాని మీద ఎటువంటి శ్రద్ధ లేదు. గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా కొల్లేరు ఆక్రమణల్ని నిరోధించడానికి ప్రయత్నించలేదు. పైగా ఆనాటి తెలుగుదేశం మంత్రులు ఆక్రమించుకోవడానికే ప్రయత్నించారు తప్ప, దానిని సంరక్షించాలనే ఆలోచన చేయలేదు. ఈరోజున రాజశేఖర్ రెడ్డిగారు చేసిన ఈ మహత్తర కార్యక్రమం వల్ల చాలా సంవత్సరాల తర్వాత విదేశాల నుండి వేలాది పక్షులు తిరిగి కొల్లేరుకు రావడం ప్రారంభించాయి. అంటే ఈవేళ పక్షులకు కూడా తెలిసిపోయింది వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఏలాంటి కార్యక్రమాలు చేస్తున్నారో, పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడుతున్నారో. విదేశాల్లో ఉన్న పక్షులకు తెలిసినా, ఈ రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుసుకోలేని స్థితిలో ఉన్నారంటే, ఇది ఎంతో సిగ్గుచేటు విషయమని మనవి చేస్తున్నాను.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం, అంతరాయం )

ఎందుకంటే ప్రత్యేకించి చంద్రబాబునాడుగారు ఈ విపత్తును రాజకీయానికి ఉపయోగించుకుని, లబ్ధి పొందాలనే విఫల ప్రయత్నం చేశాడు. ఎంత ప్రయత్నం చేశాడు అంటే ఊరు వాడా అంతటా తప్పుడు సమాచారం చెప్పి, తప్పుడు ప్రకటనలు చేశారు అనడానికి ఇంతకంటే వేరే ఉదాహరణ లేదు. ఆయన పెడన వెళ్లితే, అక్కడ మాట్లాడుతూ గవర్నమెంట్ ఏమి చేయడం లేదు, మా పార్టీ వాళ్లే బాధితులకు భోజనాలు పెడుతున్నారని ఉపన్యాసం ఇచ్చాడు. అప్పుడు బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్యగారు చంద్రబాబునాయుడిని కలిసి గవర్నమెంట్ వాళ్లు భోజనాలు పెడుతుంటే, మా పార్టీ వాళ్లు పెడుతున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తే, అలాగా, నాకు మా పార్టీ వాళ్లు తప్పుడు సమాచారం ఇచ్చారు అని అన్నాడు. తొమ్మిది సంవత్సరాలపాటు పరిపాలన చేసిన చంద్రబాబునాయుడుగారు ఈ విధంగా ప్రవర్తించడం ఎంతవరకు సబబు అని ఈరోజు అందరూ ఆలోచన చేయాలని చెప్పి మాత్రం నేను కోరుతున్నాను.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

బాధితుల పక్షాన నిలుస్తాను, పోరాడుతాను అని చెప్పిన చంద్రబాబునాయుడుగారు ఈనాడు కనీసం సభలో లేకుండా వెళ్లిపోయారంటే, ఇంతకన్నా సిగ్గుచేటు అయిన విషయం మరొకటి ఉండదు. అంటే తుఫాను బాధితుల మీద వారికి ఏ మాత్రం ప్రేమ ఉందో, వారి పట్ల ఏ విధమైన సానుభూతి ఉందో మనకు పూర్తిగా అర్థమవుతుందని మాత్రం నేను మనవి చేస్తున్నాను...

(అంతరాయం )

అధ్యక్షా, గత తొమ్మిది సంవత్సరాల్లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రత్యేకించి దూరదృష్టితో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ అస్థవ్యస్థం కావడం, కరకట్టలకు మరమ్మతులు చేయకపోవడమే ఈ విపత్తుకు ప్రధాన కారణమని చెపుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కృష్ణా డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టి ఉండి ఉంటే, ఈవేళ డెల్టా రైతాంగానికి ఇంతటి దుస్థితి వచ్చి ఉండేది కాదు అని మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు 1996లో కృష్ణా డెల్టాను ఆధునీకరిస్తామని, తద్వారా లభించే మిగులు జలాలతో భీమా ప్రాజెక్టుకు 20 టిఎంసిల నీరు, అలాగే పులిచింతల ప్రాజక్టుకు 9 టిఎంసిల నీరు ఇస్తామని చెప్పి,

ఆ విధంగా మొత్తం కృష్ణా డెల్టా నుండి 29 టిఎంసిల నీటిని కృష్ణా డెల్టాను ఆధునీకరించడం ద్వారా పొదుపు చేసి, ఈ ప్రాజక్టులు కడతామని చెప్పి, 3-4-1996వ తేదీన కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం తీసుకుని వచ్చారు. కాని ఆయన హయాంలో ఆయన చెప్పిన విధంగా ఎందుకు ఆధునీకరించలేదు? ఎందుకు నీటిని పొదుపు చేయలేకపోయారు అని ప్రశ్నిస్తున్నాను. ఆయన కేవలం కాగితాల మీదే పెట్టి కేంద్ర ప్రభుత్వానికి తెలియచేశారు. కాని వాస్తవానికి కృష్ణా డెల్టా ఆధునీకరణ గురించి ఏ రోజున కూడా ఆలోచన చేసిన పాపాన పోలేదు చంద్రబాబునాయుడు ప్రభుత్వం అని మాత్రం మనవి చేస్తున్నాను. కనీసం ప్రయత్నం కూడా చేయలేదు. దానికి ఎటువంటి నిధులు కేటాయించలేదు. కాని ఈవేళ కృష్ణా డెల్టా ఆధునీకరణ కోసం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు అయినా చేపట్టి తీరుతామని ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ప్రకటించారు.. దానికి గాను నిపుణుల కమిటీని కూడా నియమించారు. ఆ నిపుణుల కమిటీ రెండు నెలల్లో ఒక నివేదికను ఇస్తుంది. ఆ తర్వాత డెల్టా ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపట్టి ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మనవి చేస్తున్నాను.

ఇందాకే నరేంద్రకుమార్‌గారు మాట్లాడారు. కొన్ని విమర్శలు చేశారు. దీనికంతటికి కారకుడు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డే అని చెప్పడానికి విఫల ప్రయత్నం చేశాడు పాపం. విమర్శలు చేసే బదులు, ఆత్మవిమర్శ చేసుకుని ఉంటే ప్రజానీకం హర్షించేదని మనవి చేస్తున్నాను. ఎటువంటి ఆత్మవిమర్శ చేసుకోకుండా, మీరు చేసిన పాపాలకు ఈరోజున ప్రజలు బలవుతుంటే, ఇంకా ఆ నెపాన్ని ఈ ప్రభుత్వం మీద తోయాలని ప్రయత్నించడం అంత కంటే సిగ్గుచేటైన విషయం మరొకటి ఉండదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో మీకు మాట్లాడే అర్హత లేదు. వారి ప్రభుత్వం ఉండగా చేయలేదు. ఈనాడు ఈ ప్రభుత్వం చేస్తుంటే దానిని ఏ విధంగా అడ్డుకోవాలా, ఏ విధంగా నష్టం కలుగచేయాలా అనే ప్రయత్నం చేస్తున్నారు. దానిని యావత్ ఆంధ్ర ప్రజానీకం గమనిస్తున్నది.........

(అంతరాయం )

ఈరోజున ఓగ్ని తుఫాను వచ్చిన సమయంలో ప్రత్యేకించి రాజశేఖర్‌రెడ్డిగారు తుఫాను వచ్చిన వెంటనే చీరాల నుండి అవనిగడ్డ వరకు బస్సులో ప్రయాణం చేసి, దారి పొడుగునా బాధితుల్ని ఓదారుస్తూ, శాశ్వత వరద నివారణ చర్యలే దీనికి పరిష్కార మార్గమని భావించి,ఆ దిశగా కార్యక్రమాల్ని తీసుకున్నందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అలాగే రెవిన్యూ మంత్రిగారు వరద ప్రాంతాల్లోన్ని మండలాల వెంట తిరిగి, రెవిన్యూ అధికారుల్ని అప్రమత్తం చేసి, సహాయక చర్యలు సక్రమంగా జరిగేలా చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డిగారు వ్యవసాయ శాఖాధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి, నడిపించారు. ఇక ఇరిగేషన్ శాఖ మంత్రిగారు పొన్నాల లక్ష్మయ్యగారైతే ఇరిగేషన్ శాఖాధికారులందర్నీ వెంట తీసుకుని మేజర్ డ్రైయిన్‌లను, కరకట్టల్ని సందర్శించారు. వీలు కాని చోట ట్రాక్టర్ల మీద కూడా మంత్రిగారిని తీసుకుని వెళ్లాము. కొన్ని చోట్ల అయితే మోటారు సైకిళ్ల మీద కూడా తీసుకుని వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా చిత్తశుద్ధితో శాశ్వత నివారణ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పి ఈవేళ ముఖ్యమంత్రిగారు ఆదేశించడం, తదనుగుణంగా ఈవేళ మంత్రులు కానివ్వండి, అధికారులు కానివ్వండి ప్రతిస్పందించి పని చేయడం హర్షదాయకం అని మనవి చేస్తున్నాను.

గత అయిదు సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా నేను శాసనసభ్యుడిగా ఉన్నారు. ఆనాడు కూడా నేను శాసనసభలో చెప్పడం జరిగింది కరకట్టల్ని , సముద్రపు కట్టల్ని బలోపేతం చేయాలని.

కాని ఆనాటి ప్రభుత్వం ఏ మాత్రం ప్రతిస్పందించకుండా వ్యవహరించిందని మనవి చేస్తున్నాను. కాని ఈ రోజు వరద కట్టల్ని కూడా నిర్మించాలని చెప్పి, ప్రత్యేకించి మా దివిసీమ ప్రాంతంలో సముద్రపు కట్టలు చాలా ప్రధానమైనవి, వాటిని కూడా తెలుగుదేశం ప్రభుత్వం పున:నిర్మించలేదు. ఈవేళ డ్రయినేజ్ వ్యవస్థను కానివ్వండి, కట్టలు కానివ్వండి కేవలం చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అవి మరమ్మతులకు నోచుకున్నాయి తప్ప తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏ కార్యక్రమాలు జరగలేదు. ఆనాడు ప్రపంచ బ్యాంక్ నుండి నిధులు తీసుకుని వచ్చి డ్రైయిన్స్‌కు మరమ్మతులు చేయించిన ఘనత చెన్నారెడ్డిగారికే దక్కింది.
మ.1.40

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడా యీషణ్మాత్రం కూడా పని చేయలేదని మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి సముద్రపు కరకట్టలను గురించి అనేక పర్యాయాలు చెప్పాను. 1990 సంవత్సరంలో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కరకట్టలను వేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను. ఈ నాడు మన ముఖ్యమంత్రి గారు స్పందించి టెండర్స్ పిలిచి కార్యక్రమం మొదలు పెట్టారు. ఇరిగేషన్ కార్యదర్శి స్వయంగా వచ్చి కరకట్టలను చూడాలని ఆదేశాలు కూడా యివ్వడం జరిగింది.

( ఇంటరప్షన్స్ )

ఈనాడు ఈ ప్రభుత్వం యింత పెద్ద ఎత్తున పని చేస్తూ వుంటే, శాశ్వత నివారణ కార్యక్రమాలను గురించి ఆలోచిస్తూ వుంటే హర్షించి, సమర్థించి సూచనలు చేయవలసింది పోయి అనవసర విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమానికి వారు కూడా మద్దతుగా నిలవాలి. తాత్కాలిక సహాయం కాదు, శాశ్వత నివారణ కార్యక్రమాల వైపు దృష్టి సారించిన ప్రభుత్వానికి వారు కూడా బాసటగా నిలబడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Short Discussion will continue tomorrow.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, Wednesday, the 13th December, 2006.

(The House adjourned at 1.41 p.m. to meet at 8.30 a.m. on 13th December, 2006)